26-12Pg1exHNMWJQE.qxd OK:26-12Pg1exHNMWJQE.qxd 1/1/02 6:59 AM Page 1

epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
WWW.VAARTHA.COM
# వార్త
శ్రీకాకుళం
26-12-2025
శుక్రవారం
సంపుటి: 31
సంచిక: 325
పేజీలు: 16
వెల: 6.50




: fb.com/vaartha Digital

Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,


గురువారం అమరావతిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్, సిఎం చంద్రబాబు తదితరులు

## నాడు వాజ్‌పేయి, నేడు మోడీ స్ఫూర్తి ప్రదాతలు

**అటల్ సంస్కరణలే దేశాభివృద్ధికి కేంద్ర బిందువు**

**గతంలో మహోన్నతులతో రాజకీయం చేశా.. ఇప్పుడు చిల్లర వ్యక్తులతో చేస్తున్నా**

**చిరకాలం గుర్తుండేలా ఎన్టీఆర్, వాజ్‌పేయి స్మృతివనాలు**

**అమరావతికి జాతీయ గుర్తింపు తెస్తాం: వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సభలో సిఎం చంద్రబాబు**

2లో

# అది సుపరిపాలన కాలం

## వాజ్‌పేయి జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబుతో కలిసి పోస్టల్ స్టాంపు ఆవిష్కరించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి అని కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. అమరావతి రాజధాని ప్రాంతం వెంకటపాలెం సమీపంలో దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ 15 అడుగుల విగ్రహాన్ని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుపరిపాలన దినోత్సవం పేరుతో బహిరంగ సభ జరిగింది. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి అన్ని రంగాల్లో నాకుప్రేరణ అన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి సుపరిపాలన అందించారన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గ్రామ వికాసం, స్వర్ణ చతుర్భుజికి పెద్ద పీట వేశారని చెప్పారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదురీదుతానని చెప్పేవారని తెలిపారు. సమృద్ధి భారత్, >>2


సిఎం చంద్రబాబుతో కలిసి వాజ్‌పాయ్ పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్



# ఆయుర్వేద పిజి డాక్టర్లు ఇక సర్జరీలు

## కేంద్ర మార్గదర్శకాల ప్రకారం వెసులుబాటు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఆయుర్వేద పిజి డాక్టర్లు సర్జరీలు చేసేందుకు వెసులుబాటు కల్పించింది. ఆయుర్వేద డాక్టర్లు 58 రకాల సర్జరీలను చేయొచ్చు. 2020లో సిసిఐఎం (భారతీయ కేంద్ర వైద్య మండలి) ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఎపి అమలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. ఆయుర్వేద పిజి కోర్సుల్లోనే వారికి శిక్షణ ఇస్తారు. 39 సాధారణ శస్త్ర చికిత్సలు (శల్యతంత్ర), 19 ఇతర విభాగాల శస్త్ర చికిత్సలు (శలాక్యతంత్ర) నేర్పిస్తారు. శిక్షణ పూర్తయ్యాక, అర్హత సాధించిన వైద్యులు ఈ ఆపరేషన్లు చేయవచ్చు. ఎపి ప్రభుత్వం పురాతన భారతీయ వైద్య విధానాలను ఆధునిక చికిత్సలతో అనుసంధానం చేసేదిశగా ఈనిర్ణయం తీసుకుంది. ఈ కొత్త విధానం ద్వారా, ఆయుర్వేద వైద్యులకు సర్జరీలు చేయడంలో ప్రక్రియలో శిక్షణ ఇచ్చి.. తగిన గుర్తింపుతో పాటు అనుమతి ఇవ్వనున్నారు.వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఈ విషయంపై అధికారులతో చర్చించారు. ఈ మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం 2020లోనే విడుదల చేసిందని, >>2

# ఒడిశాలో భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టు అగ్రనేత గణేశ్ సహా ఆరుగురి మృతి

**భారీగా ఆయుధాలు స్వాధీనం**

**నక్సల్ రహిత దిశగా భారత్: అమిత్‌షా**


ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన పాక హనుమంతు (గణేష్)

**చింతూరు (ఒరిస్సా) డిసెంబరు 25 ప్రభాతవార్త:** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది.ఒరిస్సాలోని కంధమాల్, గంజామ్ జిల్లా సరిహద్దుల్లోని రంబాల అటవి ప్రాంతంలో గురువారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నాయకుడు, కేంద్రకమిటి సభ్యుడు పాక హనుమంతు(69) అలియాస్ గణేష్ ఉయికె హతమయ్యాడు.ఆయనతో పాటు మరో ముగ్గురు ఇదే ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా,ఇదే ప్రాంతంలో జరిగిన మరో ఎన్‌కౌంటర్ మరో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్టు పోలీసు వర్గాలు ప్రకటించాయి.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాక హనుమంతు మావోయిస్టుల్లో కీలక నేత,చాలా సీనియర్‌నాయకుడు. ఒరిస్సాలో అన్నిడివిజన్ల పరిధిలో మావోయిస్టు కార్యకలపాలకు ఆయన కేంద్ర బిందువు. ఆయనపై >>2

# తిరుమలలో 'వైకుంఠ' టిక్కెట్ల తంటా


శ్రీవాణి టిక్కెట్ల కోసం లైన్

## అర్ధరాత్రి దాటాక జారీతో గందరగోళం

**రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపిన భక్తులు**

**తిరుమల,డిసెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై వైకుంఠద్వార దర్శనాలు ప్రారంభానికి ముందే శ్రీవాణి టిక్కెట్ల జారీలో గందరగోళం నెలకొంది. గురువారం ఉదయం జారీచేయాల్సిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లును భక్తుల రద్దీ కారణంగా క్యూలైన్లలో భారీగా చేరుకోవడంతో బుధవారం అర్ధరాత్రి దాటినతరువాత గురువారం వేకువజామున రెండుగంటలకే టిక్కెట్లు జారీచేసేశారు. తిరుమలలో అన్నమయ్యభవనం సమీపంలోని ప్రత్యేకకౌంటర్‌లలో రోజూ ఆఫ్‌లైన్‌లో 800 టిక్కెట్లు జారీచేస్తారు. ఇందుకోసం భక్తులు సాధారణ రోజుల్లోనూ తెల్లవారుజామున నుండి క్యూలైన్లకు చేరుకుని నిరీక్షిస్తారు.ప్రతిరోజూ ఉదయం 9-9.30గంటలప్రాంతంలో ఈ టిక్కెట్లు సిబ్బంది భక్తులకు వరుసక్రమంలో కేటాయిస్తారు. అయితే గురువారం క్రిస్మస్, శుక్ర,శని,ఆదివారాలు వరుసగా వారాంతంరోజులు సెలవులు రావడంతో బుధవారం తిరుమలలో లక్షమందికిపైగా >>2

# సిఎం నేడు తిరుపతి పర్యటన

## భారీ భద్రతా ఏర్పాట్లు

**తిరుపతి,డిసెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు శుక్రవారం(ఒకరోజు)తిరుపతి పర్యటనకు జిల్లా యంత్రాంగం పూర్తి భద్రతా ఏర్పాట్లుచేపట్టింది. ఒకరోజు తిరుపతిలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున అన్ని భద్రతా చర్యలు తీసుకున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య ఎస్వీ వ్యవసాయకళాశాల హెలిప్యాడ్‌ను గురువారం ఉదయం తనిఖీచేశారు. నేటి ఉదయం 9.30గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకునే సిఎం చంద్రబాబు ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారు. అక్కడ నుండి తిరుపతిలోని >>2



26-12pg2exHMNWJQE.qxd:26-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1





వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు బహుమతి ఇస్తున్న సిఎం చంద్రబాబు

# అది సుపరిపాలన కాలం

>> నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు ఇద్దరు కలిసి వికసిత్ భారత్‌కు మార్గదర్శకత్వం వహిస్తున్నారని తెలిపారు. హైదరాబాదును ఐటి రాజధానిగా చేసిన చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్‌ను క్వాంటం వ్యాలీకి రూపకల్పన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించటానికి ప్రధాని సహకారం అందిస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ ఆనంద ఆంధ్రప్రదేశ్‌గా రూపాంతరం చెందాలని ఆకాక్షి ంచారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ సుజల ధార, వంబే కాలనిలు, కిసాన్ క్రెడిట్ కార్డులు వంటి చాలా కార్యక్రమాలు తీసుకువచ్చారన్నారు. రోడ్లు, రహదారులు, విమాన సర్వీసులు అనుసంధానం చేయడంలో చొరవ చూపారని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తిని జ్వలింపజేసిన నేత అటల్ బిహారీ వాజ్‌పేయి అన్నారు. కార్యదక్షత కలిగిన వ్యక్తి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దౌత్య దృక్పథం గొప్పదన్నారు. అధికారం ఉన్నా అహంకారం లేని నాయకుడు అని పేర్కొన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వాజ్ పేయి అజాత శత్రువు అన్నారు. అనేక కార్యక్రమాలకు వాజ్ పేయి శ్రీకారం చుట్టారని, ఆ పునాదులపై ప్రస్తుతం గట్టి వ్యవస్థ ఏర్పాటు అవుతుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అద్భుత పాలన అందించిన రాజనీతిజ్ఞుడు వాజ్ పేయి అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ 15 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ జరిగిందన్నారు. సుపరిపాలన కేంద్రంను అమరావతిలో ఏర్పాటు చేయాలని కోరారు. సంస్కృతికి నిలయంగా దేశం ఉండాలని, చివరి వ్యక్తికి అవకాశాలు అందాలని ఆలోచన చేసిన వ్యక్తి అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు.

# సిఎం నేడు తిరుపతి పర్యటన

>> సంస్కృత విద్యాపీఠానికి 10.05గంటలకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1గంట వరకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభోత్సవంచేసి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 1.10గంటలకు ఎంఆర్‌పల్లి ఎఆర్ మైదానం సమీపంలో నూతనజిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం బైరాగిపట్టెడకు చేరుకుని మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మను ఆయన స్వగృహంలోకలిసి పలకరించి తిరుగు ప్రయాణమవుతారు. సిఎంపర్యటనతో జిల్లాయంత్రాంగం, పోలీసులు అత్యంతభద్రతలో నిమగ్నమయ్యారు. సిఎం పర్యటనలో అప్రమత్తంగా ఉండాలని నగరపాలక కమిషనర్ మౌర్య సిబ్బందికి సూచనలు చేశారు.

## అభివృద్ధిని అడ్డుకునే ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్న ప్రతిపక్షం : మంత్రి నారా లోకేష్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిపక్షం ప్రజాపక్షం వహించకుండా అభివృద్ధిని అడ్డుకునే ప్రతినాయకుడి పాత్ర పోషిస్తోందని మంత్రి నారా లోకేష్ విమర్శించారు. పిపిపి విధానంలో వైద్య విద్యపై వైఎస్సార్సీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ లోకేశ్ ఓ వీడియోను తన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పిపిపి విధానంలో పేద వైద్య విద్యార్థులకు మెడికల్ సీట్లు, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్య, పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని లోకేశ్ అన్నారు. గత ప్రభుత్వ విధానంతో మెడికల్ కళాశాలలను పూర్తి చేయాలంటే 20 నుంచి 25 సంవత్సరాలు పడుతుందని, అదే పిపిపి విధానంలో అయితే రెండు మూడు సంవత్సరాల్లోనే మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వస్తాయని, పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడంతో పాటు పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయని ఆయన వివరించారు. ప్రతిపక్షం అంటే ఏమిటి? ప్రతిపక్షం ఎలా ఉండాలి? ఎలా వ్యవహరించాలి? అనే దానిపై విమర్శనాత్మకంగా లోకేష్ పోస్ట్ చేసిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## ఆధునిక నగర నిర్మాణంపై మంత్రి లోకేష్ ఆలోచనాత్మక ట్వీట్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునిక నగరాల రూపకల్పనపై మంత్రి నారా లోకేష్ చేసిన ట్వీట్ ప్రస్తుతం ఎక్స్ వేదికగా చర్చనీయాంశంగా మారింది. లింక్డ్‌ఇన్‌లో వచ్చిన ఒక విశ్లేషణాత్మక పోస్టును ప్రస్తావించిన ఆయన, నగరాల అభివృద్ధి భావోద్వేగాల ప్రదర్శనగా కాకుండా స్పష్టత, క్రమశిక్షణ, కార్యాచరణాత్మక ప్రణాళికలపై ఆధారపడాలని అభిప్రాయపడ్డారు. నగర నిర్మాణంలో ఎ'సోల్' అనే పేరుతో అధిక నాటకీయతకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం లేదని, బదులుగా సమర్థవంతమైన ప్రణాళిక,సమయపాలన,పని చేసే వ్యవస్థలే అసలైన బలమని ఆయన పేర్కొన్నారు. మౌలిక వసతులు నమ ్మకంగా పనిచేసే విధంగా ఉండాలి.నియమాలు స్పష్టంగా ఉండాలి.అప్పుడు మాత్రమే ప్రజలు ఆటంకాలు లేకుండా జీవించేందుకు,ఆశయాలను సాధించేందుకు స్వేచ్ఛ లభిస్తుందని ఆయన ట్వీట్‌లో తెలిపారు.మంచి నారాలకు హడావుడి అవసరం లేదని,భావోద్వేగాల ఆర్భాటం అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.

# నాడు వాజ్‌పేయి, నేడు మోడీ స్ఫూర్తి ప్రదాతలు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక సంస్కరణల తర్వాత దేశ ప్రగతికి మాజీ ప్రధాని వాజ్‌పేయి తీవ్రంగా కృషి చేశారని సిఎం చంద్రబాబు అన్నారు. ఆయన చూపిన మార్గం సుపరిపాలన అని కొనియాడారు. దేశం మెచ్చే నాయకుడిగా చిరస్థాయిగా ప్రజల గుండెల్లో వాజ్‌పేయి నిలిచిపోయారన్నారు. చరిత్ర తిరగరాసే నాయకత్వం వాజ్‌పేయిది, నాకు ఎప్పుడూ స్ఫూర్తినిచ్చే నేత ఎన్టీఆర్ అన్నారు. నేషనల్ ఫ్రంట్ ద్వారా యాంటీ కాంగ్రెస్‌కు ఎన్టీఆర్ బీజం వేశారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలను ప్రారంభించిన పివి నరసింహారావు మన తెలుగుబిడ్డ అన్నారు. ఆర్థిక సంస్కరణల తర్వాత దేశ ప్రగతికి వాజ్‌పేయి తీవ్రంగా కృషి చేశారని సిఎం చంద్రబాబు వెల్లడించారు. నేడు అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబు ఘన నివాళులర్పించారు. అమరావతిలోని వెంకటపాలెంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి 13 అడుగుల కాంస్య విగ్రహాన్ని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి చంద్రబాబు ఆవిష్కరించారు. విగ్రహంవద్ద చంద్రబాబు, శివరాజ్‌సింగ్ చౌహాన్ మొక్కలు నాటారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను పరిశీలించారు. అనంతరం నేతలు వాజ్‌పేయి ప్రస్థానంపై ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్, సత్యకుమార్ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సుపరిపాలన సభలో సిఎం మాట్లాడుతూ అబ్దుల్ కలాం, వాజ్‌పేయీ లాంటి నాయకులు స్ఫూర్తిగా నిలిచారు. కొంతమంది నాయకులు దేశం కోసమే ఆలోచిస్తారు. కొంతమంది నాయకులు స్వార్థం కోసం ఆలోచిస్తూ ఉంటారు. దేశం మెచ్చే నాయకుడు వాజ్‌పేయీ, భారతీయుల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వాజ్‌పేయి చూపించిన మార్గం సుపరిపాలన. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ దేశం కోసం ఆలోచించారు. ఇప్పుడు నరేంద్రమోడీ దేశం కోసం ఆలోచించారు. నేను నా తెలుగుజాతి కోసం ఆలోచిస్తున్నా. దేశాన్ని ప్రథమస్థానంలో నిలబెట్టేందుకు మోడీ కృషిచేస్తున్నారు. నేను తెలుగు రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తీసుకుంటాను అన్నారు.ప్రతీ రోజూ ఓ మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రయత్నిస్తున్నారు.ప్రజా రాజధాని అమరావతిలో అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను నిర్వహించుకోవటం సంతోషంగా ఉంది అన్నారు. ప్రపంచం అంతా గుర్తించేలా అమరావతిని తీర్చిదిద్దటమే మా ధ్యేయం.అన్నారు.స్ఫూర్తిదాత వాజ్ పేయి స్మృతి వనాన్ని అమరావతిలో నిర్మించడానికి ఇక్కడి రైతుల త్యాగమే స్ఫూర్తి.చరిత్ర గుర్తించే విధంగా అటల్ బిహారీ వాజ్ పేయికి ఘనమైన నివాళి ఇవ్వాలనే స్మృతి వనం నిర్మిస్తున్నామన్నారు.అటల్ మోడీ సుపరిపాలనా యాత్ర బిజెపి ప్రారంభించింది.

అమరావతిలో వాజ్‌పేయి విగ్రహంతో పాటు ఆయన చరిత్ర, సుపరిపాలనను ప్రజలకు తెలిసేలా స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుపరిపాలన దివస్ గా అటల్ జీ జన్మదినాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.తెలుగు నేలలో అలాంటి స్ఫూర్తి ఇచ్చే నేత ఎన్టీఆర్. వీరంతా చరిత్రను తిరగరాసిన నేతలునేషనల్ ఫ్రంట్ ద్వారా కాంగ్రేసతర పార్టీలను ఏకం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. అమరావతిలో రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం. రాజధాని నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గేరు మార్చి పనుల్ని వేగవంతం చేస్తాం. నాడు ప్రధాని హోదాలో హైటెక్ సిటీకి అటల్ శంకుస్థాపన చేశారు.ఇప్పుడు అమరావతిలో క్వాంటం వ్యాలీని నిర్మిస్తున్నాం. అప్పుడు ఐటీ స్పీడు, ఇప్పుడు క్వాంటం జోరు.హైవేలు, పరిశ్రమలు, ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోంది.

**26 జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయీ విగ్రహాలు**

"ప్రజా రాజధాని అమరావతిలో వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆవిష్కరించాం. అమరావతి ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాలు రాజధానికి ఇచ్చారు. రైతులు భూములు ఇచ్చినందునే ఇవాళ అన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. భారతదేశం గర్వించే నాయకుడు, అరుదైన నేత వాజ్‌పేయీ. ఈనెల 11 నుంచి అటల్‌మోదీ సుపరిపాలన యాత్ర ప్రారంభించారు. 26 జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయీ విగ్రహాలు పెట్టాలని కోరారు. అందరూ కలిసి పనిచేసి ఒక చరిత్ర సృష్టించారు. అమరావతిలో వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం. వాజ్‌పేయీ చేసిన పనులు శాశ్వతంగా ప్రజలకు గుర్తుండేలా స్మృతివనం ఏర్పాటు చేస్తాం. మోదీ ఆధ్వర్యంలో డిసెంబరు 25న గుడ్ గవర్నెన్స్ డేగా నిర్వహించుకుంటున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

## ఆయుర్వేద పిజి డాక్టర్లు ఇక సర్జరీలు

>> కానీ గత ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని మంత్రి సత్యకుమార్ అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆయుర్వేద వైద్య రంగానికి ఒక ముఖ్యమైన ముందడుగు అన్నారు. కేంద్రం 2020లో ఆయుర్వేద వైద్యులూ సర్జరీలు చేయొచ్చని.. ఆయుర్వేదంలో పిజి విద్యార్థులకు శస్త్రచికిత్సల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. దీని కోసం పిజి ఇండియన్ మెడిసిన్ సెంట్రల్ కౌన్సిల్2016 (ఆయుర్వేద విద్య) రెగ్యులేషన్స్‌కు సవరణలు చేసి కేంద్రం ఉత్తర్వులు జారీచేసింది. పిజి పూర్తి చేసిన విద్యార్థులు సర్జరీలు స్వతంత్రంగా నిర్వహించొచ్చు.

కేవలం 58 శస్త్రచికిత్సలకు మాత్రమే అనుమతిచ్చారు. ఎపి రాజధాని అమరావతిలో కేంద్రం ఆయుష్ మంత్రిత్వశాఖ రూ.750 కోట్లతో ఒక ఆసుపత్రిని నిర్మించనుంది. ఎపి ప్రభుత్వం ఆయుష్ ఆస్పత్రి కోసం శాఖమూరు గ్రామంలో 23.127 ఎకరాల భూమిని కేటాయించారు. ఈభూమిని ఏటా కేవలం ఒక రూపాయి లీజుతో 60 సంవత్సరాల పాటు కేటాయించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ చేపడుతోంది. దీని ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఆసుపత్రి నిర్మాణం కోసం భారీగా నిధులు కేటాయించారు. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే, రాజధాని ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.

### వారం - వర్జ్యం

26-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
షష్ఠి మ.1.40
శతభిష ఉ.8.58, మూల కార్తె
వర్జ్యం : మ.2.43-4.09
దు.ఉ.8.48-9.33,
2) 12.14-12.58
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగాలలో ఎక్కువ శ్రద్ధ కనబరచి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

**వృషభం:** మీ క్రింది స్థాయి ఉద్యోగులు మీపై కొండెములు చెప్పడం మీకు తల నొప్పిగా మారుతుంది.

**మిథునం:** ఉత్తర ప్రత్యుత్తరములకు, ప్రకటనల వారితో సంబంధ బాంధవ్యములు పెంచుకొంటారు. శ్రమ అధికంగా ఉంటుంది.

**కర్కాటకం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**సింహం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు సౌలభ్యం.

**కన్య :** పూర్వపు మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.వస్త్రాలు కొనుగోలు.

**తుల :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఉద్యోగావకాశాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేసుకుంటారు. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి.ఇంటా బయటా ప్రోత్సాహం.

**ధనుస్సు:** రావలసిన బాకీలు కొంత ఆలస్యంగా అందుతాయి. జీవితభాగస్వామి నుండి ధనం లభిస్తుంది.వస్త్రలాభం.

**మకరం:** మీరు తీసుకునే నిర్ణయాలు నలుగురిలో శ్లాఘించబడతాయి.వాహన సౌఖ్యం. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి.

**కుంభం:** నైపుణ్యతతో ప్రతిభతో మెదడుకు పదును పెట్టి వ్యాపారంలో లాభము తెస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ఇతరులకు మీరు ఇచ్చే సలహాలు వారికి ఎంతో ఉపకరిస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమలలో 'వైకుంఠ' టిక్కెట్ల తంటా

>> భక్తులు వేచివున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవాణిబ్రేక్ దర్శన టిక్కెట్లకు డిమాండ్ పెరిగింది. దీంతో భక్తులు అర్థరాత్రి నుండి క్యూలైన్లలో వేచిఉండటంతో టిక్కెట్లను వేకువజామున రెండుగంటల ప్రాంతంలో జారీచేశారు..రాత్రి నుండి భారీగా భక్తులు క్యూలైన్లలో నిలబడి వేచివున్నా ముందుగానే టిక్కెట్లు ఇచ్చేయడంతో చివర్లో ఉన్న వారికి టిక్కెట్లు దక్కకపోవడంతో సహనంకోల్పోయి ఆందోళన వ్యక్తం చేశారు. ఏకంగా రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు, పోలీసు అధికారులు అక్కడకు చేరుకుని భక్తులకు సర్దిచెప్పారు. అయినా కౌంటర్ ఎదుట నిరసనకు దిగి టిటిడి సిబ్బందిపై,విజిలెన్స్ అధికారులపై విమర్శలు చేశారు. అనంతరం టిటిడి సిబ్బంది నిరసనకు దిగిన భక్తుల ఆధార్‌కార్డులు తీసుకుని టిక్కెట్లు జారీకి ఉపక్రమించడంతో ఆందోళన సద్దుమణిగింది. శ్రీవాణి దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో కూడా ఉంచుతున్నామని, భక్తులు ఆన్‌లైన్‌లోపై దరఖాస్తుచేసుకుని పొందవచ్చని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

**పెరుగుతున్న డిమాండ్‌తో టిటిడికి తలనొప్పి:**

శ్రీవేంకటేశ్వరస్వామిని ఆనందనిలయంలో మరింత దగ్గరగా కులశేఖరపడి వద్ద నుండి దర్శనం చేసుకునే అవకాశం ఉన్న శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడుతోంది. గత ఆగస్ట్ నుండి ఏరోజుకారోజు శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు ఉదయం జారీచేసి అదేరోజు సాయంత్రం 4.30గంటలకు దర్శనం కల్పిస్తున్నారు. దీంతో భక్తుల రద్దీ పెరిగిన రోజుల్లో విపరీతమైన డిమాండ్ ఉంది.800 టిక్కెట్ల కోసం రెండువేలమంది భక్తులు క్యూలైన్లలో బారులుతీరి నిలబడుతున్నారు. భక్తుల రద్దీని బట్టి ఈ టిక్కెట్లు పెంచాలని గతంలోనే టిటిడి అధికారులు ఆలోచన చేసినా ఆ దిశగా ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు.

పైగా రానున్న నాలుగైదునెలలు తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో శ్రీవాణిటిక్కెట్లు పూర్తిగా ఆన్‌లైన్‌లో జారీచేయాలని టిటిడి అధికారులు భావిస్తున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామిని సామాన్యభక్తులు కూడా మరింత దగ్గరగా ,ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలనే అభిప్రాయంతో వస్తుంటారు. అలాంటి భక్తుల కోసం 10,500 రూపాయలు చెల్లించి శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు విధానం అమలుచేస్తున్నారు. ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్‌కు,500 టిక్కెట్‌కు కేటాయిస్తారు. ఆఫ్‌లైన్‌లో జారీచేసే 800 టిక్కెట్లకోసం భక్తులు ముందుగానే బారులుతీరి నిలబడి చివరకు వెనుదిరిగే పరిస్థితి ఎదురవుతోంది.

# భారీ ఎన్‌కౌంటర్

>> దాదాపు 1.1కోట్ల రివార్డు ఉంది. ఒరిస్సాలోని కంధమాల్ అటవి ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు పసిగట్టిన ఇంటిలిజెన్స్ బలగాలు భద్రతబలగాలను రంగంలోకి దింపారు.దాదాపు 20 యస్ఒజి, బృందాలు,2 సిఆర పియఫ్ బృందాలు,1 బియస్‌యఫ్ బృందంతోకలిపి మొత్తం 23బృందాలు మావోయిస్టుల కదలికలు ఉన్న కంధమాల్ జిల్లాలోని చెక్‌పాడ పోలీసు స్టేషన్ పరిధితో పాటు గంజామ్ జిల్లాలోని రంబాల అటవి ప్రాంతాన్ని గత రెండు రోజులుగా జల్లెపడుతున్నాయి.ఈ నేపథ్యంలో పలుమార్లు మావోయిస్టులు, పోలీసుల మధ్య కాల్పులు జరిగాయని, గురువారం తెల్లవారుజాము నుంచి జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఘటన స్థలం నుంచి నాలుగు మృతదేహాలు, 2ఇన్‌సాస్ రైఫిళ్లు, ఒక 303 తుపాకిని స్వాధీనం చేసుకున్నాట్టు పోలీసు వర్గాలు వెల్లడించాయి. మృతుల్లో ఇద్దరు పురుషులు,ఇద్దరు మహిళలు ఉన్నారు. వారిలో ఒకరు గణేష్ ఉయికె కాగా మరో మూడు మృతదేహాలను గుర్తించాల్సి ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఒరిస్సా ఎన్‌కౌంటర్‌ను ఉటంకిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఎన్‌కౌంటర్ నక్సల్స్ రహిత భారతదేశం దిశగా ఒక మైలురాయి అని ఆయన తన ఎక్స్‌లో అభివర్ణించారు.ఈ విజయంతో ఒరిస్సా నక్సలిజం నుంచి పూర్తిగా విముక్తి పొందినట్టె అని, 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించటానికి కట్టుబడి ఉన్నట్టు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.మావోయిస్టు కేంద్రకమిటి సభ్యులు కేవలం ఆరుగురు మాత్రమే మిగిలారని,వారిలో పాక హనమంతు ఒకరని పోలీసు వర్గాలు భావిస్తున్నాయని ఒరిస్సా అడిషనల్ జనరల్ ఆఫ్ పోలీస్(ఒపియస్) సంజీవ్ పాండా అభిప్రాయపడ్డారు. పాక హనుమంతు తెలంగాణాలోని నల్లగొండ జిల్లా,చందూరు మండలం పుల్లెంల గ్రామస్తుడు. మొత్తం ఈ ఏడాది వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 9మంది సిపిఐ (మావోయిస్టు) కేంద్రకమిటి సభ్యులు మృతిచెందారు. వారిలో 1. రామచంద్రరెడ్డి అలియాస్ జైరామ్ అలియాస్ చలపతి,2.గౌతమ్ అలియాస్ సుధాకర్ ,3.రాజు దాదా అలియాస్ కట్టా రామచంద్రారెడ్డి,4.కోసా దాదా అలియాస్ కడారి సత్యనారాయణరెడ్డి,5.సహదేవ్ సోరెన్ అలియాస్ ప్రవేష్,6.వివేక్ అలియాస్ మనోజ్,7.మడివి హిడ్మా,8.మొట్టూరి జోగారావు అలియాస్ టేక్ శంకర్ ,9.మోడెం బాలక్రిష్ణ వంటి తొమ్మిది మంది కేంద్రకమిటి సభ్యులు ప్రాణాలు కోల్పోవటం ఆ పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ. భారత దేశంలో ఎలాగైనా మావోయిస్టు రహిత భారతదేశంగా చూడాలన్నదే ధేయంగా కేంద్రం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలను రంగంలోకి దింపి మావోయిస్టుల కోసం జల్లెడపడుతుంది.కొందరు లొంగుబాటు కాగా చాలామంది ప్రాణాలు కోల్పోయారు.కంధమాల్ ప్రాంతానికి సమీపంలోనే జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. వారిలో రాయగడ్ ఏరియా కమిటికి చెందిన భారి అలియాస్ రాకేష్,అమృత్ అనే మరో దళసభ్యుడుగా గుర్తించారు.మొత్తం రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు.ఎన్‌కౌంటర్ ప్రాంతంలో భారీ ఎత్తున బలగాలను మోహరించి గాలింపు చేపడుతున్నారు.



గురువారం లోక్‌భవన్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

## వాజ్‌పేయికి గవర్నర్ అబ్దుల్ నజీర్ ఘన నివాళి

**విజయవాడ, డిసెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** 'సుపరిపాలన దినోత్సవం' సందర్భంగా గురువారం లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన మాజీ ప్రధాన మంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి గవర్నర్ అబ్దుల్ నజీర్ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, వాజ్‌పేయి గొప్ప వక్త, కవి మరియు సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పాటుబడిన పరిపాలనదక్షుడు అన్నారు. గ్రామాలను రహదారులకు అనుసంధానించే ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, నాలుగు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలను అనుసంధానించే స్వర్ణ చతుర్భుజ్ ప్రాజెక్ట్ లాంటి అనేక సేవలను వాజ్‌పేయి దేశానికి అందించారని గవర్నర్ అన్నారు. గవర్నర్ జాయింట్ సెక్రటరీ పిఎస్ సూర్యప్రకాష్, లోక్‌భవన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు నిర్మాణానికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టం చోటు చేసుకుంది..హైకోర్టు నిర్మాణానికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభం అయ్యాయి. రాఫ్ట్ ఫౌండేషన్ నిర్మాణపనులు పురపాలక పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించారు. బి ప్లస్ జి ప్లస్ 7 అంతస్తుల్లో ఐకానిక్ భవనం గా హైకోర్టు నిర్మాణం జరుగుతుంది.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి అన్నారు.మొత్తం 7 భవనాలను ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్నటు తెలిపారు.నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ ఇచ్చిన డిజైన్‌తో ఈరోజు హైకోర్టు పనులు ప్రారంభించామన్నారు..మొత్తం 21 లక్షల చ.అ విస్తీర్ణంలో 52 కోర్టు హాల్స్‌తో హైకోర్టు నిర్మాణం జరుగుతుంది..2వ 4వ 6 వ అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉంటాయి అన్నారు.8వ అంతస్తుల్లో ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఉంటుందని వివరించారు. మొత్తం 45000 టన్నుల స్టీల్‌ను భవనానికి వాడుతున్నామని తెలిపారు. 2027 చివరికి హై కోర్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం మన్నారు.గత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్ల అమరావతి పనులు ఆలస్యం అయ్యాయన్నారు.

# వైఎస్ జగన్ క్రిస్మస్ శుభాకాంక్షలు

## తల్లి విజయమ్మతో కలిసి కేక్ కట్ చేసిన జగన్




గురువారం పులివెందులలో కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్‌చేస్తున్న మాజీ సిఎం వైఎస్ జగన్

**పులివెందుల డిసెంబరు 25 ప్రభాత వార్త :** పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో 8.45 గంటల నుండి 11.00 గంటల వరకు తల్లి వైయస్ విజయలక్ష్మి ్మ, సతీమణి వైయస్ భారతి మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, తల్లి విజయమ్మతో కలిసి కేక్ కట్ చేస రాష్ట్ర ప్రజలకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్య పథము వైపు నడవాలని, కరుణామయుని ఆశీస్సులు అందరికీ అందాల అన్నారు. జగన్ మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా చుట్టూ పక్కల నుంచి అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, అంజాద్ భాష, కోరుముట్ల శ్రీనివాసులు, వైయస్ కుటుంబ సభ్యులు వైఎస్ ప్రకాష్ రెడ్డి, వైఎస్ మనోహార్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, వైఎస్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ప్రజాప్రతినిధులు, చర్చి పాస్టర్స్ పాల్గొన్నారు.

**ముగిసిన జగన్ మూడు రోజుల పర్యటన**

పులివెందులలో ఈనెల 23 నుంచి 25 వ తేదీ వరకు జరిగిన మూడు పర్యటనల నేటితో ముగిసింది.24 వ తేదీ చలి జ్వరంకు పరిమితం అవ్వడంతో ఎటువంటి సమీక్షలు జరగలేదు. జ్వరం నుంచి కోలుకున్న జగన్ గురువారం సిఎస్ఐ చర్చి నందు క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపి రోడ్డు మార్గాన భాకరాపురం హెలిపాడ్‌కు చేరుకుని అక్కడి నుంచి హెలకాప్టర్‌లో బెంగళూరుకి బయలు దేరారు. దీనితో జగన్ పులివెందుల పర్యటన ముగిసింది.

## 2023-26 కాలానికి ఇంజినీరింగ్ ఫీజులను సవరించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను సవరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయస్థానం ఆదేశాలతో 2023-26 మూడేళ్ల కాలపరిమితికి ఈ మార్పు చేసింది. దీని ప్రకారం...కనీస ఫీజు రూ.40వేలు కాగా...గరిష్టంగా రూ.1.05 లక్షలు...ఉన్నత విద్య నియంత్రణ పర్యవేక్షణ కమీషన్ 2023లో కళాశాలలకు మూడేళ్ల కాలానికి ఫీజులను నిర్ణయించింది. దీనిపై కొన్ని యాజమాన్యాలు అప్పట్లో న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల మేరకు అప్పట్లో కమీషన్ ఫీజులను 10%పెంచింది. తరువాత కమీషన్...డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ఇటీవల హైకోర్టు ఆదేశాలమేరకు 31 కళాశాలల తమ ఆదాయ,వ్యయాల నివేదికలను కమీషన్‌కు సమర్పించగా...వాటిని ఆడిట్ చేసి,ఫీజులను నిర్ణయించింది. వీటిలో ఏడుకళాశాలల ఫీజులు పెరిగాయి. 192 కళాశాలలు కమీషన్‌కు నివేదికలు సమర్పించలేదు. దీంతో ఏడుమినహా మిగతా అన్నింటికీ 2023లో నిర్ణయించిన ఫీజులనే వర్తింపచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటి గడువు ఈ ఏడాదితో పూర్తవుతుంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త ఫీజులు అమల్లోకి వస్తాయి.

## జంట హత్యల కేసులో 'పిన్నెల్లి' సోదరులకు రిమాండ్ పొడిగింపు

**మాచర్ల (పల్నాడుజిల్లా), డిసెంబరు 25 ప్రభాతవార్త:** జంట హత్యల కేసులో వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి మరో 14 రోజులపాటు రిమాండ్ పొడిగించారు. నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి సోదరులను మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి వర్చువల్‌గా విచారించారు. వీరి రిమాండ్‌ను జనవరి 7వ తేదీ వరకు పొడిగించారు. వివరాల్లోకి వెళితే... ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన అన్నదమ్ములు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణహత్యకు గురయ్యారు. అన్నదమ్ములు ప్రయాణిస్తున్న బైకును కారుతో ఢీకొట్టి, బండరాళ్లతో కొట్టి హత్య చేశారు. ఈ కేసులో పోలీసులు 9 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎ6, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఎ7గా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిన్నెల్లి సోదరులు లొంగిపోయిన సంగతి తెలిసిందే.

26-12Pg3exHMNWJQEP.qxd:26-12Pg3exHMNWJQEP.qxd 1/1/02 6:27 AM Page 1



# యేడాది ఆఖరులో భారీగా తరలివచ్చిన భక్తులు!

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం రావడం...ఏడాది ఆఖరుకావడంతో వరుసగా మూడురోజులు సెలవులతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భారీగా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. తమిళనాడు,కర్నాటక, తెలుగురాష్ట్రాలుతో బాటు మహారాష్ట్ర,కేరళనుండి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి సామాన్యభక్తులు గురువారం ఉదయానికే తిరుపతిలో పోటెత్తారు. 40వేలమందికిపైగా భక్తులు తిరుపతిలోనే నిరీక్షిస్తుండటంతో అన్ని ప్రైవేట్ హోటళ్ళు, లాడ్జీలు, చిన్నపాటి లాడ్జీలు, హోమ్‌స్టేలు కిటకిటలాడుతున్నాయి. తిరుపతిలో సామాన్యభక్తులకు ఆఫ్‌లైన్‌లో శ్రీనివాసం, విష్ణునివాసం, అలిపిరి భూదేవికాంప్లెక్స్ లో ప్రతిరోజూ మధ్యాహ్నం ఒంటి(1)గంట సమయంలో జారీచేసే టైమ్‌స్లాట్ (సర్వదర్శనం)ఉచిత టోకెన్లను భారీగా భక్తులు క్యూలైన్లలో చేరడంతో గురువారం ఉదయం 10గంటలకే టోకెన్ల జారీని ప్రారంభించారు. రోజువారీగా 12వేలు నుండి 15వేల వరకు జారీచేసే టైమ్‌స్లాట్ ఉచిత దర్శన టోకెన్లను విపరీతమైన రద్దీ కారణంగా,తిరుమలలో వైకుంఠం 1,2 క్యూకాంప్లెక్స్ లు నిండిపోయి నారాయణగిరి ఉద్యానవనాల్లోని 9 కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు నాలుగుకిలోమీటర్లు వెలుపల క్యూలైన్లు చేరాయి. తిరుమలలో ఉన్న భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు టైమ్‌స్లాట్ టోకెన్లను 8వేలనుండి 10వేలుమాత్రమే జారీ చేశారు. 10గంటలకు ప్రారంభించడంతో 12గంటలకే టోకెన్ల జారీ పూర్తయ్యింది. ఆపై కాలినడకన దివ్యదర్శనం టోకెన్ల జారీని ప్రారంభించారు. నిమిషాల్లోనే రెండువేల టోకెన్ల జారీ చేసేశారు. మరో 15వేలమంది వరకు భక్తులు ఆయా కౌంటర్ల వద్ద బారులుతీరి నిలబడ్డారు. అప్పటికే టోకెన్ల పూర్తవడంతో చేసేదిలేక భక్తులు ఓపిక నశించి క్యూలైన్లలో తోపులాటకు దిగారు.అప్పటికే అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద గందరగోళం నెలకొనడంతో సమాచారం అందుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ కెవి మురళీ కృష్ణ ఆదేశాలతో తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, అలి పిరి సిఐ పివిఎస్ రామకిశోర్, అలిపిరి ఏవిఎస్ఓ రమేశ్‌కృష్ణ, అదనపు బలగాలు అక్కడకు చేరుకున్నారు. కాగా ఉదయంనుండి క్యూలైన్లలో నిలబడిన భక్తులకు కూడా టోకెన్లు లభించకపోవడంతో గందరగోళం నెలకొంది. మధ్యాహ్నం 1గంటకు జారీచేయాల్సిన టోకెన్లను ముందుగానే జారీచేసేయడంతో మరింత గందరగోళంగా మారింది. పరిస్థితులు అదుపుచేసేందుకు స్వయంగా సిఐ స్థాయి అధికారులు రంగంలోకి దిగారు. భక్తులకు సూచనలు చేస్తూ సంయమనంతో ఉండాలని, టోకెన్లను రేపు ఉదయం జారీచేస్తామని చెప్పడంతో కొంతవరకు పరిస్థితి అదుపులోకి వచ్చింది. భారీగా భక్తులు రావడంతో క్యూలైన్లలో తోపులాటకు దారితీసింది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు సకాలంలో స్పందించారు. కాగా వైకుంఠద్వార దర్శనాలు మొదలవడానికి ఐదురోజుల ముందే తిరుపతిలో భక్తులు భారీగా బారులు తీరడంతో ఇప్పుడు ముందుముందు పరిస్థితి ఏంటనేది పోలీసులు తలలుపట్టుకుంటున్నారు. ఏదేని అవాంఛనీయసంఘటనలు తలెత్తకుండా ముందుగానే భారీగా పోలీసులు బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు క్యూలైన్లలోనే ఏడుకొండలవాడా గోవిందా గోవింద అంటూ నినాదాలు చేస్తున్నారు. కాగా భక్తులను నియంత్రించడానికి పోలీసులు సంయమనంతో వ్యవహరించారు. లాఠీఛార్జీ చేశారని వదంతులు రావడంతో స్వయంగా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సిసికెమెరాల్లో పరిస్థితిని సమీక్షించారు.

భక్తులను నియంత్రించడంలో పోలీసులు సహనంతో పనిచేశారని, ఎక్కడా ఎటువంటి లాఠీఛార్జీగానీ, తొక్కిసలాటజరగలేదని తెలిపారు.

తిరుపతిలో టైమ్‌స్లాట్ దర్శన టోకెన్ల కష్టాలు
- ముందుగానే టోకెన్ల జారీతో భక్తుల ఆవేదన
- పరుగులతో లైన్లను నియంత్రించిన పోలీసులు


తిరుపతి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌వద్ద టోకెన్లుకు పడిగాపులు

## ఇనుమూరులో గిరిజనులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం శ్రీనివాసరావు

- హోంమంత్రి అనితను కలిసిన శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి


హోంమంత్రి అనితకు వినతి పత్రం అందజేస్తున్న శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి

**విజయవాడ, డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** బుట్టాయిగూడెం మండలం, ఇనుమూరులో (డి.22) ఆదివాసీ గిరిజనులపై దాడిచేసి, గాయపర్చి, పంటను ధ్వంసం చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, 5వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనుల భూ సమస్యలపై పోలీసుశాఖ అనుచిత జోక్యాన్ని అరికట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయం గురువారం ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది.ఈ ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనితను వి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి కలిసి వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించింది ఇనుమూరులో ఆర్.ఎస్.నెంబర్ 221, 223, 210, 213, 217లో 42.77 ఎకరాల ప్రభుత్వ బంజరు భూములు 57 కుటుంబాలకు చెందిన ఆదివాసీ గిరిజనులు తమ పూర్వీకుల నుండి పోడుసాగు చేస్తున్నారని తెలిపారు. ఈ భూములపై తమకు పట్టాలివ్వాలని, దశాబ్దాలుగా కోరుతూనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై రాష్ట్ర హైకోర్టులో కేసు నమోదైందని తెలిపారు. అయినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి పలుమార్లు గిరిజనులను వేధించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం బుట్టాయిగూడెం గ్రామంలో రెవెన్యూ అధికారులతో కలిసి, పోలీసు అధికారులు ఆదివాసీ గిరిజనులు (ఎస్‌టికోయ) వేసిన మొక్కజొన్న పంటను ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారని వివరించారు. అడ్డొచ్చిన గిరిజనులపై దాడిచేసి గాయపర్చారని, వేరే జిల్లాలో ఉన్న గిరిజనేతర భూస్వాములకు అనుకూలంగా ఆర్‌డిఓ ఇచ్చిన ప్రొటెక్షన్ ఆర్డర్‌ను సాకుగా తీసుకుని పోలవరం డిఎస్‌పి, జీలుగుమిల్లి సిఐ ఆదేశాల మేరకు బుట్టాయిగూడెం ఎస్‌ఐ అయిన మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని వివరించారు. తమ పంటను ధ్వంసం చేయొద్దని వేడుకున్న ఆదివాసీ గిరిజనులను కొట్టి గాయపర్చారని, దాడిలో చంద్రశేఖర్ అనే గిరిజనుడు తీవ్రంగా గాయపడ్డాడని పేర్కొన్నారు. ఆదివాసీ గిరిజన మహిళలను ఎస్‌ఐ మహేష్, మగ పోలీసులు తీవ్రంగా కొట్టి, గెంటివేశారని తెలిపారు. పోలీసులు ఈ విధంగా దుశ్చర్యలకు పాల్పడటం సర్వసాధారణమైపోయిందని మంత్రికి చెప్పారు. ఇటీవల ఇనుమూరుతో పాటు ఇదే మండలానికి చెందిన మర్లగూడెం, బుట్టాయిగూడెం గ్రామాల్లోనూ, జీలుగుమిల్లి మండలంలో సిరివారిగూడెంలో ఆదివాసీ గిరిజనులు, మహిళల పట్ల ఈ విధంగానే వ్యవహరించారని మంత్రికి వివరించారు. తరుచూ గిరిజనులపై పలు కేసులు మోపుతున్నారని, షెడ్యూల్ ప్రాంత భూ సమస్యలపై పోలీసుల జోక్యం ఉండకూడదని జిఓ ఎంఎస్ నెంబర్ 1049/2872007 (ఆర్) ఉన్నా ఖాతరు చేయడం లేదని పేర్కొన్నారు.

5వ షెడ్యూల్‌లో చట్టవిరుద్ధంగా జంగారెడ్డిగూడెం ఆర్‌డిఓ, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి తహశీల్దార్లు గిరిజనేతర భూస్వాములకు అనుకూలంగా ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇస్తున్నారని చెప్పారు.

## రాష్ట్రంలో బిఎల్‌ఒలకు వేతనాల పెంపు

**విజయవాడ.డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించే బూత్ లెవెల్ అధికారులు (బీఎల్‌వో), బీఎల్‌వో సూపర్‌వైజర్లకు శుభవార్త చెప్పింది. వారి వార్షిక పారితోషికాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ గౌరవ వేతనం పెంపు 2025 ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. కొత్త నిబంధనల ప్రకారం బీఎల్‌వోలకు ఏడాదికి రూ.12 వేలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు ఏడాది రూ.18 వేలు చెల్లిస్తారు. సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్/ఎస్ఆర్) లేదా ఇతర ప్రత్యేక డ్రైవ్‌లలో పనిచేసే బీఎల్‌వోలకు అదనంగా రూ.2 వేల ప్రోత్సాహం కూడా లభిస్తుంది. బీఎల్వోలు ఓటరు జాబితా తయారీలో కీలకంగా వ్యవహరిస్తారు..వాళ్లకు మూడేళ్లుగా గౌరవ వేతనం చెల్లించలేదు. పోలింగ్ సమయంలో కొంత చెల్లింపులు చేశారు. వీరు అవసరమైన, అత్యవసర సమయాల్లో సెలవు రోజులు, ఆదివారం కూడా విధులు నిర్వహించారు. వీరికి ఎన్నికల సంఘం త్రైమాసికానికి రూ.750 చొప్పున ఏడాదికి రూ.3వేలు చెల్లిస్తున్నారు. ఒక్కో బిఎల్‌వోకు మూడేళ్ల నుంచి మొత్తం రూ.9వేలు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వీరు తమ గౌరవ వేతనం అంశంపై లోకాయుక్తను ఆశ్రయించగా.. వెంటనే బకాయిలు చెల్లించాలని సీసీఎల్ఏను ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా బీఎల్వోలుగా విధులు నిర్వర్తించే వారిలో ఎక్కువమందిలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.వీరు ఓటు నమోదు, ఓటర్ల జాబితా తయారీలో కీలకంగా ఉంటారు. ఈ మేరకు రాకపోకలకు పెట్రోల్, స్టేషనరీ, ఇతర ఖర్చులకు సొంత డబ్బులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల సమయంలో ఒక్కో పోలింగ్ కేంద్రానికి రూ.5వేలు ఇచ్చారని.. కానీ అదనంగా రూ.5వేల వరకు సొంత డబ్బుల్ని ఖర్చు చేశామన్నారు. తమకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు తాజాగా బకాయిల్ని విడుదల చేశారు. దీంతో ఒక్కొక్కరికి రూ.9వేలు అకౌంట్‌లలో జమ చేస్తారు.

## గిరిజన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు విడుదల :మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన విద్యార్థులకు శుభవార్త చెప్పింది. గిరిజన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేసినట్లు గురువారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో అర్హులైన విద్యార్థులకు నిధులను విడుదల చేశామన్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.100.93 కోట్లు విడుదల చేశామని.. మొత్తం 59,297 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలను కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఇది గిరిజన విద్యార్థుల పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు నిదర్శనమని ఆమె అన్నారు.

## విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

- సిఎం చంద్రబాబును కలిసిన విజయవాడ ఎంపి చిన్ని, ఎమ్మెల్యే గద్దెరామ్మోహన్



**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కోరారు. ఈ మేరకు ఆయన, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. సుస్థిర ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమని కోరుతూ అందుకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగర పరిసరాల్లోని 74 గ్రామాలు విలీనమై గ్రేటర్ విజయవాడ కార్పొరేషన్ ఏర్పాటైతే పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, పర్యాటక పెట్టు బడులకు మరింత ప్రోత్సాహం లభించి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, సమగ్ర నీటి సరఫరా, వరద నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా జిల్లా మధ్య ఉన్న పరిపాలనా విభజన వల్ల పోలీస్, రవాణా, శాంతి భద్రతలు, విమానాశ్రయ పరిపాలన వంటి అంశాల్లో తలెత్తుతున్న ప్రోటోకాల్ ఇబ్బందులకు ఒక పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రికి తెలియజేశారు. విజయవాడ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తాము చేసిన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని కేశినేని చిన్ని పేర్కొన్నారు. గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌పై త్వరలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని కేశినేని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బొబ్బిలి వేణుగోపాల స్వామి ఆలయాన్ని దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్



**బొబ్బిలి (విజయనగరం జిల్లా) డిసెంబర్ 25 ప్రభాతవార్త** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ గురువారం బొబ్బిలి లోని శ్రీ వేణుగోపాల స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనను బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన స్వయంగా ఆహ్వానించారు. ఆలయ పండితుల వేదోచ్ఛారణలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంలోనే బేబీనాయన ఆలయ విశిష్టతను, పూర్వ చరిత్రను న్యాయమూర్తి రాయ్ కి వివరించారు. స్వామి వారిని దర్శించుకున్న న్యాయమూర్తి మానవేంద్ర రాయ్ మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత ఉన్న వేణుగోపాలస్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## వ్యర్థాలను శుద్ధి చేసే ప్రత్యేక యూనిట్లకు రూ.33.60 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతుండటంతో.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు, 202 గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటిని శుద్ధి చేసి, తిరిగి ఉపయోగపడేలా చేసేందుకు ఈ ప్రత్యేక యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు.

ఈ ప్రాజెక్ట కోసం ప్రభుత్వం రూ.33.60 కోట్లు కేటాయించింది.

ఈ మేరకు ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నిధులతో 210 ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లను నిర్మించి, వాటిని ఆధునిక యంత్రాలతో తీర్చిదిద్దుతారు. ఈ యూనిట్లు గ్రామాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను తగ్గించడమే కాకుండా, పర్యావరణాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.. ఈ ఉత్తర్వుల ప్రకారం,

గ్రామ పంచాయతీలు ఈ యూనిట్ల ఏర్పాటు ప్రక్రియను పర్యవేక్షిస్తాయి. స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, నిర్వహణ జరుగుతుంది.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పెరగడమే కాకుండా, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే కాలుష్యం కూడా తగ్గుతుంది.

ఇది ప్రజల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ యూనిట్లు ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేసి, కొత్త ఉత్పత్తులను తయారు చేయడానికి కూడా ఉపయోగపడతాయి.

## భారీ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపి సిఐడి

-1400 సిమ్ కార్డులు సీజ్ - కీలక నిందితుడు వియత్నాం దేశానికి చెందిన వో హుడే అరెస్ట్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న భారీ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. కంబోడియాను కేంద్రంగా చేసుకుని భారత్‌లోని పలు రాష్ట్రాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను గుర్తించి కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 1400 సిమ్ కార్డులను సీఐడీ అధికారులు సీజ్ చేశారు.సీఐడీ అధికారుల ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చి అంశాలను గమనిస్తే ఈ సైబర్ క్రైమ్ ముఠా కంబోడియా దేశం నుంచి ఆపరేట్ చేస్తూ.. భారత్‌లోని విశాఖపట్నం, పశ్చిమ బెంగాల్, ఒడిశాల్లోని ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతోంది. ముఖ్యంగా సిమ్ బాక్స్‌లను ఉపయోగించి ఫేక్ కాల్స్, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భారీ నెట్‌వర్క్‌ను ఛేధించడంలో డైరెక్టరేట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ (డాట్) కీలక పాత్ర పోషించింది. టెలికాం శాఖ నుంచి వచ్చిన సాంకేతిక సమాచారం, అనుమానాస్పద కాల్ ట్రాఫిక్ ఆధారంగా ఏపీ సీఐడీ సమగ్ర దర్యాప్తు చేపట్టింది. దీంతో సిమ్ బాక్స్‌ల ద్వారా జరుగుతున్న అక్రమ కార్యకలాపాల గుట్టు బయటపడింది.ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న వియత్నాం దేశానికి చెందిన వో హుడే అనే యువకుడిని బెంగాల్‌లో అరెస్ట్ చేశారు పోలీసులు. ఆయనే భారత్‌లో సైబర్ క్రైమ్ కార్యకలాపాలకు సంబంధించిన సిమ్ బాక్స్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు నుంచి పెద్ద సంఖ్యలో సిమ్ కార్డులు, సాంకేతిక పరికరాలు, డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్ల కోసం రూ.205.12 కోట్లు కేటాయింపు

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్ల కోసం రూ.205.12 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో ఆయా జిల్లాల్లో 92 రోడ్లలో 467.49 కిలోమీటర్లు, 34 రాష్ట్ర రోడ్లలో 174.72 కిలోమీటర్ల మరమ్మత్తు పనులు చేపడతారు. రోడ్ల పునరుద్ధరణకు పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయి. ఆర్అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఈ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ భారీ ప్రాజెక్టులో భాగంగా, జిల్లా రోడ్ల అభివృద్ధికి రూ.117.89 కోట్లు, రాష్ట్ర రోడ్ల మరమ్మత్తులకు రూ.87.23 కోట్లు ఖర్చు చేస్తారు. రోడ్లు బాగా దెబ్బతినడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మరమ్మత్తుల వల్ల రాకపోకలు సులభతరం అవుతాయి. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుతుంది. రోడ్ల నిర్మాణంలో నాణ్యత ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# తిరుమల సమాచారం

## అన్నప్రసాదం స్వీకరించిన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం గురువారం రాత్రి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌సింగ్ భగవత్ తిరుమలకు చేరుకున్నారు. ఆయన రెండురోజుల పర్యటనలో భాగంగా అత్యంత భద్రత నడుమ కొండపైకి వచ్చిన ఆయన తోలుత తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరితో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. నాణ్యత బావుందని కితాబిచ్చారు.భక్తులకు అందిస్తున్న రుచికరమైన అన్నప్రసాదం అద్భుతంగా ఉందన్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని గురువారం ఉదయం తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో ఆలయ అర్చకులు, ఆలయ ఏఇఒ భాస్కర నారాయణచౌదరి, సూపరింటెండెంట్ శేషగిరి,ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల నుండి వెలుపల వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు.

## నాణ్యతతో మరిన్ని లడ్డూల తయారీకి చర్యలు

- టిటిడి సౌకర్యాలపై భక్తులు సంతృప్తి



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకోసం నాణ్యతతో మరిన్ని లడ్డూలు తయారు చేసి అందించేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు.ప్రస్తుతం 4లక్షలు చిన్నలడ్డూలు ,8వేల కల్యాణలడ్డూలు తయారుచేసి భక్తులకు విక్రయించడం జరుగుతోందని అన్నారు. లడ్డూల నాణ్యతను మరింతగా పెంచేందుకు బూందీపోటులో అత్యాధునిక సౌకర్యాలు కల్పించామన్నారు. గురువారం ఉదయం భారీగా భక్తులు లడ్డూకౌంటర్ల వద్ద బారులు తీరడంతో సమాచారం అందుకున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటు ఎఇఒ,పేష్కార్ మునిరత్నంతో కలసి బూందీపోటును, లడ్డూల తయారీని, కౌంటర్లను సందర్శించారు. అక్కడ భక్తులకు అందిస్తున్న లడ్డూల నాణ్యతను, బరువును గమనించారు. కౌంటర్లలో సిబ్బంది సేవలను స్వయంగా ఛైర్మన్ పరిశీలించారు.భక్తులను పలకరించి వారినుండి సేవలపై సమాచారం రాబట్టారు. టిటిడి సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న వైకుంఠద్వార దర్శనాలు,వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలకు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని, అదనపు లడ్డూలను తయారుచేసి నిల్వ ఉంచుతామన్నారు. దర్శనం కోసం క్యూలైన్లలో వేచిఉండే సమయం కూడా తగ్గించడంపై సౌకర్యాలపై భక్తులు సంతోషం వెలిబుచ్చారు.

## శ్రీవారిని దర్శించుకోవడం సంతోషం : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో గురువారం ఉదయం దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, స్వామివారి ఆశీస్సులందుకున్నానని పలువురు ప్రముఖులు తెలిపారు.గురువారం ఉదయం రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్, నెల్లూరు,పల్నాడు జిల్లాల కలెక్టర్లు ఇమామ్ష్‌శుక్ల, కృతికాశుక్ల, సినీ దర్శకుడు మెహర్‌రమేశ్, ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ ఉదయం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పెరిగిన భక్తులతో శ్రీవాణి ఆఫ్‌లైన్ టిక్కెట్లకు బ్రేక్!

- నేటి నుండి జనవరి 2వరకు రద్దు



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి ముందే తిరుమలకు భక్తులు పోటెత్తడం, పెరిగిన రద్దీతో ఏరోజుకారోజు జారీచేసే ఆఫ్‌లైన్ శ్రీవాణి టిక్కెట్లును టిటిడి రద్దుచేసింది. గురువారం ఈ టిక్కెట్ల కోసం విపరీతమైన డిమాండ్‌తో భక్తులు బారులు తీరడం, చివరకు నిరసనలతో గందరగోళం నెలకొంది. ఈ కారణంగా వరుసగా 27వతేదీ నుండి జనవరి 2వరకు తిరుమలతోబాటు రేణిగుంట విమానాశ్రయంలోనూ శ్రీవాణి ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీని నిలుపుదలచేశారు. సామాన్యభక్తులకు దర్శనం చేయించడంలో ఇబ్బందులు లేకుండా చూడటంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఈ నిర్ణయం తీసుకున్నారు.దీన్ని గమనించి భక్తులు తమ దర్శన ప్రణాళికలను రూపొందించుకోవాలని కోరారు.

## గంటల తరబడి క్యూలైన్లలోనే భక్తులు

- సర్వదర్శనానికి 26గంటలుపైగానే



**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం రోజులు,వరుసగా నాలుగురోజులు సెలవులు కావడంతో దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తిరుమలకు చేరుకుంటున్నారు. గురువారం ఉదయానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ లు నండిపోయి శిలాతోరణం వరకు ఐదుకిలోమీటర్లు వెలుపలకు చేరాయి. వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు తరలిరావడంతో నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. శ్రీవారి సాధారణ సర్వదర్శనానికి ఉదయానికి (ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికి)24గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ల భక్తులకు 12గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఏడు గంటలు సమయం కేటాయిస్తున్నారు. పెరిగిన విపరీత రద్దీతో తిరుమలలో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. క్యూలైన్లను స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షిస్తున్నారు. త్వరగా దర్శనం చేయించేలా చూస్తున్నారు. సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

26 -12 pg4.qxd:26 -12 pg4.qxd 1/1/02 6:23 AM Page 1



వార్త

వివేకవంతుడికి, చురుకైన వ్యక్తికీ మధ్య ఒకే ఒక బేధం ఉంది. చురుకైన వ్యక్తికి ఏం మాట్లాడాలో తెలిస్తే, తెలివైన వ్యక్తికి చెప్పాలా చెప్పకూడదా అనే వివేకం ఉంటుంది.

న-రోష్ షోకాల్డ్

# పటిష్ట వాణిజ్య బంధానికి మెరుగు!

భారతీయ ఆర్థిక చక్రంసజావుగా తిరగాలంటే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఏ)లు పటిష్టంగా ఉండాలి. భారతీయ ఉత్పత్తులకు మంచి గిరాకీ ఏర్పడుతుంది. ఆయా దేశాలతో జరిగే ఒప్పందాలు పరస్పర ప్రయోజనకరంగా ఉంటాయి. ఏమైనా ఎవరితో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నా భారత పాలకులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికాతో 'ట్రేడ్ డీల్' ఆలస్యమవుతోంది. ఏ ఒప్పందమైనా ద్వైపాక్షికంగా ఐదేళ్లలో రెట్టింపు కావాలన్న ఆకాంక్షతో ముందుకెళ్తున్నాం. తాజాగా న్యూజిలాండ్ దేశంతో ఒప్పందం కుదిరింది. దాదాపు అమెరికా పెడుతున్న షరతులే పెట్టినా ముందుగా భారత్ ఆ అవగాహనలోని అంశాలపై అంగీకరించలేదు. పాడికి ఆధరువుగా ఉన్న న్యూజిలాండ్ భారత్‌కు తమ డెయిరీ ఉత్పత్తులను అంటకట్టాలని చూసినా ఒప్పుకోలేదు. అలా చేస్తే భారత్‌లోని పశు సంవర్ధకానికి చేటు తెచ్చినట్లే భావించడం వల్ల ఆ అంశం న్యూజిలాండ్ ఒప్పందాలలో చోటు చేసుకోలేదు. న్యూజిలాండ్ డెరీ ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేయడంలో దిట్ట. భారత్‌లో క్షీర సమృద్ధి, పశుపోషణ అధికంగా ఉన్నందువల్ల న్యూజిలాండ్ నుంచి పాల ఉత్పత్తులు అవసరం లేదు. అమెరికా ట్రేడ్ డీల్స్ ప్రతిపాదించిన సమయంలోనే ప్రధాని నరేంద్రమోడీ వారికి రైతు ప్రయోజనాలను భంగం కలిగించే ఎలాంటి అంశాలూ తమకు సమ్మతం కాదని, సాగు ఉత్పత్తులు కానీ, పశు సంవర్ధక అంశాలు కానీ భారత్ అంగీకరించదు. ఈ మధ్యకాలంలో భారత్, ఒమన్, బ్రిటన్‌లతో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలు చేసుకుంది. తాజాగా న్యూజిలాండ్ ఒప్పందం ఈ దేశంతో జరిగిన అవగాహనలో భారత్ ఎలాంటి పరిస్థితుల్లోనూ తొట్టుపాటు పడలేదు. జపాన్, మలేసియా, దక్షిణ కొరియా, సింగపూర్‌లతో గతంలోనే అవగాహన కుదిరినా కొన్ని దేశాలతో తాజా ఆలోచనలకు లోబడి కొన్ని అంశాల విషయాంలో సవరించుకోవాల్సి ఉంది. న్యూజిలాండ్ ఒప్పందంలో ఔళి, తోలు, ఇంజినీరింగ్ వ్యవసాయ రంగాల్లో కార్మికుల అవసరం వారికే ఎక్కువగా ఉంటుంది. తద్వారా మనవారికి తగిన జీవనోపాధి లభిస్తుంది. ఈ ఒప్పందానికున్న ప్రత్యేకత ఏమిటంటే ఇకపై జరిగే అవగాహనలకు వీటిలోని విషయాలే మూల అంశాలుగా ఉంటాయి. ఆయా దేశాల్లోని ఉత్పత్తుల దిగుమతులు, మనదేశం నుంచి వెళ్లే దిగుమతుల విషయంలో కొన్ని మార్పులుంటే ఉంటాయి తప్ప స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు మౌలిక రూపం ఇదే అవుతుంది. భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు నేరుగా సంభాషించుకుని ఈ అవగాహనకు రావడం విశేషం. ఇతరత్రా ఎలాంటి అభ్యంతరాలున్నా వాటిపై సమస్యలు తలెత్తే అవకాశం లేదు. భారతీయ విద్యార్థులకు దీర్ఘకాలిక వీసాలు లభిస్తాయి.


న్యూజిలాండ్ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులు విరివిగా లభిస్తాయి. ఇరు దేశాల మధ్య సౌహార్ద్ర దౌత్య సంబంధాలు పటిష్టత, వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంటుంది. ఆ దేశానికి ఏటా వివిధ రంగాలకు చెందిన భారతీయులు ఐదువేల మందికి అవకాశం లభిస్తుంది. భవన నిర్మాణ రంగంలో, పాకశాస్త్ర ప్రావీణ్యం ఉన్న వారికి కూడా ప్రవేశం ఉంటుంది. వీటిలో కొన్నిటికి పూర్వమే కొంతమేర అవకాశం లభిస్తున్నా ఇప్పుడా అవకాశాలు విస్తృతపడతాయి. న్యూజిలాండ్ నుంచి ఉన్ని, బొగ్గు, కలపతోపాటు అవకాడో, వైన్, బ్లూ బెర్రీలు వంటి పలు ఉత్పత్తులు 95 శాతం టారిఫ్‌ను తక్షణమే తొలగిస్తుంది. ఈ రకపు వస్తువులు, ఫలాలు భారతీయులకు స్వదేశంలో తక్కువ రేటుకు దొరకుతాయి. అలాగే కివి, ఆపిల్, తేనె దిగుబడిని భారత్ స్వీకరిస్తుంది. వీటికి సంబంధించి సాగు చర్యలు నైపుణ్య సలహాలను భారత్ ఆహ్వానిస్తోంది. ఆయుష్, సంస్కృతి, మత్స్య, శ్రవణ దృశ్య, అటవీ, ఉద్యానవనాలతో పాటుగా సాగు విశేషాలపైనా పరస్పర సహకారం తీసుకోబోతోంది. అక్కడి మార్కెట్‌కు ఉల్లి, చక్కెర, మసాలా దినుసులను ఎగుమతి చేసి సరసమైన ధరలకే సరఫరా చేస్తారు. భారతదేశంలో పశు పోషకుల ప్రయోజనాలకు వెన్న, చీజ్‌ల విషయంలో గతంలో ఉన్న టారిఫ్‌లను భారత్ కొనసాగిస్తుంది. ఆయుధ సంపత్తి, కృత్రిమ తేనె, బాదం, వజ్రాభరణాలు కాపర్, అల్యూమినియం ఉత్పత్తులపైకూడా ప్రస్తుతమున్న సుంకాలనే భారత్ కొనసాగిస్తుంది. భారత్ ,న్యూజిలాండ్ కేవలం తొమ్మిది నెలల్లోభారత్ న్యూజిలాండ్‌లు సమగ్ర స్వేచ్ఛావాణిజ్య ఒప్పందంపై అవగాహనకొచ్చిన తర్వాతనే ప్రజా బాహుళ్యానికి తెలిపి చర్చలను ముగించాయి. 2026లో అధికారికంగా ఒడంబడికలు పూర్తి చేసుకునే నిర్ణయం. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమనగానే వాణిజ్యం, పెట్టుబడి,ఆర్థిక సహకారాన్ని పెంచడానికి వస్తువులు, సేవలపై సుంకాలు, నాన్ టారిఫ్ అడ్డంకులను దేశాలు తగ్గించడం లేదా తొలగించడం అనే ద్వైపాక్షిక ఒప్పందాలను ఖరారుచేసుకోవడానికే. కనుక సమగ్రంగానే పరిశీలన జరిగింది. ఈ ద్వైపాక్షిక ఒప్పందాలను మేక్ ఇన్ ఇండియాతో అనుసంధానించ బడిన 15ఏళ్లకుగాను న్యూజిలాండ్ పెట్టుబడులలో 20 బిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరుకోవడంఖాయం. ఇందు వల్ల భారతీయ ఎగుమతిదారులకు ప్రత్యామ్నాయ మార్కెట్లు సులభతరంగా అందుతాయి. ఇప్పటికే ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుత ఏడాదిలో 1.3 బిలియన్లకు యుఎస్ డాలర్లకు చేరుకుంది. ఈ సంవత్సరానికి బలమైన 49 శాతం వృద్ధిని నమోదు చేసింది, అయినప్పటికీ రెండు దేశాల ఆర్థిక పరిమాణంతో పోలిస్తే సరళంగానే ఉన్నట్లు ఉంది. విదేశీ సాంకేతికతను స్వీకరిస్తూనే భారతీయ సామర్థ్యాన్ని

జూదం, తాగుడు,కామంపై ఖర్చు చేసిన డబ్బు రెండింతలు నష్టాన్ని తెచ్చి పెడుతుంది.



మహాత్మాగాంధీ

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.



సెనెకా

# ప్రజావాక్కు



### ట్రాఫిక్‌ను అధిగమించాలి

మన ఏపిరాష్ట్రంలో ఆర్‌టిసి ప్రజారవాణాకు కొత్తగా తీసుకోబోయే కొత్త బస్సులు ఏసి సదుపాయం ఉన్న ఎలెక్ట్రిక్ వాహనాలు వాడాలని నిర్ణయించారు. ఐతే పల్లెవెలుగు బస్సు కూడా దీనితోనే నడపడం, ఇతర అంశాలు చూసి ఇబ్బంది లేనప్పుడు సరే. ఏదైనారూట్‌లో బస్సు ప్రవేశం ఆయా డిపో మేనేజర్ల గతనివేదికలు, ప్రజల అభ్యర్థనలు తీర్చే విధంగా ఉండాలి. చాలా చోట్ల గ్రామీణ ప్రాంతాలకు తక్కువ ట్రిప్పులు ఉన్నవి. అక్కడ అత్యవసరం. స్త్రీశక్తి పథకం అమలుతో నగరాల్లో బస్సుల ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. వీటిని అధిగమించే విధంగా బస్సుల వినియోగం సరైన మార్గం.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### అభివృద్ధికే ఆటంకం

కృత్రిమ మేథ నేడు అన్నిరంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తోంది. ఏ.ఐ, క్వాంటమ్, కంప్యూటింగ్ వంటి వాటిలో ప్రపంచ దేశాలమధ్య పోటీ అధికమైంది. పరిశీలనల ప్రకారం ఆయాసాంకేతికల్లో తగినంతమంది నిష్ణాతులు అమెరికాలోలేరు. తదనుగుణంగా దేశవిదేశాల్లోని ప్రతిభావంతులకు ఎర్రతివాచీ పరవడం ద్వారానే శాస్త్రసాంకేతిక రంగాల్లో ఎంతో పురోగతిని సాధించగలిగింది. ఆ శక్తి యుక్తులతోనేఅగ్రరాజ్యంగా ఆవిష్కరింపబడింది. ప్రపంచ దేశాలతో కుస్తీపట్లకు దిగుతూ ట్రంప్‌అమెరికాను ఏకాకిగా తయారు చేసాడు. తాను అధికారంలోకి వచ్చాక మొదటి వంద రోజుల్లోనే వలసల కట్టడికి ఏకంగా 181 కార్య నిర్వాహక చర్యలకు ఉపక్రమించాడు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### అడ్డుకట్ట వేయాలి

వన్య ప్రాణులు జనావాస ప్రదేశాలలోకి రాకుండా ప్రభుత్వం అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా పులులు, సింహాలు, ఏనుగులు, తోడేళ్ళు, ఎలుగుబంట్లు ఈ మధ్య కాలంలో జనావాస ప్రాంతాల్లోకి వచ్చి దాడులు చేస్తున్నాయి. అడవిలో వాటికి ఆహారం దొరకక పోవడమే కారణం కావచ్చు. కావున వన్య ప్రాణులు సమస్య గుర్తించి అవి జనావాసంలోకి రాకుండా ప్రభుత్వం చర్య తీసుకోవాలి. వన్యప్రాణులకు అవసరమైన ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలి.

- డి చాంద్ బాషా,కర్నూలు

### మయన్మార్‌లో ఎన్నికలు!

మయన్మార్‌లో మళ్ళీ ఎన్నికలు పెట్టాలి అనిఅక్కడి సైన్యం తలపెట్టింది. 2020 ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వం ఫామ్ అయ్యి కూలిన తరవాత సైన్యం అధికారం చేతబట్టడం అటు తరవాత శాసన వ్యవస్థలో20శాతం సీట్లు సైన్యానికి కేటాయించేలా నిర్ణయాలు జరగడం ప్రజాస్వామ్యానికి పోటుదెబ్బ. అయితే అక్కడి పౌర సంఘాలు స్ప్రింగ్ రివాల్యుషన్ పేరిట తలపెట్టిన ప్రజాస్వామిక ఉద్యమాలు కొంతలోకొంత ప్రజాస్వామికత వైపు అడుగులు వేస్తున్నట్టుకనిపించే ప్రయత్నంచేస్తున్నాయి. అయితే సైన్యంఅదుపులోఉన్న పాకిస్థాన్ అనుభవాలదృశ్య మయన్మార్ ప్రజాసామ్య భావన ప్రోదిచేయాలి అంటే చాలాదూరం ప్రయాణించాలి. అందుకు అక్కడి పౌర సమాజం కదిలి రావాలి.

- భారత అవినాష్, జనగామ

### అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి వెంకన్నదర్శనంకోసం ప్రతినిత్యం వేలాదిమంది ప్రయాణికులు వస్తుంటారు. కనీసం70,80వేలమంది వస్తుంటారు. పైన వెంకన్న నిలువుదోపిడీచేస్తే , కింద బస్టాండు షాపుల వారు ప్రతి వస్తువుమీద అసలు రేట్లకంటే ఎక్కువ ధరకు అమ్ముతు ప్రయాణికులు జేబులు ఖాళీచేస్తున్నారు. అడిగితే నీ ఇష్టం వచ్చినచోట ఫిర్యాదు చేసుకో అని బెదిరిస్తున్నారు. పర్యవేక్షణలేదు. అందరూ ఫిర్యాదు చేయలేరు కదా! దాదాపు అన్నీ బస్టాండులలో పరిస్థితి ఇలాగే ఉంటుంది. వాటర్ బాటిల్ మీద కనీసం ఐదురూపాయలు ఎక్కువతీసుకుంటారు. కూల్డ్రింకుల మీద పదిరూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారు. ఆర్టీసి యజమాన్యంవారు ఈ దోపిడిపైన తగుచర్యలు తీసుకోవాలి.

-నార్నెవెంకటసుబ్బయ్య, ఒంగోలు, ప్రకాశం జిల్లా

### ప్రజల సహకారంతోనే మార్పు సాధ్యం

పర్యావరణం అంటే మనందరి ప్రాణాధారం. అది కేవలం ప్రకృతితో సంబంధం ఉన్న విషయం కాదు, మన ఆరోగ్యం, మన భవిష్యత్తు అంతా దానిపైనే ఆధారపడి ఉన్నాయి. కాలుష్య గాలి, మలిన జలాలు, నాశనమవుతున్న భూమి ఇవన్నీ ప్రకృతిని మాత్రమే కాదు, మన సమాజాన్నీ నిశ్శబ్దంగా దెబ్బ తీస్తున్నాయి. అనారోగ్యాలు పెరుగుతున్నాయి. జీవన ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. మార్గరెట్ మీడ్ చెప్పినట్లుగా పర్యావరణం నాశనం అయితే, సమాజం నిలబడదు అనే మాటలు నేటి పరిస్థితులకు పూర్తిగా సరిపోతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# విజ్ఞానంతో విపత్కర పరిణామాలు ఆపలేమా?

*ఒక వైపు భూఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వలన అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశముంది. భవిష్యత్తులో చాలా నదులు అంతర్ధానం కావచ్చు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది. ఏదిఏమైనప్పటికీ పెరుగుతున్న విజ్ఞానం వలన కొత్తగా సమస్యలు ఉత్పన్నం కారాదు. మన పరిశోధనల గమ్యం మారాలి. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా జీవించే విధంగా మార్గాలు చూపాలి. పరిశుభ్రమైన నీరు అందరికీ అందాలి. అంతరిస్తున్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నూతన పరిశోధనల వలన ఏర్పడే విపత్కర పరిణామాలకు పరిష్కారం కనుగొనాలి.*



సుంకవల్లి సత్తిరాజు

ఎక్కడ చూసినా ఉరుకులు, పరుగులు కుటుంబ పోషణ కోసం పడరాని పాట్లు, ఆరోగ్య సంరక్షణ కోసం ఉదయాన్నే వ్యాయామాలు, పిల్లల చదువుల కోసం తంటాలు పడుతూ, లక్షల్లో ఫీజులు కడుతూ హైరానా పడుతూ, నిద్రలేని రాత్రులు గడుపుతూ, మానసిక రుగ్మతలకు గురవుతున్న సగటు జీవుల ఆర్థిక స్థితిగతులు మారకుండా సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ఏదో సాధించేశామని చెప్పుకోవడం కేవలం అతిశయోక్తి మాత్రమే కాగలదు. విజ్ఞానం పెరిగినా ఆర్థిక బాధలు ఆయుష్షను మింగేస్తున్నాయి. మానవ విజ్ఞానం గగనాన్ని తాకింది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని దగ్గర చేసింది. అయినా ఎక్కడో ఏదో వెలితి అసంతృప్తి కనిపిస్తున్నది. ఒకప్పటికీ, ఇప్పటికీ మానవ జీవితంలో ఎన్నో మార్పులు సంభవించాయి. మానవ జీవిత గమనంలోని మలుపులను, మార్పులను ఒక్కసారి అవలోకనం చేసుకోవడానికి చరిత్ర పుటలను వెనక్కి తిప్పి చూస్తే మనకే ఆశ్చర్యం కలుగకమానదు. మానవ పరిణామ క్రమం ఒక ఎత్తయితే, నాగరికత పెరిగిన తర్వాత మనిషి జీవన విధానంలో సంభవించిన పెను మార్పులు మరొక ఎత్తు. దీనికి కారణం మనిషి ఆలోచనలు, ఆ ఆలోచనలకు కార్యరూపమిచ్చి,ప్రయోగాత్మక పద్ధతిలో విశ్లేషించడం, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ప్రదర్శించడం. తాము ఊహించిన విషయాలు,ఆలోచనలు నిజమా? కాదా? అనే అంశంపై ప్రయోగాల ద్వారా నిర్ధారణకు రావడం విజ్ఞాన తృష్ణకు దారితీసింది. దీనినే క్లుప్తంగా "సైన్స్" అని చెప్పవచ్చు. ప్రపంచ గమనాన్ని మార్చిన సైన్స్ ప్రజా జీవితాలను ఎంతో సౌకర్యవంతంగా మలచింది. మన ఊహాలకుఅందని అద్భుతాలను సృష్టించి, మనిషిని మరో లోకంవైపు మళ్ళించింది. అనాగరికంగా జీవించిన మనిషిని రాతియుగంనుండి ఆధునిక యుగం వైపు మళ్ళించింది. ఆహారం నుండి ఆహార్యం వరకు, నేల నుంచి నింగివరకు మానవుల ఆలోచనలు పెరిగేలా సైన్స్ దోహదం చేసింది. ఈ ప్రపంచంలో ప్రతీ జీవికి తెలివితేటలున్నాయి. పక్షులు తమ గూళ్లను కట్టుకోవడంలోని నేర్పరితనాన్ని గమనించాలి. సాలె గూడు మానవుల అంచనాలకందని ఒక అద్భుతమైన ఇంజనీరింగ్ ప్రక్రియ. ఆహారం కోసం, భద్రత కోసం వివిధ రకాల జీవులు ఎన్నో ప్రయత్నాలు చేస్తాయి. వాతావరణ మార్పులు తట్టుకోవడానికి అనేక జీవులు తమ శరీర ధర్మాలను తమకు అనుకూలంగా మార్చుకుంటాయి. ఊసర వెల్లులు తరచూ రంగులు మార్చుతూ తమ మనుగడను సాగిస్తాయి. వడ్రంగి పిట్ట మహా వృక్షాలకు సైతం రంధ్రాలను చేసి ఆశ్చర్యం కలిగిస్తాయి. పాములు, తేళ్లు విషాన్ని కలిగి తమను తాము రక్షించుకుంటాయి. ప్రకృతి విలయాలకు మహా సౌధాలు సైతం నేల కూలుతుంటే, చిరు చీమలు తాము నిర్మించు కున్న పుట్టల్లో వాతావరణ పరిస్థితులను అవలీలగా అధిగ మించి జీవించడం గమనార్హం. ప్రతీ జీవి తమ మనుగడ కోసం పోరాటం చేస్తుంది. ఆహారంకోసం శ్రమిస్తుంది. ఆపద కాలంలో తమ తెలివితేటలను ప్రదర్శిస్తుంది. పశుపక్ష్యాదు లు, క్రిమికీటకాదులు ఈ సమస్త సృష్టిలో ఒక భాగం. సమస్త సృష్టిని శాసించగల స్థితికి మానవుడుచేరుకున్నాడు. మానవ సామర్థ్యానికి ఆసక్తి, పట్టుదల తోడుకావడం వలన ఏదైనా సాధించగల మహోన్నత స్థితిని సాధించాడు. భూ మ్యాకాశాల్లో దాగి ఉన్న రహస్యాలను చేధించి, పరిశోధనా ఫలితాలకు కార్యరూపమిచ్చి, తమ ఆవిష్కరణల ద్వారా ప్రజా జీవితాల్లో పెను సంచలనం సృష్టించిన శాస్త్రవేత్తలను ప్రస్తుతించవలసిందే. పూర్వకాలంలో కొన్ని ప్రపంచ దేశాలు పలు రకాల మహమ్మారులు తుడిచిపెట్టుకుపోయాయి.



ఇలాంటి సంఘటనలు వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడానికి దోహదం చేసాయి. మానవ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడంకోసం, అంటువ్యాధుల నుండి, మహమ్మారుల నుండి ప్రజలను కాపాడ గలిగే స్థాయిలో వైద్య శాస్త్రం పురోగతి సాధించింది. ఇటీవలి కాలంలో కోవిడ్ మహమ్మారికి ప్రపంచం సుమారు రెండు సంవత్సరాలు స్థంభించిపోయింది. మానవ విజ్ఞానం వలన ఈ మహమ్మారికి త్వరితగతిన వ్యాక్సిన్ కనిపెట్టడం జరిగింది. గతంలో మశూచి, ప్లేగు, కలరా వంటి మహమ్మారుల వలన కోట్లాది మంది ప్రజలు మృత్యువాతపడ్డారు. అప్పట్లో వైద్యశాస్త్రం అంతగాఅభివృద్ధి చెందలేదు. ఈ కారణంగానే ఇంతటి విధ్వంసం జరిగింది. ఎడ్వర్డ్ జెన్నర్ ప్రపంచంలో మొట్టమొదటి సారిగా వ్యాక్సిన్‌ను కనిపెట్టి మశూచికి అడ్డుకట్ట వేసాడు. తర్వాత కాలంలో అనేక వ్యాధులకు అనేక వ్యాక్సిన్‌లు అందుబాటులోకివచ్చి, మరణాల సంఖ్యను తగ్గించాయి. అయితే ఇంతటి శక్తి సామర్థ్యాలు ఇతర జీవరాశులకు లేకపోవడం వలన కేవలం పరిస్థితుల కనుగుణంగా తమను తాము కాపాడుకోవడం జరుగుతున్నది. పరిస్థితులకు అనుగుణంగా పరివర్తన చెందని పలు జీవరాశులు వాతావరణ మార్పులకు,కాలుష్యానికి తట్టుకోలేక అంతర్ధానమైపోతున్నాయి. ఎన్నో జీవరాశులు అంతరించిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ విశాలమైన భూభాగంపై మానవాళి భాగస్వామ్యంకేవలం 0.01 శాతం మాత్రమే. భూతలంపై ఇంత స్వల్ప శాతం గల మానవుడు 99శాతం జీవరాశులను శాసించడం,కేవలం మానవ దయాదాక్షిణ్యాల మీద పలు జీవరాశుల మనుగడ ఆధారపడి ఉండడం పెరిగిన మానవాధిక్యతకు పరాకాష్ఠగా చెప్పవచ్చు. మానవ విజ్ఞానం పెరగడం, టెక్నాలజీ శరవేగంగా మానవ జీవితాల్లో ప్రవేశించడం వలన అనేక సౌకర్యాలు అందుబా టులోకి వచ్చిన మాట వాస్తవం. సముద్రాల లోతుల్లో, భూ గర్భంలో, అంతరిక్షంలో శాస్త్రవేత్తలు నిరంతరంపరిశోధనలు చేస్తున్నారు. నీటికి అడ్డుకట్ట వేసి ప్రాజెక్టులను నిర్మించడం, పెరిగిన జనాభాకు ఆహారం కోసం వ్యవసాయంలో అధిక దిగుబడుల కోసం రసాయనిక ఎరువులు వినియోగించడం, జన్యుశాస్త్రాలు అధిక దిగుబడులిచ్చే నూతనవ్యవసాయవంగ డాల సృష్టికి వినియోగించడం ఇలా ఒకటేమిటి, అనేక రం గాల్లో మానవ మేథస్సు ప్రపంచ గమనాన్ని సమూలంగా మార్చడం జరిగింది. ఇక అంతరిక్షంలో అనేక అద్భుతాలను సృష్టిస్తున్నారు. ఇతర గ్రహాలపైన పరిశోధనలు చేస్తున్నారు. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై రెండు ధపాలు కాలుమోపాడు. అమెరికా జెండాను నెలవంకపై నెలకొల్పాడు. అయితే పంచ భూతాలను సైతం తమ అధీనంలోకి తెచ్చుకోవాలని ఆశిస్తున్న శాస్త్ర విజ్ఞానం మరణాన్ని జయించడంలో మాత్రం వైఫల్యం చెందింది. వార్ధక్యాన్ని నిలువరించి, వయసును తగ్గించడానికి "ఏజ్ రివర్సింగ్" పేరిట పరిశోధనలు జరుగుతున్నాయి. శాస్త్ర పరిశోధనల విషయంలో కూడా ఇకపై సంయమనం పాటించాలి. పెరిగిన విజ్ఞానం వలన సమస్యలు తలెత్తకుండాచూడాలి. ఒక వైపుసైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా, మరోవైపు ప్రజాజీవితం సాఫీగా సాగడం లేదు. చాలా దేశాలు పేదరికంతో అలమటిస్తున్నాయి. తినడానికి తిండి, ఉండడానికి గూడు, త్రాగడానికి సరైన నీరు దొరక్క అత్యంత దుర్భర జీవితం గడుపుతున్న అభాగ్యుల ఆర్తనాదాలు శూన్యంలో కలిసిపోతున్నాయి. విద్య,వైద్య సదుపాయాలు లేక ప్రపంచంలో చాలామంది ప్రజలు మిగిలిన ప్రపంచంతో పోటీపడలేక దైన్యంగా, భారంగా జీవితాలను నెట్టుకొస్తున్నారు. పేదరికంలో మగ్గిపోతున్న దేశాల సంగతి ఈ విధంగా ఉంటే, అభివృద్ధి చెందిన,అభివృద్ధి సాధించిన దేశాల పరిస్థితి మరో విధంగా ఉంది. పెరిగిన కాలుష్యం మనం పీల్చేగాలిని విషతుల్యం చేస్తున్నది. మనం భుజించే ఆహారం రసాయనాలతో నింపబడి ఉంటున్నది. ఒక వైపు భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వలన అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశ ముంది. భవిష్యత్తులో చాలా నదులు అంతర్ధానం కావచ్చు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది. ఏది ఏమైన ప్పటికీ పెరుగుతున్న విజ్ఞానం వలన కొత్తగా సమస్యలు ఉత్పన్నం కారాదు. మన పరిశోధనల గమ్యం మారాలి. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా జీవించే విధంగా మార్గాలు చూపాలి. పరిశుభ్రమైన నీరు అందరికీ అందాలి. అంతరి స్తున్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టి

# ముగిసిన సర్పంచ్ ఎన్నికలు.. మిగిలిన అప్పులు

పులి రాజు

గ్రామాలే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం. గత సర్పంచులకు వారు చేసిన పనులకు బిల్లులు రాక ఉన్న ఆస్తుల అమ్ముకొని అప్పులు కట్టిన సర్పంచులు ఉన్నారు. అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్‌లను చూసాం. అయినా సరే సర్పంచ్ పదవులకు ఇంత తీవ్రమైన పోటీ ఎందుకు? సుమారు రెండు సంవత్సరాల క్రితం జరగాల్సిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈ డిసెంబర్ నెలలో 11,14,17 వ తేదీలలో మూడు దఫాలుగా 12,728 గ్రామ పంచాయతీలగాను 1205 గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా మిగిలిన 11,523 ఎన్నికలు నిర్వహించుకొని గ్రామాభివృద్ధి కోసం గ్రామ ప్రథమ పౌరులను సర్పంచులను ఓటు ద్వారా (ధన స్వామ్యబద్ధంగా) ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నుండి ఎన్నికలుపూర్తయ్యే వరకు గ్రామాలలో ఓటర్లకు పండగ వాతావరణం అభ్యర్థులకు యుద్ధ వాతావరణాన్ని తలపించింది. కానీ ఈ సంవత్సరం సర్పంచుల ఎన్నికలు హామీలు ఇవ్వడంలో, ప్రచారంలోనూ, మద్యం, డబ్బులు పంచడంలోను ఎమ్మెల్యేఎన్నికలను మరిపించే విధంగా మద్యం, డబ్బు,వరదలై పారిందనడంలో అతిశయోక్తి లేదు. కుల, మతాలు, ఈ సంవత్సరం కొత్తగా ఓటర్ల కాళ్లు మొక్కడాలు కూడా అభ్యర్థుల గెలుపు, ఓటములలో కీలకపాత్ర పోషించాయి. కొంతమంది అభ్యర్థులు వారి వారి ఎన్నికల గుర్తులు ఉన్న వస్తువులను తెచ్చి ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకున్నారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వారి స్థాయికి మించి హామీలు ఇచ్చి, స్థాయికి మించిన అప్పులు చేసుకుని గెలిచిన వారికి ఓడిపోయిన వారు ఇద్దరికీ అప్పులు ఎలా తీర్చాలి అనే సందిగ్ధంలో ఉన్నారు? గతంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులను ఆ గ్రామప్రజల అవసరాలు తీర్చే విధంగా ఉన్నాడా? లేడా? అని తాయిలాలతో సంబంధం లేకుండా సర్పంచ్‌గా ఎన్నుకునేవారు. అప్పటి అభ్యర్థులు కూడా ఇప్పటంతా ఖర్చు పెట్టేవారు కాదు. అప్పుడు నిరక్షరాస్య ఓటర్లు మానవ సంబంధాల మూలంగా బంధాలకు,




బంధుత్వాలకు ఎక్కువగా విలువనిచ్చి ఓటుకు నోటు అడిగే వారు కాదు. కానీ ఇప్పుడు దానికి భిన్నంగా ఎక్కువ శాతం ఓటర్లు నాకేమిస్తావు? అని ప్రత్యక్షంగా ఎన్నికలలో నిలబడ్డ అభ్యర్థులను ప్రశ్నించిన సందర్భాలు చూశాం. ఓటర్లకు కూడా గ్రామ అభివృద్ధికి సంబంధం లేదు. కేవలం అభ్యర్థి ప్రత్యక్షంగా నాకేమీ ఇస్తాడు అని చూడడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు! ఇప్పుడు 70 మంది ఓటర్లు చదువుకున్న వారే, అయినా సరే నాకేమిస్తావు అనడం ఊరు అభివృద్ధి కంటే నాకు ఏమి వస్తుంది అనుకున్న ఓటర్ల నాడిని తెలుసుకున్న అభ్యర్థులు కూడా వారిస్థాయికి మించి ఖర్చుపెట్టి, ఉన్న ఆస్తులు పోయి చాలామంది అభ్యర్థులు తమ పొలాలను, ప్లాట్లను, ఇండ్లను, బంగారం, కుదువపెట్టి అప్పులు తీసుకున్నారు. మరికొందరు ఆస్తులను వడ్డీకి పావు షేరు లెక్కన అమ్మి డబ్బులు తీసుకున్నారు. ఇంకొంతమంది తనకు పుట్టిన దగ్గరల్లా 5, 6 రూపాయల మిత్తిచొప్పున అప్పులు తెచ్చారు. ఒక్కొక్క ఓటుకు 500నుండి 2000 రూపాయలు ఇచ్చి ఓట్లు కొన్నట్లు ప్రత్యక్షంగా ఓటర్లు చెబుతున్నారు. రిజర్వేషన్లు రావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జర్నల్ అభ్యర్థుల సైతం ఖర్చుకు వెనుకాడ లేదు. ఒక్కొక్క అభ్యర్థి సుమారు 20లక్షల నుండి 80లక్షలకు పైగా ఖర్చుపెట్టినట్లు అంచనా! కొంతమంది ఓడిపోయిన అభ్యర్థులు మళ్లీ ఓటర్ల దగ్గర తిరిగి డబ్బులు అడుక్కుంటున్నా పరిస్థితులను మనం చూస్తున్నాం. ఓడిపోయిన అభ్యర్థుల పరిస్థితే కాదు, లక్షలు పెట్టి గెలిచిన సర్పంచ్‌ల పరిస్థితి కూడా దయనియంగానే తయారైంది. లక్షలు పెట్టి గెలిచాం, ఎన్నోహామీలు ఇచ్చాం, ఈ అప్పులు ఎలా తీర్చాలో! హామీలు ఎలా నెరవేర్చాలో! అని ఆలోచనతో చాలామంది గెలిచిన సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు. ఏదేమైనా ఈ పంచాయతీ ఎన్నికలు చాలా కుటుంబాలను ఆర్థికంగా, అప్పులపాలు, మానసికంగా, బంధుపరంగా కూడా కోలుకోలేకుండా చేశాయని చెప్పవచ్చు. ఈ ఎన్నికలతో చాలామంది యువత మద్యం తాగడం నేర్చుకున్నారు. ఇప్పుడు ఎన్నికలంటేనే డబ్బు,మద్యం పంపకాలే ఎన్నికల నిర్వచనంగా మారింది. కానీ చాలా మంది సామాజిక కార్యకర్తలు నీతి నిజాయితీగా పనిచేస్తామని ఈ ఎన్నికల్లో నిలబడ్డ యువకులకు కనీసం డిపాజిట్లు కూడా రాలేదు. గత ఎన్నికలకు ఈఎన్నికలకు ఎన్నికలనిర్వచనమే మారిందనడంలో అతిశయోక్తి లేదు. నేటి యువత భవిష్యత్తులో ఎన్నికలు మంచి వాతావరణాన్ని సృష్టించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికకాబడి స్థానిక అవసరాలు తీర్చే విధంగా డబ్బు,మద్యం కాకుండా మంచి మనసులనునాయకులుగా ఎన్నుకుంటే మంచి సమాజం ఏర్పడుతుంది.

# ఎస్టీల గుర్తింపునకు లోకూర్ కమిటీ ఏం చెప్పింది?

గుమ్మడి లక్ష్మీనారాయణ

గిరిజన హక్కుల సాధనలో, ఆదివాసీ గిరిజనుల గుర్తింపులో నేటికీ కీలకంగా నిలుస్తున్న శాస్త్రీయ ప్రమాణాలను ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగల గుర్తింపు, విలీనం వంటి అంశాలు పరిష్కారం దొరకని దీర్ఘకాలిక సమస్యగా మారాయి. రాజ్యాంగంలోని 5,6 గిరిజన షెడ్యూళ్లలో పొందుపరిచిన ఆదిమ గిరిజన తెగల హక్కులకు నిజమైన లబ్ధిదారులు ఆదివాసీలు ఇంకా న్యాయం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో, సర్వోన్నత న్యాయస్థానం ఈవిషయంలో స్పష్టమైన చొరవ చూపకపోతే అంతర్జాతీయ న్యాయస్థానాల దారి వెతకాల్సిన పరిస్థితి వస్తుందా?అనే సందిగ్ధత ఆదివాసీ సమాజంలో నెలకొంది. ఇలాంటి సమయంలో ఎస్టీ గుర్తింపుకు సంబంధించిన చారిత్రకమైన, శాస్త్రీయమైన మార్గదర్శకత్వం అందించిన జస్టిస్ లోకూర్ కమిటీ ప్రాధాన్యతను పునః పరిశీలించాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో షెడ్యూల్డ్ తెగల గుర్తింపు విషయంలో స్పష్టత లేకపోవడం ఒక ప్రధాన సమస్యగా కొనసాగింది. ఈ పరిస్థితుల్లో, 1965, జూన్ 1న అప్పటి ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నాయకత్వంలో భారత ప్రభుత్వం గిరిజన తెగల జీవన విధానం, సామాజిక స్థితి, రిజర్వేషన్లపై సమగ్ర అధ్యయనం కోసం జస్టిస్ భీమ్ జీ నారాయణరావ్ లోకూర్(బి.ఎన్.లోకూర్) అధ్యక్షతన ఒక సలహా కమిటీని నియమించింది. ఎస్టీ గుర్తింపుకు అవసరమైన ప్రమాణాలను శాస్త్రీయంగా, స్పష్టంగా ప్రతిపాదించిన మొదటి కమిటీగా లోకూర్ కమిటీ చరిత్రలో నిలిచింది. లోకూర్ కమిటీ ప్రకారం, ఏదైనా సమాజాన్ని షెడ్యూల్డ్ ట్రైబ్‌గా గుర్తించాలంటే ఒక్క లక్షణం సరిపోదు. కింది నాలుగు ప్రమాణాల్లో ఎక్కువ భాగం ఆ సమాజానికి వర్తించాలి. సాంప్రదాయబద్ధ జీవన విధానం, వేట, ఆహార సేకరణ, చేతిపనులు వంటి పాత తరాల వృత్తులు, ఆధునికీకరణ తక్కువగా ఉండటం వంటి లక్షణాలు కనిపించాలి. మిగతా సమాజాలకు భిన్న



మైన సంస్కృతి,సంప్రదాయాలు, ప్రత్యేక భాష లేదా మాండలికం,ప్రత్యేక ఆచారాలు ఉండాలి. ఈ ప్రత్యేకతే ఆ సమాజాన్ని వేరుగా గుర్తించే ప్రధాన లక్షణం. అడవులు, కొండ ప్రాంతాలు, అభివృద్ధికి దూరంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లో నివాసం ఉండటం, ప్రధాన సమాజంతో పరి మిత సంబంధాలు కలిగి ఉండటం. సామాజికంగా, ఆర్థికం గా, విద్యాపరంగా తీవ్రమైన వెనుకబాటుతనం ఉండటం. జీవన పరిస్థితులు, అవకాశాల లేమి ద్వారా ఇది స్పష్టంగా కనిపించాలి. ఏదైనా కులం లేదా తెగను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియ పలు దశలుగా సాగుతుంది. మొదట రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేస్తుంది. అనంతరం గిరిజన వ్యవహా రాల మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో పరిశోధనలు, సర్వేలు, సామాజిక అధ్యయనాలు నిర్వహిస్తారు. రిజర్వేషన్ వల్ల కలిగే ప్రభావాలను విశ్లేషించిన తరువాతే పార్లమెంట్ చట్టం ద్వారా ఎస్టీ జాబితాలో చేర్పుజరుగుతుంది. లోకూర్ కమిటీ 800కు పైగా గిరిజన, సామాజిక సమూహాల చారిత్రక, సామాజిక, విద్యా,ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసితీవ్రమైన వెనుకబాటుతనాన్ని ప్రధాన ప్రమాణంగా తీసుకుంది. 1955లో అస్పృశ్యత నిషేధం తరువాత, ఎస్సీ హోదాకు అస్పృశ్యత వల్ల ఏర్పడిన వెనుకబాటుతనమే ఆధారమని కమిటీ స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి పథకాలు డినోటిఫైడ్ నోమాడిక్ తెగలకు సరిపోవడం లేదని గుర్తించి, వారిని వేర్వేరు సమూహాలుగా గుర్తించి ప్రత్యేక పథకాలు అవసరమని సూచించింది. స్వాతంత్ర్యం తరువాత ఐదేళ్ల ప్రణాళికలు ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికి దోహదపడ్డాయని, అందువల్ల కొత్తగా మరిన్ని సమూహాలకు ప్రత్యేకహోదా అవసరం లేదని అభిప్రాయపడింది. కొన్నిసమూహాలను ఎస్సీ, ఎస్టీ జాబితాల నుంచి తొలగించినా, వారి ప్రయోజ నాలను దశలవారీగా ఉపసంహరించాలని, అలాగే గుజ్జర్లు, గడ్డీలు, బంజారాలు వంటి సమూహాలకు ఓబీసీల కంటే ఎక్కువ ప్రత్యేకసహాయం అవసరమని కమిటీ స్పష్టం చేసింది. మొత్తంగా చెప్పాలంటే,ఎస్టీ గుర్తింపుకు లోకూర్ కమిటీ సూచించిన నాలుగు ప్రమాణాలు నేటికీమార్గదర్శకంగా నిలుస్తున్నాయి. షెడ్యూల్డ్ తెగలగుర్తింపు విషయంలో శాస్త్రీయత,సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధతకు బలమైన రూపురేఖను అందించిన ఈ కమిటీ నివేదికను 1967లో ప్రభుత్వానికి సమర్పించింది. అయినప్పటికీ కమిటీకి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1976, 2003లో కొన్ని కులాలు గిరిజన తెగలలో ఎలావిలీనమైనాయో అంతుబట్టడం లేదు.

26-12Pg5.qxd:26-12Pg5.qxd 1/1/02 6:03 AM Page 1



## స్వదేశానికి తిరిగి వచ్చిన
# బంగ్లాదేశ్ ఆశాకిరణం

### కుటుంబం సహా ఢాకాలో దిగిన బిఎన్‌పి అధినేత తారిక్‌రెహమాన్



**ఢాకా, డిసెంబర్ 25:** బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) యాక్టింగ్ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ స్వదేశానికి తిరిగి వచ్చారు. సుమారు 17 ఏళ్ల పాటు లండన్ నుంచి పార్టీ వ్యవహారాలు పర్యవేక్షించిన ఆయన, కుటుంబంతో కలిసి ఢాకాలో అడుగు పెట్టారు. ఆయన రాక నేపథ్యంలో ఢాకా విమానాశ్రయం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. తారిఖ్ రాకను ఆ పార్టీ కార్యకర్తలు సెకండ్ ఇన్నింగ్స్ గా అభివర్ణిస్తున్నారు. వచ్చే ఏడాది బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధికారంలోకి వస్తే భారత్‌తో సంబంధాలు ఎలా ఉంటాయనే చర్చ జరుగుతోంది. షేక్ హసీనా నాయకత్వంలోని బంగ్లాదేశ్‌తో భారత్‌కు సత్సంబంధాలు ఉండేవి. ఆమె రాజీనామా చేశాక ఢిల్లీలోనే తలదాచుకున్నారు. కానీ తాత్కాలిక యూనస్ ప్రభుత్వంతో సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. బంగ్లాదేశ్ క్రమంగా పాకిస్థాన్‌కు దగ్గరవుతోంది. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. ఆ పార్టీతో భారత్‌కు చెప్పుకోదగిన సంబంధాలు లేకపోయినప్పటికీ, దానిని భారత్ ఒక ప్రజాస్వామ్య పార్టీగా పరిగణిస్తోంది.

ఆ పార్టీతో భారత్ సత్సంబంధాలు పునరుద్ధరించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తారిఖ్ రెహమాన్ తల్లి ఖలీదా జియా తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆరోగ్యం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేయగా, దీనిని నేషనలిస్ట్ పార్టీ సానుకూలంగా స్వీకరించింది. అంతేకాదు, ప్రస్తుత యూనస్ ప్రభుత్వం విధానాలను రెహమాన్ వ్యతిరేకిస్తున్నారు. జమాత్‌ఇస్లామీతో పొత్తుకు కూడా రెహమాన్ సుముఖంగా లేరు. జమాత్‌ఇస్లామీ పాకిస్థాన్ ఐఎస్‌ఐకి అనుకూలంగా వ్యవహరిస్తోందనే వాదనలు ఉన్నాయి.

అందుకే షేక్ హసీనా హయంలో ఈ సంస్థపై నిషేధం విధించారు. యూనస్ ప్రభుత్వం వచ్చాక తిరిగి క్రియాశీలకంగా మారింది. భారత్, పాకిస్థాన్‌లకు రెహమాన్ సమదూరం పాటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఢిల్లీ కాదు, రావల్పిండి కాదు, బంగ్లాదేశ్ తర్వాతే ఎవరైనా అని తారిఖ్ రెహమాన్ అంటున్నారు. అయితే యూనస్ మాత్రం పాక్‌కు దగ్గరగా ఉంటూ, భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.



# బస్సు బుగ్గి.. ఆరుగురు సజీవదహనం

**- కర్ణాటక చిత్రదుర్గలో ఘోర ప్రమాదం!**
**- మహారాష్ట్ర, యుపిలో మరో 2 దుర్ఘటనలు, 9 మంది మృతి**

**బెంగళూరు, డిసెంబరు 25:** కర్ణాటకలో జాతీయ రహదారి 48పై గురువారం తెల్లవారుజామున పెనువిషాదం చోటుచేసుకుంది. చిత్రదుర్గ జిల్లా హిరియూర్ సమీపంలో ఓ ప్రైవేట్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. మృతుల్లో ఓ మహిళ తన నలుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బెంగళూరు నుండి శివమొగ్గకు బయలుదేరిన ఈ ప్రైవేట్ బస్సు, తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో హిరియూర్ సమీపానికి చేరుకుంది. ఆ సమయంలో ప్రయాణికులందరూ గాఢ నిద్రలో ఉన్నారు. ఎదురుగా అతివేగంగా వస్తున్న ఒక ట్రక్కు ఒక్కసారిగా డివైడర్‌ను దాటుకుంటూ వచ్చి బస్సును బలంగా ఢీకొట్టింది. ట్రక్కు నేరుగా బస్సు ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా డీజిల్ లీకై మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు బస్సు అంతటా వ్యాపించడంతో ప్రయాణికులు బయటకు రావడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సు డోర్ ఇరుక్కుపోవడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చుట్టూ మంటలు, ప్రజల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది. కిటికీ అద్దాలు పగలగొట్టి కొందరు ప్రాణాలతో బయటపడగలిగారు అని ఆదిత్య అనే ప్రయాణికుడు కన్నీటి పర్యంతమయ్యాడు. బస్సు క్లీనర్ మహ్మద్ సాదిక్ బస్సు ముందు భాగంలో నిద్రిస్తుండగా, ఢీకొన్న వేగానికి బయట పడిపోవడంతో ప్రాణా లతో బయటపడ్డాడు. బస్సు డ్రైవర్‌గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మొత్తం 33 మంది ప్రయాణికులుండగా, ఆరుగురు ప్రాణాలు కోల్పోగా,

27 మంది గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత హృదయ విదారకమైన ఘటన అని అభివర్ణిస్తూ..

సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

### మహారాష్ట్రలో కారు బోల్తా, నలుగురు మృతి

**- మృతులు తెలంగాణలోని కాగజ్‌నగర్ వాసులు**

మహారాష్ట్రలో కారు అదుపుతప్పి బ్రిడ్జి పైనుంచి పడిన ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు తెలంగాణలోని కుమురం జిల్లా కాగజ్‌నగర్ వాసులుగా గుర్తించారు. ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కాగజ్‌నగర్‌కు చెందిన జాకీర్ కుటుంబం నాగ్‌పూర్‌లోని ఓ ఆస్పత్రికి వైద్యం కోసం వెళ్లి తిరిగి కాగజ్‌నగర్‌కు వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. అతివేగంతో వస్తున్న కారు చంద్రాపూర్ జిల్లా దేవాడ- సోండో సమీపంలో అదుపు తప్పి బ్రిడ్జిపై నుంచి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జాకీర్ భార్య సల్మా బేగం, కుమార్తె శబ్రీమో్తో పాటు బంధువులు ఆఫ్జా బేగం, సహారా మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను చంద్రపూర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### యుపి ఘటనలో మరో అయిదుగురు దుర్మరణం

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ రైల్వే క్రాసింగ్ వద్ద ఘోరు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్రవాహనంపై భార్యభర్తలతోపాటు తమ పిల్లలతో సాయంత్రం 6.30గం.ల సమయంలో వెళ్తుండగా షాజహాన్‌పూర్ జిల్లాలోని రహుజా రైల్వే స్టేషన్ వద్ద క్రాసింగ్ దాటుతుండగా, మోటార్ సైకిల్ ఆగిపోయింది. అదే సమయంలో లక్నో నుంచి వస్తున్న ప్యాసింజర్ రైలు వీరిని ఢీకొంది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మోటార్ సైకిల్ తుక్కుతుక్కయిపోయింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ రాజేష్ ద్వివేది ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను ఆస్పత్రికి తరలించి, కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సైనికులు ఇక ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగించొచ్చు

### నిబంధనలు సడలించిన రక్షణశాఖ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** సైనికులు సామాజిక మాధ్యమాలను వినియోగించడంపై కఠిన వైఖరి అవలంబిస్తూ వచ్చిన భారత రక్షణశాఖ తాజాగా ఈ నిబంధనలను కాస్త సడలించింది. జవాన్లు, సైనికాధికారులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించేందుకు అనుమతి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనాలు వెల్లడయ్యాయి. అయితే ఇందుకు కొన్ని షరతులు కూడా విధించినట్లు తెలుస్తోంది. తాజా సవరణలకు సంబంధించి అన్ని సైనిక యూనిట్లకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ మార్గదర్శకాలు పంపించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. కేవలం సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే సైనికులు ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగించాలని అందులో స్పష్టంగా వెల్లడించారు. పోస్టులు చేయడం, కామెంట్లు, పెట్టడం, షేరింగ్, మెసేజ్‌లకు రియాక్ట్ అవడం వంటివి చేయకుండా కఠిన ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అంటే సైనికులు కేవలం ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించవచ్చు కానీ అందులో ప్రతిస్పందించేందుకు అనుమతి ఉండదన్నమాట. ఇవే నిబంధనలు ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ వంటి ఇతర మాధ్యమాలకు కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఇక, తమ ఖాతాల్లో తప్పుదోవ పట్టించే పోస్టులు, నకిలీ సమాచారం ఉన్నట్లయితే వాటిని తక్షణమే సీనియర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. విపిఎన్‌లు, నకిలీ వెబ్‌సైట్లు, వెబ్ ప్రాక్సీలు వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉపయోగించవద్దని సైనికులను మరోసారి హెచ్చరించారు. డిజిటల్ అవగాహన, దేశ భద్రత మధ్య సైనికులు సమతూకంగా ఉండాలని ఈ మార్గదర్శకాలతో గుర్తుచేశారు. అయితే సైనికులు వీటిని వినియోగించడంపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తుంటామన్నారు. హనీట్రాప్, డబ్బు ఆశ చూపి సున్నితమైన సమాచారాన్ని దొంగలించడం వంటి ఘటనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వినియోగంపై ఆర్మీ కఠిన నిబంధనలు అమలు చేస్తోంది.



# పెళ్లిచేసుకుంటా.. కానీ కట్నం కింద పాకిస్థాన్ కావాలి

### పాక్‌లో జరిగిన ఓ సభలో వాజ్‌పేయి వాక్చాతుర్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాజ్‌పేయికి సంబంధించిన ఒక సంఘటనను గుర్తు చేసుకున్నారు. పాకిస్థాన్ మహిళ నుంచి ఊహించని ప్రతిపాదన ఎదురుకాగా, ఆయన చెప్పిన సమాధానం ఆమె నోరు మూయించిందని తెలిపారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకసారి వాజ్‌పేయి పాకిస్థాన్ పర్యటనకు వెళ్లారని, ఆయన ప్రసంగాలకు ఒక మహిళ ఆకర్షితురాలైందని తెలిపారు. వెంటనే వాజ్‌పేయి వద్దకు వచ్చి నన్ను పెళ్లి చేసుకుంటారా? అందుకు బదులుగా కశ్మీర్‌ను ఇస్తారా? అని అడిగిందని, దానికి వాజ్‌పేయి ఇచ్చిన సమాధానం ఆమెను షాక్‌కు గురి చేసిందని అన్నారు.

నేను నిన్ను పెళ్లి చేసుకోవడానికి సిద్ధమే, కానీ కట్నం కింద పాకిస్థాన్ కావాలని వాజ్‌పేయి సమాధానం చెప్పారని, ఆయన వాక్చాతుర్యానికి ఆశ్చర్యపోవడం ఆమె వంతయిందని గుర్తు చేసుకున్నారు. వాజ్‌పేయి చాలా అద్భుతంగా

ప్రసంగించేవారని, రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేసేటప్పుడు ఎన్నడూ గీత దాటకుండా వ్యవహరించేవారని అన్నారు. బీజేపీ విస్తరణను చూసి ఆయన ఎంతగానో మురిసిపోయారని తెలిపారు. బీజేపీ ఎదుగుతున్న కొద్దీ, తన కుటుంబం పెద్దవుతోందని ఆనందం వ్యక్తం చేసేవారని అన్నారు.

# ఓటర్లకు కార్లు, బైక్‌లు, ఆభరణాలు!

## పుణే ఎన్నికలకు పార్టీల తాయిలాలు!



**ముంబయి, డిసెంబర్ 25:** పుణె మున్సిపల్ ఎన్నికలకు మరో మూడు వారాల గడువుండగా అభ్యర్థులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు ఖరీదైన కానుకలు, ఉచితాలను ఎరగా వేస్తున్నారు. పట్టుచీరలు మొదలు, బైక్‌లు, లగ్జరీ కార్లు, బంగారు ఆభర ణాలు, విదేశీ ట్రిప్పుల వంటివి ఆశ చూపిస్తు న్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం లక్కీ డ్రాలను నిర్వహిస్తున్నారనే వార్తలు వినిపిస్తు న్నాయి. పుణె మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జనవరి 15న జరగనున్నాయి. ఈ క్రమంలో పలు వార్డుల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ వార్డులో స్థానిక సీనియర్ నేత కొంత మంది మహిళా ఓటర్లను లక్ష్యంగా చేసుకుని వారికి కొన్ని గజాల భూమిని ఇచ్చేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందు కోసం లక్కీ డ్రా నిర్వహిస్తున్నారని, ఇప్పటికే వీటికి రిజిస్ట్రేషన్లు మొదలుపెట్టి నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్య ర్థులు అనేక వ్యూహాలు అమలు చేస్తు న్నారు. మరో డివిజన్‌లో ఓ అభ్యర్థి దంపతుల కోసం అ యిదు రోజుల పాటు థాయ్‌లాండ్ ట్రిప్ ఆఫర్ చేస్తున్నాడు. ఇతర వార్డుల్లోనూ లక్కీ డ్రా పేరుతో ఓటర్లకు బైక్‌లు, ఎస్‌యువిలు, బంగా రు ఆభరణాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరో వార్డులో మహిళలను ఆకట్టు కునేందుకు పట్టుచీరలను పంచడం మొదలుపెట్టినట్లు సమాచారం. ఇప్ప టికే ఓ వార్డులో 500 మందికి సైకిళ్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారని సమాచారం. పుణెలో క్రికెట్ అభి మానుల కోసం లీగ్ మ్యాచ్‌లు ఏర్పాటుచేసి యువ ఓటర్లకు నగదు బహు మతులు అందచేస్తున్నట్లు వార్తలు వినిపిస్తు న్నాయి. మరో చోట మెగా లక్కీ డ్రా ఏర్పాటు చేసిన ఓ అభ్యర్థి లగ్జరీ ఎస్‌యువిని బహు మతిగా పెడుతున్నారని తెలిసింది. కార్యక్ర మంలో అయిదువేల మంది పాల్గొన్నారు.

# ఇస్మాయిల్ హానియే హత్యరోజు టెహ్రాన్‌లోనే ఉన్నా!

**నాటి సంఘటనను గుర్తుచేసుకున్న కేంద్ర మంత్రి గడ్కరీ**

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ఇజ్రాయెల్‌హమాస్ యుద్ధం సమయంలో ఇరాన్‌లో హమాస్ అధినేత ఇస్మాయిల్ హనియా హత్యకు గురైన రోజు తాను టెహ్రాన్‌లోనే ఉన్నట్లు కేంద్ర మంత్రి గడ్కరీ వెల్లడించారు. ఇస్మాయిల్ హనియే హత్య వార్త ప్రపంచాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురి చేసింది. నాటి సంఘటనను కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా గుర్తు చేసుకున్నారు. హత్యకు కొన్ని గంటల ముందు హనియాను తాను కలిసినట్లు వెల్లడించారు. ఓ పుస్తకావిష్కరణలో పాల్గొన్న గడ్కరీ మాట్లాడుతూ గతేడాది జులైలో తాను ఇరాన్ పర్యటనకు వెళ్లినట్లు చెప్పారు. ప్రధాని మోదీ అభ్యర్థన మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత్ తరఫున హాజరైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా టెహ్రాన్‌లో ఫైవ్‌స్టార్ హోటల్‌లో తమకు బస ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రపంచ నాయకులు, ప్రముఖులు కూడా ఈ సమావేశానికి హాజరైనట్లు తెలిపారు. అయితే, ఎలాంటి పదవి లేకపోయినా హమాస్ చీఫ్ హనియా కూడా ఈ కార్యక్రమానికి వచ్చినట్లు వివరించారు. వివిధ దేశాధిపతులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## హెచ్1బి వీసా ఫీజులు పెంచేందుకు ఫెడరల్‌కోర్టు అనుమతి!

**వాషింగ్టన్, డిసెంబరు 25:** అమెరికాలో స్థిరపడాలని కలలు కనే విదేశీ నిపుణులకు ట్రంప్ ప్రభుత్వం మరోసారి షాక్ ఇచ్చింది. కొత్త హెచ్1బి వీసా దరఖాస్తులపై ఏకంగా 1,00,000 డాలర్ల (సుమారు రూ. 85 లక్షలు) భారీ రుసుమును విధించేందుకు ఫెడరల్ కోర్టు అనుమతినిచ్చింది. ఈ పెంపును సవాల్ చేస్తూ యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి బెరిల్ హోవెల్ తిరస్కరించారు. ఆర్థిక, జాతీయ భద్రత దృష్ట్యా నిర్ణయాలు తీసుకునే అధికారం అధ్యక్షుడికి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం హెచ్1బి వీసా ఫీజులు 2,000 నుంచి 5,000 డాలర్ల మధ్య ఉన్నాయి. దీన్ని ఒక్కసారిగా లక్ష డాలర్లకు పెంచడం వల్ల అమెరికాలోని చిన్న, మధ్యతరహా ఐటీ కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవడం భారంగా మారనుంది. అమెరికా కంపెనీలు గ్లోబల్ టాలెంట్‌ను వాడుకోకుండా ఈ నిర్ణయం అడ్డుపడుతుందని వాణిజ్య మండలి ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే, అమెరికా పౌరులకే ఉద్యోగాల్లో ప్రాధాన్యం దక్కాలన్న ట్రంప్ విధానాలకు ఈ తీర్పు ఊతమిచ్చినట్లయింది. ఫీజుల పెంపుతో పాటు వీసా ఎంపిక ప్రక్రియలోనూ ట్రంప్ ప్రభుత్వం కీలక మార్పులు చేస్తోంది. ఇప్పటివరకు అమలులో ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త వెయిటెడ్ మోడల్‌ను తీసుకురానుంది. అత్యధిక నైపుణ్యం ఉండి, ఎక్కువ వేతనం పొందే అభ్యర్థులకే ఇకపై వీసాలు దక్కనున్నాయి. ఈ కొత్త నిబంధన 2026, ఫిబ్రవరి 26 నుంచి అమల్లోకి రానుంది. కోర్టు తీర్పుపై ఐటీ కంపెనీలు అసంతృప్తిగా ఉన్నాయి. ఈ నిర్ణయం వల్ల అమెరికా టెక్ రంగం వెనుకబడిపోతుందని అవి హెచ్చరిస్తున్నాయి. ఫెడరల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ పైకోర్టుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి.

## సంక్షిప్తంగా..

### కువైట్‌లో ఎంట్రీ, విజిట్ వీసాలపై సరికొత్త ఫీజులు



**కువైట్ సిటీ, డిసెంబరు 25:** కువైట్‌లోకి ఎంట్రీ, విజిట్ వీసాలపై సరికొత్త ఫీజులు విధించారు. కొత్త ఎగ్జిక్యూటివ్ నిబంధనల కింద ఈ వీసాలపై నెలకు 10 కువైటీ దినార్ల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. డిసెంబరు 23 నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి. ఈ కొత్త నిబంధనలు విజిటర్లు, ఇన్వెస్టర్లు, ఉద్యోగులు, రెసిడెంట్స్‌కు వర్తిస్తాయని కువైట్ హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. వీసా కేటగిరీల్లో నివాస ప్రక్రియను క్రమబద్ధీకరించే లక్ష్యంతో వీటిని తీసుకువచ్చారు. మరోవైపు విదేశీయులు తమ జననాల్ని నమోదు చేసుకోవడానికి 4 నెలల సమయం ఇచ్చారు. అది దాటితే జరిమానాలు విధించనున్నారు. మొదటి నెలలో రోజుకు 2 కువైటీ దినార్లు.. మొదటి నెల అనంతరం రోజుకు 4 కువైటీ దినార్లు చెల్లించాల్సి ఉంటుందని నిబంధనల్లో పేర్కొన్నారు. డొమెస్టిక్ వర్కర్స్‌కు సంబంధించిన నిబంధనలను అక్కడి ప్రభుత్వం రెగ్యులేట్ చేసింది. వారి 21-60 మధ్యలో ఉండాలి.

### క్రిస్మస్ రోజున చర్చి ఎదుట హనుమాన్ చాలీసా పఠనం!

**రాయ్‌బరేలి, డిసెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో క్రిస్మస్ పర్వదినం వేళ ఉద్రిక్తత చోటుచేసుకుంది. కంటోన్మెంట్ ప్రాంతంలోని ప్రముఖ బిషప్ కానాడ్ స్కూల్ ప్రాంగణంలో ఉన్న చర్చి వెలుపల బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కి చెందిన సభ్యులు నిరసనకు దిగారు. పోలీసుల సమక్షంలోనే చర్చి ఎదుట బైఠాయించి హనుమాన్ చాలీసా పఠించడం స్థానికంగా సంచలనం రేపింది. బరేలీలోని బిషప్ కానాడ్ పాఠశాల ఆవరణలో ఉన్న చర్చి వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు చర్చి ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి హనుమాన్ చాలీసా చదివారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేయడంతో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోయింది. చర్చిలో ప్రార్థనల సాకుతో అక్రమంగా మత మార్పిడులు చేస్తున్నారని, దీనిపై తాము నిరసన తెలుపుతున్నామని బజరంగ్ దళ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

### అలీగఢ్ క్యాంపస్‌లో టీచర్ కాల్చివేత



**ఆలిఘుడ్, డిసెంబరు 25:** ఉత్తర్రప్రదేశ్‌లోని ప్రఖ్యాత అలీఘర్ ముస్లిం విశ్వ విద్యాలయం (ఏఎంయూ) క్యాంపస్‌లో ఓ పాఠశాల ఉపాధ్యాయుడిని గుర్తుతెలియని దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. ఈ ఘటనతో యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. మృతుడిని ఏఎంయూ మాజీ విద్యార్థి, క్యాంపస్‌లోని ఏబీకే హైస్కూల్‌లో గత 11 ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రావ్ డానిశ్ (43)గా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం రాత్రి 8:50 గంటల సమయంలో డానిశ్ తన ఇద్దరు సహోద్యోగులతో కలిసి క్యాంపస్‌లో సాయంత్రం వాకింగ్‌కు వెళ్లారు. మోలానా ఆజాద్ లైబ్రరీ సమీపంలోని క్యాంటీన్ వద్దకు చేరుకోగానే, స్కూటర్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు వారిని అడ్డగించారు.

### అరుణాచల్ భారత్‌దే అన్నందుకు యూట్యూబర్ నిర్బంధం!



**బీజింగ్, డిసెంబరు 25:** చైనా పర్యటనకు వెళ్లిన ఒక భారతీయ ట్రావెల్ వ్లాగర్‌కు అక్కడ ఊహించని పరిణామం ఎదురైంది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం అంటూ గతంలో చేసిన వ్యాఖ్యల కారణంగా చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు అతడిని 15 గంటల పాటు నిర్బంధించారు. ఆన్ రోడ్ ఇండియన్ పేరుతో యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న ఈ యువకుడు తనకు ఎదురైన అనుభవాన్ని ఒక వీడియో ద్వారా పంచుకున్నాడు. ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్ద అధికారులు మొదట ప్రొఫెషనల్‌గానే వ్యవహరించారు. పాస్‌పోర్ట్‌పై స్టిక్కర్ కూడా వేశారు. కానీ, స్టాంప్ వేసే సమయంలో ఒక్కసారిగా ఉన్నతాధికారులను పిలిపించి, అతడిని నిర్బంధ ప్రాంతానికి తరలించారు. సుమారు రెండు గంటల తర్వాత గదిలోకి తీసుకెళ్లి గంటల తరబడి విచారించారు.

### కిలిమంజారో పర్వతంపై కుప్పకూలిన హెలికాప్టర్, ఐదుగురు మృతి

**డొడొమా, డిసెంబరు 25:** టాంజానియాలోని కిలిమంజారో పర్వతంపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ హెలికాప్టర్ కుప్పకలిపోవడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. కిలిమంజారో పర్వతంపై ఉన్న బరాపు క్యాంపు సమీపంలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుందని టాంజానియా పౌర విమానాయాన శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. పర్వతంపై ఉన్న వారిని వైద్య చిక్సిత కోసం తరలించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొంది. మృతుల్లో ఇద్దరు విదేశీ పర్యాటకులతోపాటు డాక్టర్, టూరిస్టు గైడ్, పైలట్ ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఆ పర్యాటకులు ఏ దేశానికి చెందిన వారనే వివరాలను మాత్రం తెలపలేదు. ప్రమాదానికి కారణం తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు స్థానిక పోలీసులు అధికారి తెలిపారు.

# నా వీర్యకణాలతో గర్భందాలిస్తే! ఐవిఎఫ్ ఖర్చులు నేనేభరిస్తా!

### టెలిగ్రాం వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ సంచలన ఆఫర్



ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, రష్యన్ బిలియనీర్ పావెల్ డ్యూరోవ్ (41) ఒక సంచలన ఆఫర్‌తో ప్రకటించారు. తన వీర్య కణాలను ఉపయోగించి గర్భం దాల్చాలనుకునే మహిళలకు ఐవీఎఫ్ ఖర్చులను పూర్తిగా తానే భరిస్తానని ప్రకటించారు. అలా పుట్టిన పిల్లలందరికీ తన 17 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1.4 లక్షల కోట్లు) ఆస్తిలో సమాన వాటా ఇస్తానని వాగ్దానం చేశారు. 37 ఏళ్లలోపు వయసున్న అవివాహిత మహిళలు ఈ ఆఫర్‌కు అర్హులు. మాస్కోలోని వీర్యకణాలు నిల్వ ఉన్నాయి. అక్కడికి వచ్చే మహిళలకు అయ్యే ఐవీఎఫ్ ఖర్చులను డ్యూరోవ్ పూర్తిగా భరించనున్నారు. ఇప్పటికే ఆయనకు స్పెర్మ్ డొనేషన్ ద్వారా 12 దేశాల్లో 100 మందికి పైగా పిల్లలు, ముగ్గురు భాగస్వాముల ద్వారా మరో ఆరుగురు సంతానం ఉన్నారు. గత జులైలో తన టెలిగ్రామ్ పోస్టులో దురోవ్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, నా స్పెర్మ్ దానం వందలాది జంటలకు తల్లిదండ్రులయ్యేందుకు సహాయపడింది. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన స్పెర్మ్ కొరత తీవ్ర సమస్యగా మారింది. ఈ సమస్యను తగ్గించడంలో నేను నా వంతు పాత్ర పోషించినందుకు గర్వపడుతున్నానని రాశారు. అలెక్స్ ఫ్రిడ్‌మ్యాన్ పోడ్‌కాస్ట్‌లో నిరూపించుకోగలిగితే, 30 ఏళ్ల తర్వాత నా ఆస్తిలో వారికి వాటా లభిస్తుందని దురోవ్ స్పష్టం చేశారు. ఫ్రాన్స్‌కు చెందిన లీ పాయింట్ మ్యాగజైన్‌తో మాట్లాడుతూ, నా పిల్లల మధ్య నేను ఎలాంటి వ్యత్యాసం చూపనని పేర్కొన్నారు. భవిష్యత్తులో తన పిల్లలందరూ ఒకరినొకరు కలుసుకుని, సంబంధాలు ఏర్పరచుకునేందుకు వీలుగా తన డీఎన్‌ఏను ఓపెన్ సోర్స్ చేయాలనే ప్రణాళికలో ఉన్నట్లుతెలిపారు. దురోవ్ ఆఫర్‌తో మాస్కోలోని ఆల్ట్రావిటా క్లినిక్‌కు మహిళల నుంచి భారీ స్పందన వస్తోంది. ముఖ్యంగా 37 ఏళ్లలోపు వయసున్న, పెళ్లికాని మహిళలకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారు.

26-12Pg6exHMNWJQE.qxd:26-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:07 AM Page 1






# ఓఆర్ఆర్ భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్

**- 4 జిల్లాల్లో రైతుల నుంచి అభిప్రాయ సేకరణ**

**- పల్నాడు, ఏలూరు కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనూ**

**బాహ్యవలయ రహదారి నిర్మాణంపై అభ్యంతరాల స్వీకరణ**

విజయవాడ, డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి: అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఇప్పటికే నాలుగు జిల్లాలకు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఓఆర్ఆర్ ప్రాజెక్టు కోసం భూసేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్లను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రచురించింది. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు వచ్చే వారం కేంద్రానికి పంపనున్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్ జిల్లాకు కూడా గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుంది. ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్లు రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించే పనిని ప్రారంభించారు. రైతులు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేయడానికి ఇది ఒక అవకాశం. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయాలని చూస్తోంది. ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను (వివరాల ప్రాజెక్టు నివేదిక) కేంద్ర మంత్రివర్గం ఆమోదించేలోపు భూసేకరణ ప్రక్రియను ముగించాలని లక్ష ్యంగా పెట్టుకుంది. సంబంధించి కేంద్రం ఏలూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్టీఆర్ జిల్లాలో భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది. ఇక్కడి రెవెన్యూ అధికారులు భూముల వివరాలను విబీతి।కి అందజేశారు. ఈ వివరాలను విబీతి। ఉన్నతాధికారులు పరిశీలించిన తర్వాత, ఎన్టీఆర్ జిల్లాలో కూడా భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలవుతుంది. ఇప్పటికే కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన పల్నాడు జిల్లాలో, జాయింట్ కలెక్టర్ భూ యజమానుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఏలూరు జిల్లాలో కూడా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు వచ్చే వారం నోటిఫికేషన్ జారీ చేసి, 21 రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. కొన్ని ప్రాంతాల్లో 140 మీటర్ల కంటే ఎక్కువ వెడల్పుతో భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. రోడ్డు మార్గం (ఎలైన్‌మెంట్) ప్రకారం, కొన్ని సర్వే నంబర్లలో మొత్తం భూమిని, మరికొన్నింటిలో కొంత భాగాన్ని సేకరించాల్సి ఉంటుంది. అయితే, ఆ సర్వే నంబర్లన్నింటినీ గెజిట్‌లో పేర్కొంటున్నారు. ఈ భూసేకరణ ప్రక్రియలో భూ యజమానులు తమ అభ్యంతరాలను సకాలంలో తెలియజేయాలని అధికారులు సూచిస్తున్నారు. జాయింట్ కలెక్టర్లు రైతులు, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చిన పెగ్ మార్కింగ్ చేయిస్తారు. ఈ ప్రక్రియలో జాయింట్ కలెక్టర్లు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. వారికి రాతపూర్వకంగా సమాధానం చెప్పిన తర్వాతే భూమిని కొలవడానికి రంగం సిద్ధం చేస్తారు. భూమిని కొలిచేటప్పుడు, కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్గం (ఎలైన్‌మెంట్) ప్రకారమే చేస్తారు. జీపీఎస్ అనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, భూమి యొక్క ఖచ్చితమైన స్థానాలను గుర్తిస్తారు. రోడ్డు కోసం 140 మీటర్ల వెడల్పులో, దాని మధ్య భాగం నుంచి ఇరువైపులా 70 మీటర్ల చొప్పున గుర్తులు (పెగ్స్) పెడతారు. ఈ గుర్తులు పెట్టడం వల్ల ఏ సర్వే నంబరులో ఎంత భూమి తీసుకోవాలి, ఆ భూమి వ్యవసాయానికి పనికొచ్చేదా లేక ఎండిన భూమా, అందులో ఏవైనా చెట్లు ఉన్నాయా, ఇళ్లు కట్టుకున్నారా వంటి విషయాలు స్పష్టంగా తెలుస్తాయి. ఈ వివరాలన్నీ రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు కలిసి ఒక ప్లాన్‌గా తయారుచేస్తారు. ఈ ప్లాన్‌ను సంయుక్త కలెక్టర్‌కు ఇస్తారు. సంయుక్త కలెక్టర్లు ఈ ప్లాన్‌ను భూమిరాశి అనే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. అన్ని వివరాలను పరిశీలించిన తర్వాత, కేంద్రం తుది నోటిఫికేషన్ (3డి నోటిఫికేషన్) జారీ చేస్తుంది. కేంద్ర మంత్రివర్గం ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడు ఈ నోటిఫికేషన్ వస్తుంది. ఆ తర్వాత, భూమి యజమానులు తమ భూమికి సంబంధించిన పత్రాలు, ఆధారాలు చూపించి, ఆ భూమి తమదేనని నిరూపించుకోవాలి. చివరగా, ఏ సర్వే నంబరులో ఎంత భూమి తీసుకుంటున్నారో, దానికి ఎంత డబ్బు చెల్లిస్తారో నిర్ణయించి, అధికారికంగా అవార్డు (పాస్) చేస్తారు.



## రాయలసీమ రైతు బతుకు 'నాగేటి తడి'

తిరుపతి విద్య, డిసెంబరు 25 ప్రభాతవార్త: యస్వీయూ విశ్రాంత ఆచార్యుడు నాగోలు కృష్ణారెడ్డి రాసిన దీర్ఘకవితా సంపుటి నాగేటి తడి" దీర్ఘకవిత పుస్తకాన్ని యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆవిష్కరించారు. ఉపన్యాసకులుగా ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి, భూమన్ పాల్గొన్నారు. పుస్తక సమీక్షను తెలుగు విభాగం విశ్రాంత ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ చేశారు. ఈ కార్యక్రమాన్ని యస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ సంచాలకులు ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య అప్పారావు మాట్లాడుతూ, సాహిత్యంతో సంబంధం లేకపోయినా ఒక్కసారి ఈ కవిత్వం చదివితే రైతు రూపం, కష్టాలు పూర్తిగా తెలుస్తాయని, తాను పుట్టి పెరిగిన ఉత్తరాంధ్ర రైతుల జీవితం లాగానే రాయలసీమ రైతుల దయనీయంగా కనిపిస్తోందని అన్నారు. రైతులు వర్షం కోసం, గిట్టుబాటు ధర కోసం పడుతున్న బాధలను రచయిత చక్కగా వివరించారు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ తాను కూడా రైతు బిడ్డగా జీవించానని, ఇప్పటికీ చిత్తూరు దగ్గర తమ ఊరికి వెళితే కొంత సమయమైనా పొలంలో వుంటానని అన్నారు. సూర్యుడి కంటే ముందు లేసే రైతు జీవితం తాను గ్రామంలో చూసిన విధంగా కృష్ణారెడ్డి కవిత్వం ఉందని అన్నారు. ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి మాట్లాడుతూ రైతు గురించి చెప్పాలంటే రైతు జీవితం అనుభవించి ఉండాలని, పుస్తక కర్త తన తండ్రి రైతుగా పడిన బాధలను అక్షరబద్ధం చేసినా, అది అందరికీ చెందిందని అన్నారు. ఆ సభలో ఆహ్వానం డా రాజశేఖర్, వందన సమర్పణ సంతోష్ కుమార్ చేశారు. రచయితలు రాసాని, కొత్వాలు అమరేంద్ర, కృష్ణస్వామి రాజు, మల్లీశ్వర రావు, మన్నవ గంగాధర ప్రసాద్, పూర్వ రిజిస్ట్రార్లు సత్యవేలు రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆచార్య గోవిందరాజు, నూనె అంకమ నాయుడు పలువురు సాహితీ ప్రముఖులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.



## వ్యవసాయ పనుల్లో మంత్రి నిమ్మల

పాలకొల్లు, డిసెంబరు 25 ప్రభాతవార్త: రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు రైతుగా మారారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ, శాఖాపరమైన పనులు, పార్టీ బాధ్యతలతో రోజుకు 18 గంటల పాటు అహర్నిశలు కష్టపడే మంత్రి రామానాయుడు.. కొద్దిపాటి తీరిక లభించినప్పుడల్లా తనకు అత్యంత ఇష్టమైన వ్యవసాయ పనుల్లో నిమగ్నం అవుతున్నారు. క్రిస్మస్ సందర్భంగా లభించిన స్వల్ప సెలవును సద్వినియోగం చేసుకుని ఆయన తన సొంతూరు ఆగర్తిపాలెంలో ఉన్న పొలానికి వెళ్లారు. ట్రాక్టర్‌తో దుక్కు దున్ని, గట్టు లంకలు వేస్తూ స్వయంగా వ్యవసాయ పనులు చేశారు. ఈ అనుభవం తనకు ఎంతో తృప్తిని, ఆనందాన్ని కలిగించిందని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే అయినా, మంత్రి అయినా.. తీరిక దొరికినప్పుడు ఒక గంటైనా, ఒక పూటైనా వ్యవసాయ పనులు చేస్తే రైతు కష్టం, వ్యవసాయ విలువ నిజంగా అర్థమవుతుంది" అని మంత్రి అభిప్రాయపడ్డారు. చిన్నప్పటి నుంచీ తండ్రి వద్ద నేర్చుకున్న వ్యవసాయ పనులను, అవకాశం దొరికిన ప్రతిసారి చేస్తూ.. అన్నం పెట్టే అన్నదాత కృషిలో తానూ భాగస్వామిగా ఉండడం వ్యక్తిగతంగా ఎంతో సంతృప్తినిస్తుందని డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# ఐదేళ్లు దాటిన పిల్లలకు ఆధార్ కార్డ్ అప్డేట్ తప్పనిసరి

విజయవాడ, డిసెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పథకాలు, ధ్రువపత్రాలు, స్కాలర్‌షిప్‌లు వంటి వాటికి ఆధార్ కార్డు చాలా ముఖ్యం. చిన్నతనంలో ఆధార్ కార్డు తీసుకున్నా, ఐదేళ్లు దాటిన పిల్లలు, అలాగే 15 ఏళ్లలోపు ఒకసారి తప్పనిసరిగా అప్‌డేట్ చేయించుకోవాలి. ఈ విషయంలో నిరక్ష ్యం చేస్తే ప్రభుత్వ సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా, ఐదేళ్లు దాటిన చిన్నారులకు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలి. అలాగే 15 సంవత్సరాలలోపు పిల్లలు, ఎప్పటి నుంచో అప్‌డేట్ చేయని ఆధార్‌లను ఈకేవైసీ ద్వారా అప్డేట్ చేసుకోవాలని యుఐడిఎఐ సూచించింది. పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు ఇచ్చే బాల ఆధార్‌లో వేలిముద్రలు, ఐరిస్ వంటివి ఉండవు. కేవలం పేరు, ఫొటో, పుట్టిన తేదీ మాత్రమే ఉంటాయి. తల్లిదండ్రుల వివరాలతో ఈ బాల ఆధార్ జారీ చేస్తారు. అయితే, పిల్లలకు ఐదేళ్లు నిండిన తర్వాత, వారి వేలిముద్రలు, ఐరిస్‌తో బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇది ఆధార్‌ను ఎప్పటికప్పుడు సరిగ్గా ఉంచుకోవడానికి



సహాయపడుతుంది. పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు ఇచ్చే బాల ఆధార్‌లో వేలిముద్రలు, ఐరిస్ వంటివి ఉండవు. కేవలం పేరు, ఫొటో, పుట్టిన తేదీ మాత్రమే ఉంటాయి. తల్లిదండ్రుల వివరాలతో ఈ బాల ఆధార్ జారీ చేస్తారు. పిల్లలకు ఐదేళ్లు నిండిన తర్వాత, వారి వేలిముద్రలు, ఐరిస్‌తో బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇది ఆధార్‌ను ఎప్పటికప్పుడు సరిగ్గా ఉంచుకోవడానికి సహాయపడుతుంది. ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయించినట్లయితే, వారు ఐదేళ్లు దాటిన తర్వాత తప్పనిసరిగా బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలి. దీనిని మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబీయూ) అని పిలుస్తారు. ఇది పిల్లలకు సంబంధించిన మొదటి బయోమెట్రిక్ అప్‌డేట్. ఈ ప్రక్రియలో, పిల్లల పూర్తి డేటాను మళ్లీ సమర్పించాల్సి ఉంటుంది. అయితే, ఈ అప్‌డేట్ వల్ల పిల్లల ఆధార్ నంబర్‌లో ఎలాంటి మార్పు ఉండదు. ఒకవేళ పిల్లల ఆధార్‌ను అప్‌డేట్ చేయించకపోతే, వారి ఆధార్ నంబర్ పనిచేయడం ఆగిపోతుంది (డీయాక్టివేట్ అవుతుంది). ఐదేళ్లు దాటిన పిల్లల ఆధార్ అప్‌డేట్‌ను, వారి ఏడేళ్లు నిండేలోపు, అంటే రెండేళ్ల వ్యవధిలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలి. యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోని చిన్నారుల సమాచారాన్ని సేకరించింది. ఈ సమాచారాన్ని గ్రామ, వార్డు సచివాలయాల వారీగా పంపించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేయించుకోవడానికి సచివాలయ ఉద్యోగులను నేరుగా కలవాలి. ఈ అప్‌డేట్ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేక ఆధార్ శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ శిబిరాల ద్వారా కూడా పిల్లల బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చు.



లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి

## శ్రీకాళహస్తిలో క్రిస్‌మస్ వేడుకలు

శ్రీకాళహస్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త: ఏసు ప్రభు ప్రేమా నురాగాలు, అందరికి పంచారని, ఆయన ఆచరించిన మార్గాన్ని ఆచరిస్తూ అందరి అభివృద్ధికి పాటుపడదామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతేకాక ఫాదర్ ఆశీర్వచనాలను అందుకున్నారు. పలువురు చిన్నారులు ఆయనతో సెల్ఫీలు దిగటానికి ఉత్సాహం చూపారు. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్‌మస్ పండుగను పురస్కరించుకుని గురువారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. లూథరన్‌చర్చి, కేథలిక్ చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలుఅంశాలతో నాటకాలను ప్రదర్శించారు.



## ప్రధాని మోడీతోనే బిసిలకు న్యాయం

**- బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య**

విజయవాడ, డిసెంబరు 25 ప్రభాతవార్త: చట్టసభలలో బిసిల రిజర్వేషన్ల సాధనకు ప్రతి ఒక్క బిసి తమ ఆత్మ గౌరవ పోరాటంగా బిసి బిల్లు సాధనకు కృషి చేయాలని దేశవ్యాప్తంగా ఉధృతంగా ఉద్యమించాలని బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ సభ అధ్యక్షతన నిర్వహించిన బిసి కుల సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆర్ కృష్ణయ్య పాల్గొని ప్రసంగించారు. బిసిల పక్షపాతి అయిన దేశ ప్రధాని నరేంద్ర మోడీతోనే బిసిలకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామని, ఉక్కు సంకల్పంతో బిసిలందరూ బిసి బిల్లు కోసం పోరాడాలన్నారు. త్వరలో మారేష్ అధ్యక్షతన విశాఖపట్నం, తిరుపతి విజయవాడల్లో బిసి కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేస్తామని, తదుపరి అన్ని బిసి కుల సంఘాలను కలుపుకొని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటిస్తామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడుపై బిసి కుల సంఘాలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కులగణన ప్రారంభించి బిసిల జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని, పూర్తిస్థాయిలో బిసి కార్పొరేషన్లు ప్రకటించడంతో పాటు జనాభా ప్రకారం బడ్జెట్ కేటాయించాలన్నారు. మారేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉన్న బిసి ప్రజాప్రతినిధులందరూ బిసిల రిజర్వేషన్ల సాధనకు ముఖ్యమంత్రితో చర్చలు జరపాలన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో బిసిలకు న్యాయం జరగాలంటే కులగనున్న ప్రక్రియ సక్రమంగా జరగాలి కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 139 పైగా కుల సంఘాలు కులగరన కోసం ఎదురుచూస్తున్నాయని. కుల గణన తేదీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో జక్క శ్రీనివాస్ యాదవ్, యార్లగడ్డ సందీప్, ఎల్ల బాబు, తోకల రవి, ఆకునూరు సుబ్బారావు, నాగేంద్ర, వీరన్న, 50పైగా బిసి కుల సంఘాలు, కుల సంఘాల ముఖ్య నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలోనే రాపూరును ఉంచాలి

రాపూరు (నెల్లూరు), డిసెంబరు 25 ప్రభాతవార్త: రాపూరు మండలాన్ని ఇప్పుడు వున్న విధంగానే నెల్లూరు జిల్లాలోనే కోనసాగించాలంటూ రాపూరు జాయింట్ యాక్షన్ కమిటీ గత వారం రోజులుగా చేస్తున్న దీక్షలు గురువారం నాడు తీవ్రతరం దాల్చాయి. రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కోనసాగించాలంటూ చేస్తున్న దీక్షలకు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిలు మద్దతు ప్రకటించారు. గురువారం రాపూరును నెలూరు జిల్లాలోనే కోనసాగించాలంటూ చేస్తున్న దీక్షలకు రాపూరులోని వర్తక, వ్యాపారులు, పలువురు ప్రవేటు వైద్యులు, ఆర్‌యంపీ వైద్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘాలు, ఏలక్ట్రిషియన్ వర్కర్స్ అసోషియేషన్, మోటర్ యూనియన్ అషోసియేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలైన యూటిఎఫ్, ఎపిటిఎఫ్ సంఘాలు, హామాలి వర్కర్స్, ఆటో డ్రైవర్‌ల యూనియన్ సభ్యులు, రిటైర్డ్ ఏంప్లాయిస్ యూనియన్‌లు వారి పూర్తి మద్దతు తెలుపుతూ తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు అంటూ నినాదాలు చేశారు.



## అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ఆటా లిటరరీ ఎక్స్‌లెన్స్ అవార్డు

అనంతపురం, డిసెంబరు 25 ప్రభాతవార్తబ్యూరో: సాహితీ సాంస్కృతిక రంగాలలో రెండు దశాబ్దాలుగా డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న విశేష కృషిని గుర్తించి అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) వారు ఆటా ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రకటించారు. హైదరాబాదులో జరుగుతున్న ఆటా వేడుకలు సందర్భంగా డిసెంబరు 27న రవీంద్ర భారతిలో జరగనున్న ముగింపు ఉత్సవసభలో అవార్డును హరినాథరెడ్డి అందుకోనున్నారు. డా అప్పిరెడ్డి హరినాథరెడ్డి రాయలసీమ ప్రాంతంలో వెలుగులోకి రాని అనేక సాహితీ సాంస్కృతిక అంశాలను, పత్రికలను వెలుగులోకి తెచ్చారు. సాధన పత్రికపై వీరు వెలువరించన పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కారం కూడా 2014లో అందుకున్నారు. సాహిత్య పరిశోధనతో పాటు నిరంతరం రాయల సామాజిక సమకాలిన విషయాలపై వందలాది వ్యాసాలు రాసారు. కేవలం సాహిత్య పరిశోధనలకే పరిమితం కాకుండా వేమన అధ్యయన అభివృద్ధి కేంద్రం, రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన ఫౌండేషన్ తదితర సంస్థలు స్థాపించి విస్తృతంగా సాహితీ కార్యక్రమాలు, రాయలసీమ సాంస్క ృతికోద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత దశాబ్దాకాలంగా రాయలసీమ మహాకవిసమ్మేళనాలు, సీమ సాహితీ పోటీలు, తెలుగు భాషా సాహిత్య కార్యక్రమాలు, ఉపన్యాసాలు, సదస్సులు, ప్రదర్శనలు నిర్వహిస్తూ కొత్తతరం సాహిత్యరంగంలోకి రావడానికి కృషి చేసారు. వేమన భావాజాలం విద్యార్థులలోకి తీసుకెళ్ళడానికి ప్రతి ఏడాది వంద విద్యాసంస్థలలో పద్యపోటీలు నిర్వహిస్తున్నారు. ఆటా ఆహ్వానంపై చికాగో, నాటా ఆహ్వానంపై డల్లాస్ వెళ్లి సాహితీసభలలో పాల్గొన్నారు. అక్కడ అనేక సంస్థల నుండి ఇదివరకే పురస్కారాలు కూడా అందుకున్నారు.



## కలువాయిని మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలి

కలువాయి (నెల్లూరు), డిసెంబరు 25 ప్రభాతవార్త: ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ పరిధిలోకి మార్చేందుకు ప్రభుత్వం నుండి విడుదలైన గెజెట్‌ను తెలుసుకొని వ్యతిరేకిస్తూ కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే, ఆత్మకూరు డివిజన్ పరిధిలోనే కొనసాగేలా ప్రభుత్వం నుండి సానుకూల మైన స్పందన రావాలని ఆన్ని వర్గాల ప్రజలు కలువాయి మండలంలో గత 25 రోజుల నుండి చేస్తున్న నిరసనలు, నిరాహారదీక్షలు రోజురోజుకి ఉధృతమౌతున్నాయి. స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్ష, గురువారానికి 17 వ రోజుకు చేరింది. అదే విధంగ గ్రామంలోని యువకులు పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహించి సేవ్ కలువాయి అంటు నినాదాలతో తిరుపతి మాకొద్దు నెల్లూరు జిల్లానే ముద్దు అంటు గ్రామంలో హోరెత్తించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మాప్రాంత వాసులకు న్యాయం చేయాలని నిరసన కారులు ఆవేదన వ్యక్త చేస్తున్నారు.

# నెల్లూరులో నడిరోడ్డుపై ఒకరి ఆత్మహత్యాయత్నం



నెల్లూరు క్రైమ్, డిసెంబరు 25 ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని కనకమహల్ సెంటర్ వద్ద గల ఓ షాపింగ్ మాల్ ఎదుట పట్టపగలు అందరూ చూస్తుండగా ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం వడ్డేశ్వరం గ్రామానికి చెందిన అమీర్‌వలి వృత్తిరీత్యా బేల్దారి మేస్త్రి. ఆయన బేల్దారి పనుల నిమిత్తం నెల్లూరుకు వచ్చారు. ఇక్కడ పని దొరకకపోవడంతో మానసిక ఆందోళనలో ఉదయం 10.30 గంటల సమయంలో నగరంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్ ముందు మెయిన్ రోడ్ ఒక చిన్న కత్తితో తన మెడ, కడుపు భాగాల్లో తానే కోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈ ఘటనపై 112 కాల్ అందగానే సంతపేట పోలీస్ స్టేషన్ సిఐ వైవి సోమయ్య తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, అమీర్ వలిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా లేదని వైద్యులు తెలిపారు. సంఘటన విషయం బాధితుని కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. నడిరోడ్డుపై పట్టపగలు జనసమ్మర్ధం ఉన్న ప్రాంతంలో వ్యక్తి కత్తితో తనకు తానే ఆత్మహత్యకు పాల్పడుతూ ఉండడాన్ని పాదచారులు, బైక్‌లపై వెళ్లేవారు గమనిస్తున్నప్పటికీ ఎవరు అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం విచారకరం.



# రాజంపేటలో గంజాయి ముఠా అరెస్ట్

రాజంపేట, డిసెంబరు 25 ప్రభాతవార్త: ఓ డాబా కేంద్రంగా గంజాయి విక్రయించే ముఠాను మల్లూరు పోలీసులు గుట్టురట్టు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి స్థానికంగానూ, లారీల డ్రైవర్ల ద్వారాను సరఫరా చేసేవారు. మన్నూరు సిఐ జే.ప్రసాద్ బాబు వివరాల మేరకు సమాచారం ఇలాఉంది. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా గంజాయి పై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. అందులో భాగంగా మన్నూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. గంజాయి తాగే వారిపై, విక్రయించే వారిపై నిఘా పెట్టారు.

రాజంపేట, పుల్లంపేట మండలాల్లో గంజాయి సరఫరా అవుతుందని తెలిసింది. బోయినపల్లిలో ఓచోట గుంపులు గుంపులుగా యువకులు ఉన్నారని సీఐకి సమాచారం అందింది. సిబ్బందితో కలిసి దాడి చేశారు. అక్కడ గంజాయి విక్రయించే వారు దొరికారు. 10 కేజీల గంజాయి దొరికింది. తిరుపతి జిల్లా వడమాల పేట కు సమీపంలో డాబాలో గంజాయి కేంద్రంగా సరఫరా అవుతుందని బయటపడింది. బీహార్ కు చెందిన రంజిత్ కుమార్ మహదేవ చౌదరి డాబాలో పనిచేస్తూ గంజాయి ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించి సరఫరా చేసేవారు. స్థానికంగానూ, డాబాకు వచ్చే డ్రైవర్లకు విక్రయించేవారు.

పోలీసుల దాడిలో వీరిద్దరితో పాటు వడమాల పేట మండలం లక్ష్మీ ్మపురం కు చెందిన రావెళ్ల కృష్ణమోహన్ ,రైల్వే కోడూరు మండలం సమతా నగర్ కు చెందిన మాడగడపాల దియా, పుల్లంపేట చెందిన దాసరి అరుణ్, దలవాయిపల్లి చెందిన కట్టే ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజంపేట మండలం ఇసుకపల్లి రోడ్‌లో లక్ష్మీ ్మపురంలో నివాసం ఉంటున్న పిడుగు అజయ్ లను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ఆరు సెల్‌ఫోన్‌లు, మూడువేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.

26-12PDg7exHMNWJQE.qxd:26-12PDg7exHMNWJQE.qxd 1/1/02 6:14 AM Page 1





భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న కాణిపాకం ఆలయం

## కాణిపాకంలో పెరిగిన భక్తుల రద్దీ

కాణిపాకం, డిసెంబరు 25 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిది వినాయక స్వామి అలయం గురువారం పోటెత్తిన భక్తుల రద్దీతో జనసంద్రంగా తయారైంది.సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు, వరుస సెలవు రోజుల్లో భక్తుల రద్దీ వుంటుంది.అయితే గత కొద్ది రోజులుగా శబరిమల ఆలయంలో దర్శనాలు ప్రారంభం కావడంతో అయ్యప్ప దర్శనం కోసం వెళ్ళిన భక్తులు మరో వైపు ఓంశక్తి మాలధారణ చేసిన భక్తులు కాణిపాకం ఆలయ దర్శనార్థం భారీగా తరలివచ్చారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు కాణిపాకం స్వామి దర్శనం కోసం పెద్దఎత్తున తరలివచ్చారు. సాధారణ భక్తులతో పాటు తిరుమల వెళ్ళే తీర్థజనం, అయ్యప్ప, ఓంశక్తి భక్తులు తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. భక్తులు వేకువజామున నుండి స్వామి దర్శనంకోసం క్యూలైన్లలో బారులు తీరి నిలబడడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ క్యూకాంప్లెక్స్, క్యూలైన్లు పూర్తిగా నిండిపోవడంతో ఆలయం వెలుపల భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం బారులు తీరి వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో గంటల తరబడి వేచివుండడం గమనార్హం. సర్వదర్శనం భక్తులు సమారు నాలుగు గంటలకు పైగా కూలైన్లలో స్వామివారి దర్శనం కోసం వేచివుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని జనసంద్రంగా మారింది. దీనితో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## దుర్గమ్మవారి సేవలో హైకోర్టు జడ్జి



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 25 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్ దంపతులు, వారి కుటుంబసభ్యులతో కలిసి గురువారం దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఇఓ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారిని దర్శించుకోటానికి గురువారం పెద్ద ఎత్తున భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఇఓ వికె శీనా నాయక్ సిసి కెమేరాల ద్వారా సమీక్షిస్తూ అధికారులకు, సిబ్బందికి ఆదేశాలిస్తూ భక్తులకు సులభంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు.

**ఆన్‌లైన్ లావాదేవీల్లో దుర్గమ్మవారి ఆలయం మొదటిస్థానం**

శ్రీ దుర్గమ్మవారి ఆలయం ఆన్‌లైన్ లావాదేవీల్లో మొదటిస్థానాన్ని పొందింది. గురువారం 4218 ఆన్‌లైన్ ద్వారా అందించి ఈ ఘనతను సాధించిందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.



## కంబోడియాలో విష్ణుమూర్తి విగ్రహం కూల్చివేత

ఫ్నోమ్‌ఫెన్, డిసెంబరు 25: థాయిలాండ్, కంబోడియా మధ్య సరిహద్దు వివాదం కొనసాగుతుండగానే మరో కొత్త వివాదం రగిలింది. తమ భూభాగంలోని విష్ణుమూర్తి విగ్రహాన్ని థాయిలాండ్ ధ్వంసం చేసిందని కంబోడియా తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ అంశం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. వివాదాస్పద అన్‌సెస్ ప్రాంతంలో ఉన్న విష్ణుమూర్తి విగ్రహాన్ని థాయిలాండ్ కూల్చివేసిందని కంబోడియా లోని ప్రీ విహార్ ప్రతినిధి లిమ్ చన్‌పన్హా ఆరోపించారు. 2014లో నిర్మించిన ఈ విగ్రహం కంబోడియా భూభాగంలోనే ఉందని, థాయిలాండ్ సరిహద్దుకు కేవలం 100 మీటర్ల దూరంలో సోమవారం ఈ ధ్వంసం జరిగిందని ఆయన వివరించారు. హిందువులు, బౌద్ధులు పూజించే పురాతన ఆలయాలు, విగ్రహాలను కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. విగ్రహాన్ని బుల్డోజర్ (బ్యాక్‌హో లోడర్)తో కూల్చివేస్తున్న దృశ్యాలున్న వీడియో ఒకటి వైరల్ అయింది. ఈ వీడియోను కృత్రిమ మేధస్సు (ఎఐ) తో ఎడిట్ చేయలేదని ఏఎఫ్‌పీ తన నివేదికలో పేర్కొంది. ఈ ఆరోపణలపై థాయిలాండ్ అధికారులు ఇంకా స్పందించలేదు. ఘటనపై భారత్ కూడా ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదని బ్యాంకాక్‌లోని భారత రాయబార కార్యాలయ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించడంపై సైనిక అధికారులు చర్చలు ప్రారంభించారు. గత 16 రోజులుగా జరిగిన భీకర ఘర్షణల్లో 86 మంది మరణించడంతో ఈ చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి

# ఆర్టికల్ 370 రద్దు గర్వకారణం

## ప్రేరణ స్థల్‌ను ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోడీ

లక్నో, డిసెంబరు 25: ఆర్టికల్ 370 గోడను కూల్చివేసే అవకాశం తమ ప్రభుత్వానికి లభించినందుకు బిజెపి గర్విస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా లక్నోలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రేరణ స్థల్‌ను ప్రారంభించిన అనంతరం మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. శ్యామ్ ప్రసాద్, దీన్‌దయాళ్, వాజ్‌పేయి విగ్రహాలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం సృష్టించిన సుపరిపాలన వారసత్వాన్ని ఇప్పుడు, కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో కొత్త శిఖరాలకు తీసుకువెళ్తున్నామని అన్నారు. దేశ మహనీయులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని విమర్శలు గుప్పించారు. "స్వాతంత్ర్యం తర్వాత జరిగిన మంచి పనులన్నీ ఒకే కుటుంబానికి ఆపాదించారు. అంతటా ఒకే కుటుంబానికి చెందిన విగ్రహాలను ఏర్పాటు చేశారు. దేశంలో ఇద్దరు దేశాధినేతల వ్యవస్థను శ్యామ్ ప్రసాద్ తిరస్కరించారు" అని ప్రధాని అన్నారు. ప్రభుత్వ పథకాలు వివక్ష లేకుండా పేదలందరికీ చేరేలా చూడటానికి తమ ప్రభుత్వం పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ స్ఫూర్తిని తన లక్ష్యంగా చేసుకుందని మోడీ వివరించారు. 2014కు ముందు సుమారు 25 కోట్ల మంది ప్రజలు సామాజిక భద్రతా పథకాల పరిధిలో ఉండేవారు, అయితే నేడు ఈ సంఖ్య 95 కోట్లకు పెరిగిందన్నారు. అటల్‌జీ హయాంలోనే గ్రామగ్రామాన రోడ్ల నిర్మాణానికి బీజం పడిందన్నారు. 2000 ఏడాది నుంచి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో 8 లక్షల కి.మీ మేర రోడ్ల నిర్మాణం జరిగాయని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలోనే దాదాపు 4 లక్షల కి.మీ మేర గ్రామాల్లో రోడ్ల నిర్మాణం జరిగిందని తెలిపారు. దేశంలో ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణం మరింత పుంజుకుందని, అటల్ జీ హయాంలోనే ఢిల్లీలో మెట్రో ప్రారంభమైందని చెప్పారు. ఉత్తరప్రదేశ్ డిఫెన్స్ కారిడార్ రక్షణ ఉత్పాదనలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందే రోజు ఎంతో దూరంలో లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత 12ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## వాజ్‌పేయికి ప్రధాని మోడీ నివాళి

న్యూఢిల్లీ, డిసెంబరు 25: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా వాజ్‌పేయి స్మృతివనం 'సదైవ్ అటల్' వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోడీతోపాటు పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు జెపి నడ్డా, నిర్మలా సీతారామన్, రాజీవ్ రంజన్ సింగ్, ఇతర మంత్రులు, ఎంపిలు, ఢిల్లీ సిఎం రేఖా గుప్తా, బిజెపి కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు వాజ్‌పేయికి నివాళి అర్పించారు. "వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఢిల్లీలోని ఆయన స్మారక చిహ్నం సదైవ్ అటల్‌ను సందర్శించి నివాళి అర్పించే అవకాశం లభించడం తన అదృష్టం. ప్రజాసేవకు, దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం దేశ ప్రజలను ఎల్లప్పుడూ ప్రేరేపిస్తూనే ఉంటుంది" అని ప్రధాని మోడీ అన్నారు. అలాగే సోషల్ మీడియా ఎక్స్‌లో "వాజ్‌పేయి తన జీవితాన్నంతా సుపరిపాలన, దేశ నిర్మాణానికి అంకితం చేశారు" అని ట్వీట్ చేశారు.

## క్రిస్మస్ ప్రార్థనల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ

న్యూఢిల్లీ, డిసెంబరు25:క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని దేశ ప్రజలకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ట్వీట్ చేశారు. అందరూ శాంతి, కరుణ, ఆశలతో జీవితాల్లో పురోగమించాలని ఆకాంక్షి ంచారు. ఆనందోత్సాహాలతో క్రిస్మస్ను జరుపుకోవాలన్నారు. యేసు క్రీస్తు బోధనలు సేవాభావాన్ని, సామాజిక సామరస్యాన్ని, సోదర భావాన్ని, పరస్పర గౌరవాన్ని బలోపేతం చేయడానికి దోహదపడతాయని ప్రధాని తెలిపారు. అలాగే గురువారం ఉదయం ఢిల్లీలోని ప్రఖ్యాత క్యాథడ్రల్ చర్చ్ ఆఫ్ రిడెంపక్షన్‌లో నిర్వహించిన క్రిస్మస్ ప్రార్థనల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ శ్రేయస్సు కోసం ఢిల్లీ బిషప్ పాల్ స్వరూప్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈవివరాలను తెలుపుతూ ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ ఒక ట్వీట్ చేశారు.



## ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతి

### సంసద్ ఖేల్ మహోత్సవ్ ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, డిసెంబరు 25: యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో 'సంసద్ ఖేల్ మహోత్సవ్' నిర్వహిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. సంసద్ ఖేల్ మహోత్సవాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతి 2014లోనే అంతమైందని, ఇప్పుడు కష్టపడేతత్వం, నైపుణ్యం ఉన్న పేద పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని అన్నారు. ఈ సంసద్ ఖేల్ మహోత్సవ్ ద్వారా వేలాది ప్రతిభావంతులైన క్రీడాకారులను దేశం గుర్తిస్తున్నదని ప్రధాని చెప్పారు. 2014కు ముందు క్రీడాకారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు ఉండేవని, ఆ విధానానికి ముగింపు పలికి దశాబ్దమైందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మెరుగయ్యాయని తెలిపారు. ప్రస్తుతం పేద పిల్లలు కూడా ప్రతిభ, కష్టపడే తత్వంతో క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు. 2014కు ముందు క్రీడల కోసం దేశ బడ్జెట్లో రూ.1200 కోట్లు కేటాయిస్తే.. ఆ తర్వాతి కాలంలో రూ.3 వేల కోట్ల కంటే ఎక్కువ కేటాయిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ప్రత్యేక పథకాల ద్వారా అథ్లెట్లకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు.

# సబ్సిడీ రుణాలేమయ్యాయి?

● ఇంటర్వ్యూలు నిర్వహించారు... లబ్ధిదారులను ఎంపిక చేశారు... చెక్‌లు ఇచ్చారు ● రుణాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బిసి లబ్ధిదారులు ● చిత్తూరు జిల్లాలో నేటికీ బిసిలకు రుణాలు మంజూరుకాని వైనం

చిత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు పేరిట మరోసారి వెనుకబడిన తరగతుల వారిని బకరాలను చేసింది. రాష్ట్రంలో గతంలో ఐదేళ్ళ పాటు అధికారంలో వున్న వైకాపా ప్రభుత్వం బిసీలను విస్మరించిందని, తాము అధికారంలోకి వస్తే బిసీలకు స్వర్ణయుగమేనని ఎన్నికల ముందు కల్లిబొల్లి మాటలు చెప్పి ఊదరగొట్టిన ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం తన అసలు రూపం మరోసారి బహిర్గతపరచింది. రాష్ట్రంలో గతంలో అధికారంలో వున్న వైకాపా ప్రభుత్వం బిసీలకు బిసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేసి బిసీలకు ఇతర సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బిసీ కార్పొరేషన్ ద్వారా బిసీలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని ప్రకటించి వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించి, రుణం కోసం దరఖాస్తు చేసుకున్న బిసీల దరఖాస్తులు వడపోసి ఇంటర్వ్యూలు నిర్వహించి, బ్యాంకర్లతో కలిసి లబ్దిదారుల జాబితాను సిద్ధం చేసి, జిల్లా స్థాయి బహిరంగ వేదికలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు లబ్దిదారులకు మెగా చెక్కును సైతం అందజేసి, ఆపై బ్యాంకులో రుణం మంజూరు సమయానికి బ్రేక్ వేసి కూటమి ప్రభుత్వం బిసీలను మరింత నమ్మకద్రోహానికి పాల్పడింది. బిసీ సబ్సిడీ రుణాల కోసం ఎంపికైన లబ్దిదారులు ఇటు అధికారులు, బ్యాంకుల చుట్టూ ఏడు నెలలుగా ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ వారికి ఇటు అధికారులు, అటు బ్యాంకర్లు ఎలాంటి సమాధానం చెప్పక పోవడంతో లబ్దిదారులు మరింత కృంగి కృశించిపోతున్నారు. సాధారణంగా సబ్సిడీ రుణాల మంజూరుకు సంబంధించి అధికారులు, బ్యాంకర్లు కలిసి లబ్దిదారులను ఎంపిక చేస్తారు. వారికి బ్యాంకులు సబ్సిడీ రుణం మంజూరు చేస్తాయి. ఆపై ప్రభుత్వం బ్యాంకులకు సబ్సిడీ మొత్తంను జమ చేస్తోంది. మరోవైపు లబ్దిదారులు బ్యాంకు నుండి తాను పొందిన రుణంకు సంబంధించి నెలవారీ కంతులు కట్టడం అనవాయితీ. అయితే ఈ సారి బ్యాంకులు బిసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల గ్రౌండింగ్‌కు మోకాలడ్డు తున్నాయి. ప్రభుత్వం తన మార్గదర్శకాల్లో బిసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల మంజూరుకు సంబంధించి బ్యాంకులకు అడ్వాన్స్ సబ్సిడీ జమ చేస్తామని, ఆపై లబ్దిదారుడికి సబ్సిడీ రుణంను బ్యాంకులు అందించాలని పేర్కొంది. ఈ మేరకు బ్యాంకర్లు ప్రభుత్వం నుండి అడ్వాన్స్‌డ్ సబ్సిడీ బ్యాంకులకు జమ అయితే ఆపై రుణం గ్రౌండింగ్‌ను పరిశీలిస్తామని పేర్కొంటుండటంతో జిల్లాలోని బ్యాంకులు ఇప్పటి వరకు ఒక్క బిసీ సబ్సిడీ రుణ యూనిట్‌ను గ్రౌండింగ్ చేయని పరిస్థితి ఎదుర్కొంటోంది. ఈ ఏడాది మార్చి నెలలో బిసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ మేరకు మార్చి నెలలోనే నగరం, పట్టణ ప్రాంతాల్లో అయితే మున్సిపల్ కార్యాలయాలు, మండలాల పరిధిలో ఎంపిడిఓ కార్యాలయాల్లో అధికారులు, బ్యాంకర్లు కలిసి దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేసింది. ఆపై జిల్లా కేంద్రం చిత్తూరులో ఏప్రిల్ 11వ తేదీ జరిగిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకుని జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు 535 మంది లబ్దిదారులందరికీ కలిపి రూ.11.58 కోట్ల మెగా చెక్కును పంపిణీ చేశారు. బిసీ సబ్సిడీ రుణాలకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మెగా చెక్కును అందజేయడంతో లబ్దిదారులు అప్పుడే సబ్సిడీ రుణం మంజూరు అయ్యిందని సంబరపడ్డారు. లబ్దిదారులకు మెగా చెక్కులు పంపిణీ చేయడంతో ఇక వారం రోజుల్లో బ్యాంకులు బిసీ సబ్సిడీ రుణాలను మంజూరు ప్రక్రియకు శ్రీకారం చుడుతుందని ఆశలు పెట్టుకున్నారు. బ్యాంకుల నుండి నెలల తరబడి బిసీ సబ్సిడీ రుణం మంజూరుకు సంబంధించి పిలుపు రాకపోవడంతో లబ్దిదారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయడం ప్రారంభించారు. బ్యాంకులు ప్రభుత్వం నుండి సబ్సిడీ రుణాలకు సంబం ధించి తమకు ఎలాంటి సమాచారం లేదని, ప్రభుత్వం నుండి ఎదైనా సమాచారం వస్తే అప్పుడు చూస్తామని చెప్పి పంపుతున్నారు. ఈ మేరకు లబ్దిదా రులు ఎంపిడిఓ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ప్పటికీ తమకు ఈ వ్యవహారంలో సంబంధం లేదని బిసీ కార్పొరేషన్ అధికారులను వెళ్ళి కలవాలని సమస్యను వారిపై నెట్టివేస్తున్నారు. అయితే ఈ విషయంపై బిసీ కార్పొరేషన్ అధికారులు స్పందించ డం లేదు. ప్రభుత్వం ఈ విషయంను పరిశీ లించి ఇప్పటికైనా బిసీ సబ్సిడీ రుణాల మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరుతున్నారు.



## శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లాలి

### పోప్ లియో క్రిస్మస్ సందేశం

**డెస్‌మొనిస్, డిసెంబరు 25:** ప్రపంచ ప్రజలంతా శాంతిసౌఖ్యాలతోసుభిక్షంగా కొనసాగాలని ప్రముఖ క్రైస్తవ మతపెద్ద పోప్ లియో ఆకాంక్షించారు. క్రిస్మస్ అంటేనే ఒక నమ్మకం, ధాతృత్వం, భవిష్యత్తు ఆశలకు వేదిక అని క్రీస్తుజన్మించిన రోజును ప్రపంచ ప్రజలంతా అత్యంత భక్తిప్రపత్తులతో కొనసాగుతారని ఆయన వ్యాఖ్యలు చేసారు. అంతర్జాతీయప్రస్తుత వ్యవహారాలు, దోరణుల జోలికి వెళ్లకుండా క్రైస్తవ మతగురువు కేవలంక్రిస్మస్ ప్రాశస్త్యాన్ని వివరించేందుకు మాత్రమే తన సందేశంలోప్రాధాన్యతనిచ్చారు. క్రిస్మస్ సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వర్షం వస్తుండటంతో సెయింట్ బాసిలికానుంచి ఇచ్చే సందేశానికి కొద్దిమంది మాత్రమే హాజరయ్యారు. దేశప్రజలకు ఆయన డిజిటల్‌ప్రత్యక్షప్రసారాలద్వారా సందేశం ఇచ్చారు. అత్యు న్నతస్థాయి చర్చిల ప్రముఖులు, దౌత్య వేత్తలు సుమారు ఆరువేలమందికిపైగా మతపరమైన నమ్మ కస్తులు ఈకార్య క్రమంలో పాల్గొ న్నారు. ఏసుక్రీస్తు జన్మదినం అయిన డిసెంబరు 25ను ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఆధ్యాత్మిక పండుగగా జరుపు కోవడంతోపాటు ఏసుక్రీస్తు బోధనలను స్మరించుకునేందుకు వేదిక అవుతుందని పోప్ అభిప్రాయపడ్డారు.




## సురక్షిత ప్రయాణానికి ఆంధ్రాటాక్సీ యాప్

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 25 ప్రభాతవార్త: సురక్షిత ప్రయాణానికి ఆంధ్రాటాక్సి యాప్ ఉపకరిస్తుందని జిల్లాకలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా భరోసా ఇచ్చారు. విజయవాడ కలెక్టరెట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం ఉదయం ఆంధ్రాటాక్సీ యాప్‌ను టాక్సీ, ఆటో డ్రైవర్‌లు, రవాణా, టూరిజం అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వేదికగా ఏర్పాటు చేసిన ఈఆంధ్రాటాక్సి యాప్ ద్వారా పర్యాటకులకు అందుబాటు ధరల్లో సుఖవంతమైన, సురక్షిత ప్రయాణం అందుబాటులో ఉంటుందన్నారు. ఈయాప్‌లో టూరిజం ప్యాకేజ్‌లు వివరాలు, రవాణాసేవలు, సమీపపోలీస్‌స్టేషన్‌కు అనుసంధానమైన ఎస్ఓఎస్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈయాప్‌తోపాటు, క్యూఆర్‌కోడ్, వాట్సప్, వెబ్‌సైట్ ద్వారా టాక్సీలు, ఆటోలను బుక్‌చేసుకోవచ్చని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఏ.శిల్ప, ఇన్‌చార్జ్ ఆర్టీఓ కె.వెంకటేశ్వరావు, విజయవాడ టాక్సీ ఓనర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యం.సాయిప్రసాద్, కోర్‌కమిటీ సభ్యులు వి.బాబూరావు, యం.ఆదిబాబు, పలవురు టాక్సీ, ఆటోడ్రైవర్‌లు పాల్గొన్నారు.



## జలాంతర్గాముల నుంచి ప్రయోగించే కె-క్షిపణి పరీక్షలు సక్సెస్

న్యూఢిల్లీ, డిసెంబరు 25: జలాంతర్గామి నుంచి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షలు చేసింది. అణ్వాయుధాలను మోసుకెళ్లగల కె-4 క్షిపణిని ప్రయోగించారు. ఈ క్షిపణిని అరిహాంత్‌శ్రేణి జలాం తర్గామినుంచి ప్రయోగించారు. గోప్యతకోసం ముందస్తుప్రకటనలు కూడా చేయకుండా నోటమ్ కూడా రద్దుచేసారు. ఈ ప్రాంతంలో చైనా నిఘా నౌకలు ఉన్నందున గోప్యతకు ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు. ఈ పరీక్ష భారత సముద్ర ఆధారిత అణుత్రయాన్ని మరింత బలోపేతంచేస్తుంది. దాడుల సామర్థ్యం కూడా మరింతగా నిర్ధారణచేస్తుంది. ఈ క్షిపణి శతృవు మొదటి దాడి తర్వాత ప్రతీకార చర్యకు కూడా పనిచేస్తుందని డిఆర్‌డిఒ ప్రకటించింది. ఈ కె-4 క్షిపణి అత్యంత ముఖ్యమైన లక్షణం స్వదేశీ కె సిరీస్ క్షిపణి కావడం. అరిహాంత్ శ్రేణి అణు జలాంతర్గాములకోసం ఈ క్షిపణిని రూపొందించారు. సుమారు 3500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను కూడా ఛేదిస్తుంది. పొడవు సుమారు 12 మీటర్లు, దాని వ్యాసం 1.3 మీటర్లు. ఈ క్షిపణి బరువు 17-20 టన్నులవరకూ ఉంటుంది. రెండు టన్నులవరకూ పేలోడ్ సామర్థ్యంతో ఉంటుంది. నీటి అడుగున ప్రయోగించగలిగే సామర్థ్యం 3డి టెక్నాలజీ, బాలిస్టిక్‌క్షిపణి రక్షణ వ్యవస్థలనుంచి తప్పించుకునే సామర్థ్యంతో ఈకె4 క్షిపణి ఉంటుందని అధికారులు తెలిపారు.

# హసీనా పార్టీ అవామీ లీగ్‌పై నిషేధం

**మరో హిందూ యువకుడిపై దాడి.. మృతి**

**హసీనా స్థానం నుంచి హిందూ నేత పోటీ**


ఢాకా, డిసెంబరు 25: నెల రోజుల్లో ఎన్నికలు జరగనున్న వేళ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్‌ప్రభుత్వంపై నిషేధం ప్రకటించింది. ప్రజాగ్రహానికి తలొగ్గి దేశం విడిచి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ పై నిషేధం నిర్ణయంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం అవామీ లీగ్‌పార్టీ కోల్పోయింది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత స్వదేశానికి తిరిగొచ్చిన వేళ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ ఎట్టకేలకు స్వదేశంలో అడుగుపెట్టారు. దాదాపు 17 ఏండ్ల తర్వాత ఇవాళ ఢాకా చేరుకున్నారు. రెహమాన్, అతని కుటుంబ సభ్యులకు ఢాకా విమానాశ్రయంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మద్దతుదారులు ఘనంగా స్వాగతం పలికారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రధాని రేసులో తారిక్ ముందు వరుసలో ఉన్నారు.

**మరో హిందూ యువకుడిపై దాడి, మృతి**

అల్లర్లతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్‌లో మరో హిందూ యువకుడిని కొట్టి చంపారు. దోపిడీలకు పాల్పడు తున్నట్లు దేశ పోలీసులు ఆరోపించారు. దేశంలోని రాజ్‌బరి జిల్లాలో పంగ్షా గ్రామస్తుడు 29 ఏళ్ల అమృత్ మండల్ అలియాస్‌సామ్రాట్‌క్రిమినల్ ముఠా నడుపు తున్నాడని, దోపిడీలకు పాల్పడుతున్నట్లు బంగ్లా పోలీసులు ఆరోపించారు. ముందురోజు రాత్రి 11 గంటలకు షాహిదుల్ ఇస్లాం ఇంటికి వెళ్లాని, కుటుంబం దొంగలని అరవడంతో స్థానికులు సామ్రాట్‌పై దాడిచేసారని, తీవ్రంగా గాయపడిన సామ్రాట్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు ప్రకటించారు. భారత్‌లో అజ్ఞాతంలో ఉన్న సామ్రాట్ ఇటీవలే గ్రామానికి వచ్చాడని పోలీసులు చెపుతున్నారు. దీనితో అల్లరిమూకల దాడుల్లో మృతిచెందిన వారి సంఖ్య మూడుకు పెరిగింది. మెమెన్‌సింగ్‌లోని భలూకాలో 27 ఏళ్ల హిందూ వస్త్రకార్మికుడు దీపు చంద్రదాస్‌ను కొట్టి చంపిన సంగతి తెలిసిందే.

**హసీనా స్థానంలో హిందూ నేత పోటీ**

ఇదిలా ఉంటే ఎన్నికలు జరగనున్న క్రమంలో మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రాతినిధ్యం వహించిన గోపాల్‌గంజ్-3 స్థానంనుంచి ఒక హిందూ నాయకుడు పోటీకి దిగుతున్నారు. న్యాయవాది అయిన గోవింద చంద్ర ప్రమాణిక్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. అక్కడమ ఐనార్టీలపై దాడులు జరుగుతున్న వేళ కీలక స్థానం నుంచి హిందూ వ్యక్తి



పోటీలోకి రావడం విశేషం. బంగ్లాదేశ్ జాతీయ హిందూ మెహజోతే కీలక సభ్యుడయిన ప్రామాణిక్ తాను సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తానని ప్రకటించారు. దేశంలో ప్రస్తుతం హిందూ జనాభా 10శాతం ఉందని, మతమార్పిడిలు, విదేశాలకు వలసలు పోతుండటంతో తగ్గిందని ప్రామాణిక్ చెపుతున్నారు. మైనార్టీలే లక్ష్యంగా జరుగుతున్న దాడులను ప్రతిఘటించి సుస్థిర శాంతిస్థాపన నెలకొల్పే లక్ష్యంతోనే తాను ఎన్నికల బరిలోకి వస్తున్నట్లు ప్రమానిక్‌తెలిపారు.

## ఐజిపిఎల్ టూర్..
# మిల్కా సింగ్‌కు టైటిల్



**న్యూఢిల్లీ:** భారత గోల్ఫ్ లెజెండ్ జీవ్ మిల్కా సింగ్ ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ ప్రారంభ సీజన్‌ను కలల ముగింపుగా టైటిల్‌ను అందించాడు. గురువారం జరిగిన ఈ టోర్నీలో జీవ్ యువ, అనుభవజ్ఞులైన స్టార్‌లను ఓడించి సీజన్ యొక్క చివరి ఈవెంట్ అయిన ఐజీపీఎల్ ఇన్విటేషనల్ శ్రీలంకను గెలుచుకున్నాడు. 2012 నుండి ఒక్క ప్రో ఈవెంట్ కూడా గెలవని జీవ్, ప్రారంభ సీజన్ చివరి ఈవెంట్‌లో తన యువ ప్రత్యర్థులకు రాయల్ కొలంబో గోల్ఫ్ కోర్స్ గ్రీన్స్ గురించి సరైన పాఠం నేర్పించాడు. రెండవ రోజు జీవ్ అద్భుతమైన ఆటకు 5-10 అడుగుల లోపలికి తన అప్రోచ్‌లను కొట్టే అవకాశం లభించింది. ఒక దశలో, అతను వరుసగా ఐదు బర్డీలు, ఆరవ, 14వ మధ్య తొమ్మిది హోల్స్ వ్యవధిలో ఏడు బర్డీలు చేశాడు. ఆర్యన్ రూప ఆనంద్ కంటే రెండు షాట్లు వెనుకబడిన జీవ్, ముగింపు 6అండర్ 65తో మొత్తం 15అండర్‌కు తిప్పికొట్టాడు. అతను ఆర్యన్‌ను ఒక షాట్‌తో ఓడించాడు. ప్లేఆఫ్‌కు అర్హత సాధించడానికి పార్-4 18వ స్థానంలో ఈగిల్ అవసరమైన ఆర్యన్ (68), కేవలం ఒక బర్డీని మాత్రమే చేయగలిగాడు మరియు 14అండర్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. జీవ్ చివరిసారిగా 2012 స్కాటిష్ ఓపెన్‌లో ప్రో విజయం సాధించాడు.

# నేడు శ్రీలంకతో మహిళల టి20
## ఐదు మ్యాచ్‌ల సిరీస్ కైవసం దిశగా టీమిండియా



**న్యూఢిల్లీ:** మహిళల టీ20లో భాగంగా శ్రీలంకపై సిరీస్ విజయం సాధించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఈ నెల 26న తిరువనంతపురం వేదికగా మూడో టీ20 మ్యాచ్ జరగనున్న దృష్ట్యా ఇప్పటికే టీమిండియా ప్లేయర్లు అక్కడకు చేరుకున్నారు. విశాఖపట్నంలో జరిగిన మొదటి, రెండవ టీ20 లలో భారత్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అద్భుతంగా ఉంది. వరుసగా ఎనిమిది వికెట్ల మరియు ఏడు వికెట్ల తేడాతో సమగ్ర విజయాలను నమోదు చేయడంతో శ్రీలంకపై ఆధిపత్యాన్ని సంపాదించింది. రెండు మ్యాచ్‌లలో వేర్వేరు ఆటగాళ్లు రాణించడంతో భారత్ అద్భుతమైన బ్యాటింగ్ లైనప్‌ను కలిగి ఉంది. కొత్తగా నియమితులైన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ తొలి టీ20లో రాణించగా, ఓపెనర్ షఫాలి వర్మ రెండో టీ20లో ఆ పనిని పూర్తి చేసింది. బౌలింగ్ విభాగం కూడా అంతే పదునుగా ఉంది. స్పిన్నర్లు శ్రీలంకను రెండు మ్యాచ్‌ల్లో 6 వికెట్లకు 121 మరియు 9 వికెట్లకు 128 పరుగులకే పరిమితం చేయడం ద్వారా షాట్‌లు ఇచ్చారు. యువ ఆటగాళ్లు ఎన్ శ్రీ చరణి, వైష్ణవి శర్మ, క్రాంతి గౌడ్ నియంత్రణతో బౌలింగ్ చేస్తూ, పనిభారాన్ని సమర్థవంతంగా పంచుకున్నారు. అనుభవజ్ఞురాలైన ఆల్ రౌండర్ దీప్తి శర్మ స్వల్ప జ్వరంతో రెండో టీ20కి దూరమవగా, స్నేహ్ రాణా నాలుగు ఓవర్లలో 11 పరుగులకు 1 వికెట్ మాత్రమే ఇచ్చి పొదుపుగా బౌలింగ్ చేయడంతో భారత బౌలింగ్ లోతు బయటపడింది. తొలి మ్యాచ్‌లో భారత్ ఐదు క్యాచ్‌లు కోల్పోయినా, రెండో మ్యాచ్‌లో మూడు రనౌట్‌లతో గణనీయమైన మెరుగుదలను చూపించింది. మరోవైపు వరుసగా భారీ పరాజయాలతో సతమతమవుతున్న శ్రీలంక వేదిక మార్పుతో తమ అదృష్టంలో మార్పు వస్తుందని ఆశిస్తోంది. బ్యాటింగ్ వైఫల్యాలు శ్రీలంకను ప్రత్యేకంగా నిరాశపరుస్తాయి. రెండు మ్యాచ్‌ల్లోనూ ముందుగా బ్యాటింగ్ చేయమని అడిగినా, శ్రీలంక స్కోరును నమోదు చేయడంలో విఫలమైంది. ప్రారంభంలో కొంత ఆశాజనకంగా కనిపించినా ఇన్నింగ్స్ చివరి భాగంలో వికెట్లు పడిపోవడంతో వేగం కోల్పోయింది.

# టీమిండియాకు చేదు జ్ఞాపకాలు




రోహిత్, కోహ్లీ గుడ్ బై
పాక్ చేతిలో ఘోర ఓటమి
ఐపిఎల్ విజయోత్సవంలో విషాదం

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది భారత క్రికెట్‌కు బాగా కలిసొచ్చింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయంతో మొదలైన భారత క్రికెట్ విజయాల జోరు సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ వరకు కొనసాగింది. భారత మహిళా క్రికెటర్లు కూడా ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ తొలి వన్డే ప్రపంచకప్‌ను ముద్దాడారు. ఈ మరుపురాని విజయాల మధ్య నో బాల్స్ వంటి చేదు జ్ఞాపకాలు కూడా ఉన్నాయి. వీటిలో టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అనూహ్యంగా టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో అభిమానులు షాక్‌కు గురయ్యారు. సరిగ్గా ఇంగ్లండ్ పర్యటనకు ముందే వారం రోజుల వ్యవధిలోనే ఈ ఇద్దరు దిగ్గజాలు సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పారు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తీసుకున్నా తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ ఫార్మాట్‌లో కోహ్లీ కొనసాగుతాడని అంతా అనుకున్నారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ రోహిత్ శర్మను అనుసరిస్తూనే కోహ్లీ రెడ్ బాల్ క్రికెట్‌కు అల్విదా ప్రకటించాడు. ఇక వైట్‌బాల్ ఫార్మాట్‌లో దుమ్మురేపుతున్న టీమిండియా టెస్ట్ క్రికెట్‌లో మాత్రం తడబడుతుంది, గతేడాది న్యూజిలాండ్ చేతిలో సొంతగడ్డపై 3 టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన భారత్, ఈ ఏడాది ఆ పేలవ ప్రదర్శనను పునరావృతం చేసింది. సొంతగడ్డపై సౌతాఫ్రికా చేతిలో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో వైట్‌వాష్ అయ్యింది. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 30 పరుగులతో ఓడిన భారత్ గౌహతి వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో 408 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ పరాజయం భారత డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలపై ప్రభావం చూపనుంది. అలాగే అండర్ 19 ఆసియా కప్ ఫైనల్లో భారత్‌కు ఘోర పరాజయం ఎదురైంది. ఈ నెల 21 పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో భారత్ 191 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత అండర్ 19 జట్టు ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరింది.

కానీ తుదిపోరులో చేతులెత్తేసింది. కాగా 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదిం చుతూ ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజేతగా నిలిచింది.దాంతో ఈ విజయాన్ని అభిమానులు ఘనంగా సెలెబ్రేట్ చేసుకున్నారు. కానీఆర్‌సీబీ ఫ్రాంచైజీ నిర్వహించిన విజయోత్స వేడుక విషాదంగా ముగిసింది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది అభిమానులు మృతి చెందారు. భారత క్రికెట్ చరిత్రలోనే ఈ ఘటన విషాదంగా ముగిసింది.



ఆట

## ఫుట్‌బాల్ ఛాంపియన్స్ లీగ్‌లో ..
# ఓటమితో ముగిసిన గోవా

**న్యూఢిల్లీ:** ఇస్టిక్లో చేతిలో ఓటమితో నీది గోవా ఫుట్‌బాల్ క్లబ్ ఛాంపియన్స్ లీగ్ ప్రచారాన్ని ముగించింది. తజికిస్తాన్‌కు చెందిన ఎఫ్‌సి ఇస్టిక్‌లోల్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుసగా ఆరో ఓటమితో ఛాంపియన్స్ లీగ్ 2లో 16వ రౌండ్‌కు ఇప్పటికే పోటీలో లేనప్పటికీ, గోవా ఎఫ్‌సి తమ ప్రచారాన్ని ముగించింది. ఫుట్‌బాల్‌లో ఎఫ్‌సి గోవా 2025-26 ఎఎఫ్‌సి ఛాంపియన్స్ లీగ్ టూలో తన ప్రచారాన్ని గ్రూప్ డి మ్యాచ్‌లో 2-1 తేడాతో ఇస్టిక్‌లోల్‌తో జరిగిన టోర్నమెంట్‌లో ఘోర పరాజయం చెందింది. ఆట తొలి అర్ధభాగంలో దెజాన్ డ్రాజిక్ గోల్ చేయడంతో నీది గోవా తమ చివరి లీగ్ ఆటకు మంచి ఆరంభాన్ని ఇచ్చింది, కానీ 53వ నిమిషంలో పాల్ కొమోలాఫ్ ఈక్వలైజర్‌తో 2వ అర్ధభాగంలో ఇస్టిక్‌లోల్ గోల్ చేశాడు, ఆ తర్వాత అమిర్‌బెక్ జురాబోవ్ పెనాల్టీ ద్వారా మరో గోల్ చేశాడు. సోడిక్‌జోన్ కుర్బోనోవ్‌కు రెడ్ కార్డ్ ఇచ్చినప్పటికీ రెండవ భాగంలో నాటకీయ మలుపు తిరిగి, ఒక గోల్ ఆధిక్యంతో మ్యాచ్‌ను గెలుచుకోగలిగారు. ఫలితంగా లీగ్‌లో తొలిసారిగా ఆడిన ఎఫ్‌సి గోవా ఆరు మ్యాచ్‌లలో సున్నా పాయింట్లతో గ్రూప్‌లో అట్టడుగున నిలిచింది. ఇంకా పాయింట్ నమోదు చేయని హోమ్ జట్టు ఎనిమిదో నిమిషంలో ఆధిక్యంలోకి వెళ్లింది. దెజాన్ డ్రాజిక్ బాక్స్ లోపల స్థలం కనుగొని, కుడి ఎగువ మూలలో కర్లింగ్ ప్రయత్నంతో అద్భుతంగా ముగించాడు. తజికిస్తాన్ జట్టు తరువాత ఆధిక్యంలోకి వెళ్లి మ్యాచ్‌ను అనుకూలంగా ముగించింది.

## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో..
# భారత్ ప్లేయర్ల అద్భుత విజయాలు

**న్యూఢిల్లీ:** సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో అనుభవజ్ఞులైన శ్రుతి ముందాడ, పరుల్ చౌదరి మరియు రైజింగ్ స్టార్ తన్వి పాత్రి ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థులను ఓడించి మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకు న్నారు. శ్రుతి 21-14, 21-9 తేడాతో ఏడో సీడ్ జియా రావత్‌ను ఓడించగా, పారుల్ 18-21, 21-18, 21-12 తేడాతో 9వ సీడ్‌ను ఓడించి తదుపరి రౌండ్‌కు చేరుకుంది. తన్వి పాత్రి కూడా ఎనిమిదో సీడ్ ఇషారాణి బారువా ప్రచా రాన్ని 22-20, 21-19 తేడాతో ముగించింది. టాప్ సీడ్ ఉన్నతి హుడా, రెం డవ సీడ్ అనుపమ ఉపాధ్యాయ, మూడవ సీడ్ అన్మోల్ ఖర్బ్ మరియు ప్రపంచ జూనియర్ రజత పతక విజేత తన్వి శర్మ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకున్నారు. మహిళల టాప్ సీడ్ ఉన్నతి హుడా, ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో రజత పతక విజేతలు తన్వి శర్మ, అనుభవజ్ఞురాలు ఆకర్షి కశ్యప్, జూనియర్ రౌనక్ చౌహాన్ అద్భుతమైన విజయాలు నమోదు చేశారు. తొలి రౌండ్‌లో బై పొందిన ఉన్నతి, వైల్డ్‌కార్డ్ ఎంట్రెంట్ ఆకాంక్ష



మట్టేను 21-8, 21-18 తేడాతో ఓడించగా, తన్వి తన ప్రచారాన్ని ఆసియా అండర్ 15 బాలికల సింగిల్స్ స్వర్ణ పతక విజేత షైనా మణిముత్తుపై 21-10, 21-14 తేడాతో ఓడించింది. ఆసియా అండర్ 17 ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత లక్ష్య రాజేష్‌ను 21-7, 21-9 తేడాతో ఓడించిన సీనియర్ కాశ్యప్ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకున్నాడు. ఇక అష్మిత చలిహా 21-7, 21-11 తేడాతో కావ్య మార్వానియాపై విజయం సాధించింది. అలాగే 16వ సీడ్ పూర్వా బార్వే రౌండ్ ఆఫ్ 64లో ఎం మేఘనా రెడ్డి చేతిలో 21-19, 17-21, 18-21 తేడాతో ఓడిపోయింది.

# రూ.80వేల కోట్ల డీల్స్ పూర్తిచేసిన 'అదానీ'




**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** అమెరికా షార్ట్‌సెల్లింగ్ కంపెనీ నివేదికలతో భారీస్థాయిలో ఒడిదొడుకులు చవిచూసినప్పటికీ అదాని గ్రూప్ మొత్తం రూ.80వేల కోట్ల విలువైన కొనుగోళ్లు చేసింది. మొత్తం 33 సంస్థల్లో వాటాలు తీసుకోవడం లేదా మొత్తం స్వాధీనంచేసుకోవడం వంటివి నిర్వహించడం కంపెనీ విశ్వసనీయతకు నిదర్శనమని అదాని చెపుతోంది. కంపెనీ కీలక రంగాలపై దృష్టిసారించింది. పోర్టులపరంగా రూ28,145 కోట్లవిలువైన కొనుగోళ్లు జరిపింది. అలాగే సిమెంట్ రంగంలో రూ.24,710 కోట్లు, విద్యుత్‌రంగంలో రూ.12,251 కోట్లు కొనుగోళ్లు లేదా విలీనాలు, సేకరణలు వంటివిచేసింది. కొత్త వాణిజ్య సంస్థల్లోనూ రూ.3927 కోట్ల విలువైన కొనుగోళ్లుజరిపింది. ఇక విద్యుత్‌పరంగా ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ పరంగా రూ.2544 కోట్లు మేర డీల్స్ పూర్తిచేసినట్లు వెల్లడించింది. జేపీ గ్రూప్ దివాలా ప్రక్రియలో కొనుగోలుచేసిన సంస్థగా ఈ రూ.13,500 కోట్లను వీటిలోచూపలేదు. ఈ లావాదేవీ ఇంకా పూర్తి కావాల్సి ఉన్నందున ఈ రూ.80వేల కోట్లలో కలపలేదు. ఈకొనుగోళ్లతో అదానిగ్రూప్ ఇన్వెస్టర్లలో మరింత నమ్మకాన్ని పెంచుకోగలిగింది. అమెరికా కేంద్రంగా ఉన్న షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలతో కంపెనీలో అవకతవకలు భారీగా కొనసాగాయని, స్టాక్ విలువల్లో అవకతవకలకు పాల్పడిందని, 2023లో ఆరోపణలు చేసింది. దీనితో ఆదాని షేర్లు ఒక్కసారిగా కుదుపునకు లోనయ్యాయి. ఆ తర్వాతనుంచి కూడా అదాని వ్యూహాత్మకంగా వ్యవహరించి తన గ్రూప్‌సంస్థలపై ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచే కార్యాచరణను పెంచింది. ఇందులో భాగంగానే మెర్జర్స్, అక్విజిషన్స్ పై దృష్టిపెట్టింది.

# మార్కెట్లకు క్రిస్మస్ హాలిడే
## కొత్త యేడాది సెలవులు ప్రకటించిన ఎక్ఛేంజిలు




**ముంబయి, డిసెంబరు 25:** క్రిస్మస్‌సందర్భంగా దేశీయ బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలకే కాకుండా పలు అంతర్జాతీయ మార్కెట్లు కూడా గురువారం మూతపడ్డాయి. అలాగే అనేక సంస్థాగత ఇన్వెస్టర్ల సంస్థలు కూడా తమ వార్షిక ముగింపుకోసం లెక్కలు సరిచూసుకుంటున్నాయి. ఎఫ్‌ఐఐలుకూడా సంవత్సరాంతపు సెలవులను పంచుకుంటున్నాయి. దేశీయంగా బాంబే స్టాక్ ఎక్ఛేంజి, నేషనల్ స్టాక్‌ఎక్ఛేంజిలు క్రిస్మస్ సందర్భంగా మూతపడ్డాయి. అయితే జపాన్ నిక్కీ, చైనా షాంఘై కాంపోజిట్‌లు మాత్రం గురువారం ట్రేడింగ్ నిర్వహించాయి. నిక్కీ సూచీ 0.19శాతం పెరిగింది. షాంఘై కాంపోజిట్ 0.095శాతం పెరిగిందని తేలింది. దక్షిణ కొరియా కోస్పి, ఆస్ట్రేలియా ఎఎస్‌ఎక్స్ 200, హాంకాంగ్ హ్యాంగ్‌సెంగ్‌లు ట్రేడింగ్ నిర్వహించలేదు. క్రిస్మస్ సెలవులు ప్రకటించాయి. ఇక డౌజోన్స్, నాస్‌డాక్, వాల్ స్ట్రీట్ ఇతర మార్కెట్లు, న్యూయార్క్ ఎస్టాక్ ఎక్ఛేంజిలు క్రిస్మస్ సందర్భంగా ముందురోజే మూతప డ్డాయి. ఇక వచ్చేయేడాది తొలి సెలువు రిపబ్లిక్‌డేకు ఉంటుంది. అంటే జనవరి 26వ తేదీ సెలవుతో ప్రారంభం అవుతుంది. జనవరి ఒకటో తేదీ మాత్రం మార్కెట్లు యధావిధిగా పనిచేస్తాయి. మార్చి3వ తేదీ హోలి, అదేనెల 26వ తేదీ శ్రీరామనవమి, మార్చి 31వ తేదీ శ్రీమహావీర్ జయంతి, ఏప్రిల్3న గుడ్‌ఫ్రైడే, అదేనెల 14న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, మే ఒకటో తేదీ మేడే, మహారాష్ట్రడే, మే 28వ తేదీ బక్రీద్, జూన్ 26వ తేదీ మొహర్రం, సెప్టెంబరు 4వ తేదీ గణేశ్ చతుర్థి, అక్టోబరు 2న గాంధీ జయంతి, నవంబరు 10వ తేదీ దీవాలి బలిప్రతిపాద, నవంబరు 24 ప్రకాష్ గురుపూ రబ్, డిసెంబరు 25న క్రిస్మస్‌ల సందర్భంగా వచ్చే ఏడాది సెలవులుంటాయి.




## నవీముంబయి ఎయిర్‌పోర్టునుంచి
# ఎయిరిండియా సర్వీసులు

**నవీముంబయి, డిసెంబరు 25:** నవీ ముంబైలో కొత్తగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయం క్రిస్మస్ పర్వదినం రోజున ప్రారంభమైంది. ఈ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలు ప్రారంభించిన తొలి సంస్థల్లో ఒకటిగా నిలిచిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బెంగళూరు, ఢిల్లీ నగరాలకు నేరుగా విమాన సర్వీసులను మొదలుపెట్టింది. నవీ ముంబై విమానాశ్రయం నుంచి ఎగిరిన తొలి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం బెంగళూరుకు చేరుకుంది. ఢిల్లీకి వెళ్లే విమానం మధ్యాహ్నం 2:05 గంటలకు నవీ ముంబై నుంచి బయలుదేరి, సాయంత్రం 4:20 గంటలకు దేశ రాజధానికి చేరుకుంటుందని సంస్థ ఒక తెలిపింది. ఈ సందర్భంగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలోక్ సింగ్ మాట్లాడుతూ నవీ ముంబై నుంచి విమానసేవలు ప్రారంభించడం ఒకమైలురాయి. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌కు కనెక్టివిటీని పెంచడంలో మేం భాగస్వాములం కావడం సంతోషంగా ఉంది. భవిష్యత్తులో తమ కార్యకలాపా లను మరింత విస్తరిస్తామని ఆయనతెలిపారు.తొలి నెలలో ఈ విమానాశ్రయం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు (12 గంటలు) మాత్రమే పనిచేస్తుంది. ఈ సమయంలో రోజుకు 23 విమానాలు రాకపోకలు సాగిస్తాయి.ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, 2026 ఫిబ్రవరి నుంచి విమానాశ్రయాన్ని 24 గంటల పాటు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నారు. అదానీ ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు చెందిన ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (74 శాతం వాటా), మహారాష్ట్ర ప్రభుత్వ సిడ్కో (26 శాతం వాటా) పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు.

# రెండేళ్లలో ఐపిఒలతో రూ.3.8 లక్షలకోట్లు సమీకరణ
## చరిత్రాత్మక గరిష్టాలను తాకిన ఐపిఒ ఇష్యూలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** భారత ఐపిఒ మార్కెట్ చరిత్రాత్మక గరిష్టాలను నమోదుచేసింది. గడచిన రెండేళ్లలో రికార్డుస్థాయిలో అంటే 701 ఐపిఒలతో 3.8 లక్షలకోట్లు సమీకరణలు జరిగాయి. ఇన్వెస్టర్లలో భారత్ ఆర్థికవృద్ధిపై విశ్వాసం పెరగడం, ఎన్‌బిఎఫ్‌సిలు, క్యాపిటల్‌గూడ్స్, టెక్నాలజీ రంగాల్లో ఇన్వెస్టర్ల భాగస్వామ్యం భారీగా ఉండటంతో గణనీయంగా ఐపిఒలు వచ్చాయి. చిన్నస్థాయి కంపెనీలు మెయిన్‌బోర్డు కంపెనీలతో పాటు ఎస్‌ఎంఇ కంపెనీలుకూడా భారీగానే ఐపిఒలకు వచ్చాయి. 2024-25లో రూ.3.8 లక్షలకోట్లు నిధులు సమీకరించాయి. అంతకుముందు 2019 నుంచి 2023 వరకూ చూస్తే 3.2 లక్షలకోట్లు సమీకరిస్తే ఒక్క ఏడాదిలోనే 3.8 లక్షలకోట్లు సమీకరించింది. ఇప్పటికే 2025లో 365 ఐపిఒలు 1.95 లక్షల కోట్లు సమీకరించాయి. గత ఏడాది రూ.1.90 లక్షలకోట్లను అధిగమించాయి. ఇక మెయిన్‌బోర్డు ఆఫరింగ్స్‌మొత్తం నిధుల్లో 94శాతం వాటాతో ఉన్నాయి. భారీస్థాయిలో ఐపిఒలు జారీకి పటిష్టమైన డిమాండ్ కనిపించింది. 2024లో ఆటోమొబైల్, టెలికామ్‌లనుంచి ఎన్‌బిఎఫ్‌సిలు, క్యాపిటల్‌గూడ్స్, టెక్నాలజీ, హెల్త్‌కేర్, కన్స్యూమర్ డ్యూరబుల్స్‌రంగాలకు కూడా ఇన్వెస్టర్లు మారారు. ఇక చిన్నస్థాయి సంస్థలు 20 ఏళ్లలోపు స్థాపించిన సంస్థలు, స్మాల్‌క్యాప్ సంస్థలు కూడా ఎక్కువ నిధులు సమీకరించాయి. ఇక ఎస్‌ఎంఇ విభాగంలో లిస్టింగ్స్ ఈ ఏడాది భారీగా పెరిగాయి. భారత్ ఈక్విటీలపై దేశీయంగాను, విదేశీ ఇన్వెస్టర్లలోను నమ్మకం పెరిగింది. మ్యూచువల్ ఫండ్స్, రిటైల్ రంగాల్లో భారీగా దేశీయ ఇన్వెస్టర్‌బేస్ పెరిగింది. అంతేకాకుండా స్థానిక యూనిట్ల లిస్టింగ్ వైపు భారీ బహుళజాతి సంస్థలు కూడా దృష్టిసారించాయి. ప్రైమరీ మార్కెట్లలో ట్రేడింగ్ పైనా, కంపెనీల ఆర్థికపరిపుష్టి పైనా, ప్రభుత్వ విధానాలుపైనా ఇన్వెస్టర్లలో నమ్మకం పెరుగుతున్నందువల్లనే భారీ మొత్తంలో నిధుల సమీకరణ సాధ్యం అయిందని ఫండ్స్‌సంస్థలు, రేటింగ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. 2025లో అయితే ఎన్‌బిఎఫ్‌సిలు అతిపెద్ద సంఖ్యలో ఐపిఒల్లో నిలిచాయి. అంతకుముందు ఏడాది అయితే ఆటోమొబైల్స్, టెలికామ్, రిటైల్, ఈకామర్స్ రంగాలే ఐపిఒల్లో గుత్తాధిపత్యంగా నిలిచాయి. ప్రైవేటు బ్యాంకింగ్, యుటిలిటీ సంస్థలు, టెలికాం వంటివి ఈ ఏడాది ఇప్పటివరకూ ఒక్క ఐపిఒకూడా రాలేదు.




# తారోఫార్మా యాంటీ ఫంగల్ షాంపూ యూనిట్లు రీకాల్

**న్యూఢిల్లీ,డిసెంబరు 25:** సన్‌ఫార్మా అమెరికా సంస్థ తారో ఫార్మా ఇండస్ట్రీస్ యాంటి ఫంగల్ షాంపూ 17 వేల యూనిట్లను రీకాల్ చేసింది. ఉత్పత్తిలో సమస్యలు ఎదురుకావడంతో యుఎస్ ఎఫ్‌డిఎ వీటిపై ఆంక్షలు ప్రకటిం చడంతో కంపెనీ వాటిని రీకాల్‌చేసింది. సిక్లోపిరాక్స్ షాంపూను యాంటీ ఫంగల్ షాంపూగా వినియోగిస్తారు. ఈ షాంపూ వినియోగంతో చర్మంపై దురదలు, తలలో దురద, చర్మం మరింతగా పొడిబారిపోవడం వంటి సమస్యలు వచ్చాయన్న ఫిర్యాదులు అందాయి. దీనితో 17,664 యూనిట్లను కంపెనీ రీకాల్‌చేసింది. క్లాస్‌టూ రీకాల్ అంటే నిబంధనలకు అనుగుణంగా లేదని భావిస్తారు. తారో ఫార్మా సన్‌ఫార్మాకు అనుబంధంగా పనిచేస్తోంది. ఇజ్రాయెల్ కేంద్రంగా ఉన్న కంపెనీని సన్‌ఫార్మా 347.73 మిలియన్ డాలర్లకు గత ఏడాదే కొనుగోలుచేసింది. సన్‌ఫార్మాకు తారోలో 2010నుంచి మెజార్టీ వాటా ఉంది. డెర్మటాలజీపైనే ఎక్కువ దృష్టిపెట్టిన తారో ఈ యాంటి ఫంగల్ షాంపూకు మంచి మార్కెట్ కూడా ఉంది. కౌంటర్‌లలో విక్రయించే డెర్మటాలజీ ఉత్పత్తులు అనేకం తారో తయారుచేస్తోంది. భారత్ ఫార్మా రంగంలోనే అతిపెద్ద కంపెనీగా సన్‌ఫార్మా ఉంది. కంపెనీ నికరలాభం వార్షికపద్ధతిలో 2.56శాతం వృద్ధి నమోదు చేసి 3118 కోట్లుగా ప్రకటించింది. అయితే అమెరికాలో ఫార్ములేషన్ విక్రయాలు మాత్రం 4.1శాతం క్షీణించి 496 మిలియన్ డాలర్లకు చేరాయి.

## ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు
# సిఐఐ 4సూత్రాలు!

**న్యూఢిల్లీ,డిసెంబరు 25:** భారత్‌స్థూల ఆర్థికవ్యవస్థ మరింత పటిష్టతకోసం భారత పారిశ్రామిక సంఘాల సమాఖ్య (సిఐఐ)నాలుగు కీలకసూచనలు చేసింది. రుణ సుస్థిరత తోపాటు ఆర్థికపారదర్శకత, రాబడులసమీకరణ, వ్యయసామర్థ్యం క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుందని, దీర్ఘకాలిక ఆర్థిక పరిపుష్టివైపు ప్రణాళికలు వేయాలని సూచించింది. జిడిపిపన్నుల నిష్పత్తిని మరింతగా పెంచుకోవాల్సి ఉంటుందని, ఆరోగ్యం, విద్యరంగాల్లో ప్రభుత్వ వ్యయం మరింత సమర్థవంతంగా ఉండాలని సూచించింది. 2031 నాటికి జిడిపిలో 50శాతానికి రుణభారం పెరిగే ప్రమాదం ఉంది. 2027నాటికి ఆర్థికలోటు, రుణభారంస్థాయి వంటివి కొంత ఆందోళనకరమేనని అయితే రాష్ట్రాల ఆర్థిక క్రమశిక్షణ, పట్టణ స్థానిక సంస్థలు కొంతమేర ఆర్థికంగా పటిష్టం కావాల్సిన అవసరంఉంటుందని సూచించింది. మధ్యంతర ఆర్థిక నిర్మాణ క్రమాన్ని పునరుద్ధరించాలని, మూడునుంచి ఐదేళ్లకాలానికి రాబడులు, వ్యయంపైనా, రుణాలపైనా ఈ మధ్యంతర ఆర్థిక పరిపుష్టిని పెంచుకో వాలనిసూచించింది. ప్రస్తుతం జిడిపితో పన్నుల నిష్పత్తి తక్కువగా ఉందని రానున్న కాలంలో ఇతర వర్థమాన దేశాలతో పోల్చి పెంచుకోవాలిసన అవసరం ఉందని సిఐఐ వెల్లడించింది. అలాగే విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ప్రభుత్వ వ్యయసామర్థ్యం పెరగాలిస ఉంటుందని కేంద్ర ప్రాయోజిత పథకాలను సమీక్షించుకుంటూ డిజిటల్ పర్యవేక్షణ పెరగాలని కోరింది. రాష్ట్రాల్లో కూడా ఆర్థికపరంగా సంస్కరణలు అవసరమని, క్రమశిక్షణ మరింతగా ఉండాలని సిఐఐ అభిప్రాయపడింది. విభిన్న రేటింగ్ ఏజెన్సీల రేటింగ్స్ తీసుకుని వాటిని కేంద్ర సహాయం కోసం వీటిని లింక్‌చేయాలని తెలిపింది. అంతేకాకుండా అర్బన్ ఫైనాన్స్‌కోసం నేషనల్ డిజిటల్ అర్బన్ ప్లాట్‌ఫామ్, ఫిస్కల్ హెల్త్ సూచీలను పట్టణ స్థానిక సంస్థలకోసం ఏర్పాటుచేయాలని ప్రభుత్వ వ్యయం పటిష్టంచేసి ప్రైవేటు పెట్టుబడులను మరింతగా ప్రోత్సహించాలని సిఐఐ అభిప్రాయపడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.





## భక్తులతో కిక్కిరిసిన 'కనకమ్మ' ఆలయం

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

ఉత్తరాంధ్ర ఇలవేల్పు, సిరులు తల్లి శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయం గురువారం భక్తులతో కిక్కిరిసిపోయింది. మార్గశిరమాసం అనంతరం వచ్చిన గురువారం.. అదికూడా సెలవుదినం కావడంతో అమ్మవారి దర్శనానికి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గురువారం తెల్లవారు జాము నుంచి రాత్రి వరకూ కూడా ఆలయం 10వ పేజిలో

# ట్రినిటీ లూథరన్ చర్చ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ అసెంబ్లీ స్పీకర్

### -చంద్రబాబు నాయకత్వంలో క్రైస్తవ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..



విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది ప్రేమ, క్షమ, త్యాగం, సేవ అనే విలువలను మన జీవితాల్లో నాటే మహా పర్వదినమని ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం నగరంలో సూర్యాబాగ్ ప్రాంతంలోని ట్రినిటీ లూథరన్ చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చ్ పెద్దలు, పాస్టర్లు స్పీకర్‌ను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు జననం రాజమహల్ లోనో, బంగారు భవనాల్లోనో జరగలేదని, సామాన్యుల మధ్య పశువుల పాకలో ఆయన జన్మించడం ద్వారా అహంకారం కంటే ఖివినయంఖి గొప్పదని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల అభివృద్ధికి, చర్చిల నిర్మాణానికి, పండుగ కానుకలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పీకర్ హామీ ఇచ్చారు. ఈ క్రిస్మస్, రాబోయే నూతన సంవత్సరం ప్రతి ఇంటా కొత్త వెలుగులు నింపాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాక్యం అందించడానికి వచ్చిన డాక్టర్ ఎస్.జేసు రత్నకుమార్, చర్చ్ పాస్టర్లు, కన్వీనర్ సుష్‌బాబు, కోకన్వీనర్ వి.ఎన్.మూర్తి, అడ్‌హక్ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# విశాఖలో క్రిస్మస్ సందడి

## భక్తిశ్రద్ధలతో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు



10లో

## సింహగిరిపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



సింహాచలం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

భారత కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం సింహగిరిపై కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణాధికారి ఎన్.సుజాత ఆదేశాల మేరకు, 10వ పేజిలో

# సీపీఎం నేత అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్ట్‌ను రద్దు చేయాలి

## వైకాపా రాష్ట్ర నేత వీసం



(నక్కపల్లి, ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పల రాజుపై ప్రభుత్వం పెట్టిన పీడీ యాక్ట్‌ను తక్షణమే రద్దు చేయాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న అప్పలరాజుపై అక్రమ కేసులు బనాయించి, విశాఖ సెంట్రల్ జైలుకు తరలించడం అమానుషం, అప్రజాస్వామిక చర్య అని అన్నారు. నక్కపల్లి ప్రాంతంలో బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా నిర్వాసితులు చేపట్టిన అనేక పోరాటాల్లో అప్పలరాజు పాల్గొని, ఈ ప్రాంత రైతాంగానికి అండగా నిలిచారన్నారు. రాజయ్యపేట మత్స్యకారులు బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ చేపట్టిన ఉద్యమంలో కూడా అప్పలరాజు పాల్గొని, మత్స్యకారులకు మద్దతు తెలపడం 10వ పేజిలో

## విశాఖ పార్లమెంటరీ టీడీపీ నూతన కార్యవర్గానికి

# ఎం.పి. ఎం.శ్రీభరత్ శుభాకాంక్షలు

### ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా సేవలందించాలని పిలుపు



10లో

## దువ్వాడ రైల్వే మార్గంలో

# హాషిష్ ఆయిల్ అక్రమ రవాణా

### అంతర్‌రాష్ట్ర ముఠా అరెస్టు.. ఐదుగురికి రిమాండ్



అగనంపూడి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

దువ్వాడ రైల్వే స్టేషన్‌ను కేంద్రంగా చేసుకుని హాషిష్ ఆయిల్‌ను ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠాను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ), దువ్వాడ ఆర్‌పీఎఫ్ సంయుక్తంగా దాడి చేసి అరెస్టు చేశాయి. దువ్వాడ ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ బుడుమూరు వెంకటరమణ, ఎన్‌సీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం...కేరళ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తితో ఒప్పందం చేసుకుని పాడేరు ప్రాంతం నుంచి నాలుగు కిలోల హాషిష్ ఆయిల్‌ను సేకరించారు. ఈ సరుకును బస్సులో దువ్వాడకు తీసుకువచ్చి, అక్కడి నుంచి రైలు మార్గం ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. సమాచారం అందుకున్న ఎన్‌సీబీ, ఆర్‌పీఎఫ్ అధికారులు దువ్వాడ రైల్వే స్టేషన్‌లో నిఘా ఏర్పాటు చేసి, రవాణాకు సిద్ధంగా ఉన్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి లభించిన సమాచారంతో, రైల్లో ప్రయాణిస్తూ పారిపోతున్న మరో ఇద్దరు ముఠా సభ్యులను సామర్లకోట వద్ద 10వ పేజిలో

## చెరుకుంపాలెం సచివాలయ ఉద్యోగి

# దంపతులు మృతి పట్ల సంతాపం




రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం సచివాలయ వ్యవసాయ సహాయకులు కె.నవీన్ కుమార్, భార్య బేబీ కల్యాణి 24 తేదీ అడ్డతీగల మండలం వేటమామిడిలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు మోటార్ బైక్ పై వెళ్లి తిరిగి అర్ధరాత్రి వస్తుండగా, అడ్డతీగల మండలం కొట్టంపాలెం వద్ద జాతీయ రహదారి పై అడ్డతీగల వైపు ఎదురుగా వెళుతున్న అవంతి బస్సు డీకొట్టడంతో నవీన్ కుమార్ భార్య కూడా మృతి చెందారు. ఇరువురు మృతి పట్ల సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు, మార్కెట్ కమిటీ మెంబరు గట్టు మాణిక్యం, వీఆర్వో నాగేశ్వరరావు, 10వ పేజిలో

## ఘనంగా శ్రీవిశ్వ విద్యా సంస్థ సక్సెస్ మీట్

### ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు ఘన సత్కారం




10లో

## విశాఖలో రవీంద్ర భారతి లాంటి సాంస్కృతిక వేదిక

### భీమిలి ఎమ్మెల్యే గంటా



10లో

## గాడు అప్పలనాయుడు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి

### వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా.. : మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర నాగవంశం సంఘం అధ్యక్షునిగా, వ్యాపారవేత్తగా ఉంటూ ఎన్నో సేవాకార్యక్రమాల్లో పాల్గొని ప్రజల మన్ననలు పొందిన టీడీపీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు ఇక మనమధ్య లేరనే వార్త నా మనసుని కలచి వేసిందని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. భౌతికంగా ఆయన మనమధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు రూపంలో అనుక్షణం మనమధ్యే ఉంటారన్నారు. గాడు అప్పలనాయుడు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నట్లు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.

# ఏసుప్రభు చూపిన మార్గమందరికీ అనుసరణీయం..

## క్రిస్మస్ సందర్భంగా పలు చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

క్రిస్మస్‌ను పురస్కరించుకొని జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గురువారం పలు ప్రాంతాల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. రామాటకీస్ వద్ద క్రిస్ట్ ఫస్ట్ చర్చ్ ప్రార్థనలో పాల్గొని, నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాస్టర్ కిరణ్‌తో కలసి ఆవిష్కరించారు. అదేవిధంగా 39వ వార్డు, రీడింగ్ రూమ్ ప్రాంతంలో ఉన్న లండన్ చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం 30వ వార్డు అఫీషియల్ కాలనీలో బిజెపి నేత ఆల్బర్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాజ్ పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కార్పొరేటర్లు, కూటమి శ్రేణులు, చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.



## సిపిఎం నేత అప్పలరాజుపై పెట్టిన పిడి యాక్ట్‌ను రద్దు చేయాలి..

9వ పేజీ తరువాయి

జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలనే ప్రభుత్వ ప్రయత్నం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా పోరాటం చేస్తున్న అప్పలరాజుపై ప్రభుత్వం అక్రమంగా పెట్టిన పీడీ యాక్ట్‌ను రద్దుచేసి, తక్షణమే ఆయన్ను బేశరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అప్పలరాజు విషయంలో ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని ప్రజల పక్షాన రైతులు పక్షాన న్యాయబద్ధంగా పోరాటం చేసే వ్యక్తిపై ఇటువంటి పీడీ యాక్ట్‌లు పెట్టడం దారుణం అన్నారు.

## చెరుకుంపాలెం సచివాలయ ఉద్యోగి..

9వ పేజీ తరువాయి

కార్యదర్శి వరప్రసాద్, సచివాలయం ఉద్యోగులు సంతాపం తెలిపారు. పెళ్లయి ఏడాది అయ్యింది. ఆనందంగా ఉండే దంపతులను మృత్యువు వెంటాడింది. ఇద్దరూ రోడ్డు ప్రమాదంలో మరణం పట్ల పలువురు కన్నీటి పర్యంత మైనారు. చెరుకుంపాలెం సచివాలయ ఉద్యోగి నవీకుమార్ కుటుంబీకులకు ప్రభుత్వ తరుపున మట్టి ఖర్చులు నిమిత్తం రూ.25 వేలు రాష్ట్ర ఎస్టీ కమిటి చైర్మన్ సొళ్ల బొజ్జిరెడ్డి వై.రామవరం మండలం ఎర్రంరెడ్డి పాలెం వారి ఇంటికి వెళ్లి అందించారు. ప్రమాదంలో మరణించిన రెండు కుటుంబాలవారిని ఓదార్చారు. బిజెపి నాయకురాలు స్వప్నకుమారి, వీఆర్వో నాగేశ్వరరావు, వరప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిశ్వ విద్యా సంస్థ సక్సెస్ మీట్

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

నగరంలో వున్న శ్రీవిశ్వ విద్యా సంస్థ విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ విభాగంలో 2025వ సంవత్సరంలో ప్రముఖ ఐఐటీ, నిట్, నీట్ విభాగాలలో ఉత్తమ ఫలితాలను సాధించిన నేపథ్యంలో గురువారం విశాఖపట్నంలో సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. 2025వ విద్యా సంవత్సరంలో 160కి పైగా ఐఐటీ, నిట్‌లు, 130కి పైగా ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. ఈ కార్యక్రామానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంక బ్రాత బాగ్చి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రతి విద్యార్ధి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంగా ఉండాలని, ఒత్తిడి లేని విద్యను అభ్యసించాలని తెలియజేసారు. వారితో పాటు ముఖ్య అతిధులుగా డాక్టర్ పి.వి.సుధాకర్, డాక్టర్ పి.ఉషా పద్మశ్రీ, డా.ఎమ్.వి.ఎస్.ఎస్.భాషారావు, డాక్టర్ కె.స్వామి విచ్చేసి ప్రముఖ ఐఐటీ, నిట్, నీట్ విభాగాలలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఘనతకు కారణమైన కళాశాల అధినేత కర్రి ధర్మరాజు ని, డైరెక్టర్లను, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని వారు అభినందించారు.

## విశాఖలో రవీంద్ర భారతి లాంటి సాంస్కృతిక వేదిక

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

విశాఖలో హైదరాబాద్ రవీంద్ర భారతి లాంటి సాంస్కృతిక వేదికను అందుబాటులోకి తీసుకువస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో గురువారం రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నాటక రంగంలో విశేష కృషి చేసిన బగాది అప్పలనాయుడు, బొట్టా వేణుగోపాలరావు, నక్కా పట్టాభి రామారావు, కె.మంగాదేవిలకు జీవిత సాఫల్య పురస్కారాలు ఇవ్వడం కళామతల్లిని సన్మానించుకోవడమేనని పేర్కొన్నారు. నాటక రంగానికి పునరుజ్జీవం కోసం పదేళ్లుగా రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ సంపాదకుడు వి.వి.రమణ మూర్తి చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కన్యాశుల్కం నాటకం చూడడానికి వచ్చిన వారితో కళాభారతి ఆడిటోరియం కిక్కిరిసిపోయింది. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, సన్ స్కూల్ ఎండీ జాస్తి శ్రీకాంత్, బసవరాజు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి. రమణమూర్తి పాల్గొన్నారు. సోషల్ మీడియాలో విశేష ప్రాచుర్యం పొందిన విశాఖకు చెందిన యూ ట్యూబర్ల జంట శరత్ నిషాలను సత్కరించారు.

## విశాఖలో క్రిస్మస్ సందడి

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

క్రిస్మస్ వేడుకలు గురువారం నగరంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతాలంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. శాంతి, ప్రేమ, సోదరభావం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది. గురువారం ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

## విశాఖ పార్లమెంటరీ టీడీపీ నూతన కార్యవర్గానికి..

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ నూతన కార్యవర్గానికి ఎంపీ మతుకుమల్లి శ్రీ భరత్ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధిష్టానం నూతన కమిటీని ప్రకటించిన తర్వాత తొలిసారి ఎం.పి. శ్రీభరత్‌ను గురువారం ఉదయం ఎయిర్ పోర్ట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వీరంతా కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖ ఉత్తర నియోజవర్గం నుంచి పదవులు పొందిన వారిలో పార్టీ ఉపాధ్యక్షులు కోటా నరేష్, కార్యనిర్వహక కార్యదర్శి కొల్లి ఏడుకొండలు, ఆఫీస్ కార్యదర్శి బండారు అప్పారావు, అధికార ప్రతినిధులు పిలకా శ్రీదేవి, షేక్ బాబ్జీ, కార్యదర్శి అన్న సుమిత్ర వున్నారు. ఎం.పి శ్రీభరత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చాలని, ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిలాగా సేవలందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కీలక భూమిక పోషించాలన్నారు.

## సింహగిరిపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

9వ పేజీ తరువాయి

దేవస్థాన అధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆలయ పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావు స్వయంగా మంత్రికి స్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయానికి చేరుకున్న కేంద్ర మంత్రి ముందుగా భక్తుల నమ్మకమైన, కోర్కెలు తీర్చే "కప్పస్థంభాన్ని" అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలింగనం చేసుకున్నారు. అనంతరం గర్భాలయంలోని శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశం సుభిక్షంగా ఉండాలని, రైతాంగం బాగుండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు. దర్శనం అనంతరం ఆలయ ఆస్థాన వేద పండితులు మంత్రికి వేద మంత్రోచ్ఛారణలతో వేద ఆశీర్వచనం గావించారు. ఆలయ అధికారులు స్వామివారి శేషవస్త్రంతో ఆయనను ఘనంగా సత్కరించి, అప్పన్న ప్రసాదాలను అందజేశారు. జ్ఞాపికగా స్వామివారి దివ్య స్వరూపంతో కూడిన పటాన్ని మంత్రికి బహూకరించారు.

## దువ్వాడ రైల్వే మార్గంలో..

9వ పేజీ తరువాయి

అరెస్టు చేసి దువ్వాడకు తీసుకువచ్చారు. ఈ కేసులో ఒక మహిళ సహా మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితులను బుధవారం న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయ మూర్తి రిమాండ్ విధించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.


## భక్తులతో కిక్కిరిసిన..

9వ పేజీ తరువాయి

ఆవరణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అన్ని క్యూలైన్లు భక్తులతో నిండిపోయింది. త్వరితగతిన దర్శనం అయ్యే విధంగా ఆలయ వర్గాలు చర్యలు చేపట్టింది. మరోపక్క భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారి సౌకర్యార్థం ఆలయం అధికారులు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

## 150 వందేమాతర గీతం 100 అడుగుల జాతియ జెండా ఆవిష్కరణ..

### 10 మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు సత్కారం.. తెలుగు రాష్ట్రాల క్రీడా సాంస్కృతిక పోటీలు ఎస్ఎఫ్ఎస్ స్కూలు ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ మనోజ్..



విశాఖపట్నం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

వందేమాతర గీతం 150 వసంతోత్సవాలు సందర్భంగా 27న ఉదయం 9 గంటలకు సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్లో 100 అడుగుల ఎత్తు గల జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్నామని స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ మనోజ్ పేర్కొన్నారు. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 20002 నియమావళిని అనుసరిస్తూ 100!! పాలిష్టరు 30.. 20 సైజు క్లాతు 160 జిఎస్ఎం నాణ్యతతో ఉత్తర ప్రదేశ్‌లోని షామిలి జిల్లాలో ఈ జాతీయ పతాకాన్ని తయారు చేయించామన్నారు. విశాఖలోని ఆర్చ్ బిషప్ మోస్ట్ రెవరెండ్ డా.ఉడుమల బాల, ఎస్ఎఫ్ఎస్ స్కూల్స్ జనరల్ మేనేజర్ రెవరెండ్ ఫాదర్ బి.సురేష్‌బాబు, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ జోసెఫ్, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబులు ఆవిష్కరిస్తారన్నారు. డాక్టర్ పల్లి మాధురి( అథ్లెటిక్స్) కే.శ్రీనివాస్ చక్రవర్తి (ఖోఖో) పి.కరుణకుమారి (ఇండియాఅంధుల క్రికెటర్) శ్రీప్రద పోచన పెద్ది (బాస్కెట్ బాల్)ఆర్. హాసిని (లాన్ టెన్నిస్)ఆకుల సాయి సంహిత (స్కేటింగ్) ఎన్.తేజ, బి.శశి కుమార్ (కబడ్డీ)అయేషా భాను (అథ్లెటిక్స్, షాట్ పుట్)కిర్ల యశ్వంత్‌లను సత్కారస్తున్నట్టు తెలిపారు. 27 నుంచి ద్విరాష్ట్ర క్రీడా, సాంస్కృతిక పోటీలు సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రాంగణం లో 27వ తేదీ ఉదయం నుంచి తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ఎస్ఎఫ్ ఎస్ స్కూల్ విద్యార్థుల 11 వ క్రీడా, సాంస్కృతిక పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నామని మనోజ్ పేర్కొన్నారు.




## అటల్ బిహారీ వాజ్ పేయికి ఘన నివాళి

ఆనందపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని వెల్లంకి బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలను నిర్వహించారు. బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ మాజీ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షురాలు పిల్లా విజయ, జిల్లా కార్యవర్గ సభ్యులు మీసాల రాము నాయుడు మెడికల్ సెల్ కన్వీనర్ కె.వి.ఎన్.కృష్ణారావు (గోపి) వాజ్ పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు, వృద్ధులకు, జాతీయ రహదారి ప్రక్కన నివసించే వృద్ధులకు 150 రగ్గులను పంపిణీ చేసారు. విశాఖ జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి డి.పి.జె.వెంకటరత్నం (డి.పి.రాజు) జిల్లా ఓబీసీ నాయకులు ఇల్లిపిల్లి వెంకట్ (వర్షం వెంకట్) శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు పి.జానికేశ్వరరావు మండల ఉపాధ్యక్షులు అడ్డూరు సురేష్ పోతిన జీవన్ సంతోష్ మాధబత్తుల బుజ్జి మండల ట్రెజరర్ గండ్రెడ్డి వెంకట్రావు జిల్లా కార్యవర్గ సభ్యురాలు సీరపు రామలక్ష్మి ్మ నీటి సంఘం డైరెక్టర్ కొలిచి శ్రీను పాల్గొన్నారు.

## డాక్టర్ వికాస్ పాండేకు రాష్ట్రస్థాయి అవార్డు



విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

వినియోగదారుల హక్కుల పరిరక్షణ, అవగాహన కార్యక్రమాలలో విశేష కృషి చేసినందుకు కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు డా.వికాస్ పాండేకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర అవార్డును ప్రదానం చేసింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డును సివిల్ సప్లైస్ డైరెక్టర్, అలాగే ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. డా.వికాస్ పాండే ఈ అవార్డును తన సహచరులు డా.దొడ్డి చంద్రశేఖర్, కె.అవినాష్, మహంతి వాసుదేవలతో కలిసి స్వీకరించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ, అవగాహన కల్పనలో వీరి బృందం చేస్తున్న సేవలు ప్రత్యేక గుర్తింపుకు నోచుకున్నాయి. డా.పాండే మాటాడుతూ తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వినియోగదారుల అవగాహన, విద్య, పరిరక్షణ కోసం మరింత సమర్థతతో, నిబద్ధతతో పనిచేస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్



విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

నగరంలోని ఎంవీపీ ఎస్3 స్పోర్ట్స్ అరేనాలో అంతర్జాతీయ ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్2025 గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. శ్రీ చెస్ అకాడమీ, చైతన్య చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఆంధ్ర విశాఖ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.ఆర్.బాబురావు, ఎస్3 స్పోర్ట్స్ ప్రతినిధి సహాని చీఫ్ ఆర్బిటర్ జి.వి.కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. శ్రీ చెస్ అకాడమీ డైరెక్టర్ వి.శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో భారత్‌లోని 16 రాష్ట్రాలతో పాటు 5 విదేశాల నుండి మొత్తం 582 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వీరిలో 250 మంది అంతర్జాతీయ ఫిడే రేటింగ్ కలిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రారంభోత్సవం అనంతరం డాక్టర్ రంగాల బాబురావు సహాని మొదటి ఆటను ప్రారంభించారు. రెండో రౌండ్ పోటీలను ఎంవీఎస్ జ్యువలరీ రంగా ప్రారంభించగా, టాప్ సీడెడ్ క్రీడాకారులు తమ విజయ పరంపరను కొనసాగిస్తూ ముందంజలో ఉన్నారు. ఈ నెల 28వ తేదీ వరకు జరిగే ఈ పోటీలలో విజేతలకు మొత్తం 6 లక్షల రూపాయల నగదు బహుమతితో పాటు, ఆకర్షణీయమైన ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. చెస్ ఇన్ స్కూల్స్ మెంబర్ భీమారావు, ఏపీసీఏ సెక్రెటరీ ఎస్. మణికంఠ, శ్రీ చెస్ అకాడమీ డైరెక్టర్ వి. శ్రీకాంత్ పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో కాకి గంగరాజు



ఆరిలోవ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గంలో స్థానిక 11వ వార్డులో ఉన్న వివిధ చర్చిల్లో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 18 చర్చిలకు స్వీట్స్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రజలందరికీ తన బోధనతో ప్రేమను, శాంతిని ప్రబోధించారన్నారు. ఏసుప్రభు బోధనలలో మన జీవితాలకు సంబంధించి కొన్ని ఏసు చూపిన ప్రేమ మయ మార్గంలో అందరూ నడిచి జీవితాలను సార్థకం చేసుకోవాలని తెలిపారు. వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, గాడి సత్యం,రంగాల మంగరాజు, పచ్చిపాల శ్రీను పాల్గొన్నారు.


## గాజువాకలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.. ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న చర్చిలు



గాజువాక,డిసెంబర్ 25,ప్రభాతవార్త

గాజువాక, విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతాలలో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని గాజువాక, పాతగాజువాక, స్టీల్ప్లాంట్, మల్కాపురం, సింధియా, కూర్మన్నపాలెం, అక్కిరెడ్డిపాలెం, పెదగంట్యాడ, అగనంపూడి తదితర ప్రాంతాలలో ఉన్న క్రైస్తవ చర్చిలన్నీ రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో కన్నుల పండువగా మెరిసిపోయాయి. యేసుక్రీస్తు జన్మను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన బేత్లహేమ్ గుహ దృశ్యాలు, శిశు యేసు బొమ్మల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, కేరోల్స్ గీతాల గానం ఆలపించడంతో ఆధ్యాత్మిక శోభతో పరిసరాలు మార్మోగాయి. క్రైస్తవ సోదర సోదరీమణులు నూతన వస్త్రధారణతో చర్చిలకు తరలివస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కేకులు, అలంకరణ సామాగ్రి విక్రయాలు జోరుగా సాగాయి. క్రిస్మస్ సందడి గాజువాక, విశాఖపశ్చిమ నియోజకవర్గంలో ఆనందోత్సాహాలతో నింపింది. 68వ వార్డు....... అక్కిరెడ్డిపాలెంలో జేసీపీ అండ్ ఈఎఫ్ చర్చిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నేలపాటి సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పాల్గొని పేదలకు బట్టలు పంపిణీ చేసారు. ఆయన మాట్లాడుతూ ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం. దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారు. తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా మార్గనిర్దేశం చేశారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నాను అంటూ క్రైస్తవ సోదర, సోదరిమణులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సంద్రాన నూకరాజు, జీలకర్ర నాగేంద్ర, చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


## గులిగిందాల కృష్ణ ఆరోగ్య పరిస్థితులపై ప్రముఖ పారిశ్రామిక వేత్త సాంబశివ రావు పరామర్శ



గాజువాక,డిసెంబర్ 25,ప్రభాతవార్త

శ్రావణి షిప్పింగ్ సంస్థ అధినేత ప్రముఖ పారిశ్రామిక వేత్త సాంబశివరావు శుక్రవారం 58వ వార్డ్ కార్పొరేటర్ గులి గిందాల లావణ్య, వార్డ్ అధ్యక్షుడు గులిగిందాల కృష్ణను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల అనా రోగ్యానికి గురైన గులిగిందాల కృష్ణ ఆరోగ్య పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్వరగా పూర్తి స్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షి స్తూ ధైర్యం చెబుతూ ప్రజాసేవలో మరింత చురుకుగా కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.


## ఫుడ్ ఫెస్టివల్ ను సందర్శించిన గంటా



మధురవాడ, డిసెంబర్ 25,ప్రభాతవార్త

మధురవాడ శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. వివిధ స్టాల్స్ దగ్గర ఆగి ఆయా స్పెషల్స్ వివరాలు తెలుసుకున్నారు. ఫుడ్ స్టాల్స్ నిర్వాహకుల కోరిక మేరకు పదార్థాలను రుచి చూశారు. ఫుడ్ ఫెస్టివల్‌కు వచ్చేవారికి నాణ్యమైన పదార్థాలను అందించాలని సూచించారు.

## ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం కావాలి...నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

క్రిస్మస్ పర్వదినం నేపథ్యంలో క్రిస్మస్ సోదరుల అందరిలో ఏసుక్రీస్తు వెలుగులు నింపాలని, వారి బోధనలో అందరికీ ఆదర్శం కావాలని కోరుకున్నట్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పెందుర్తిలోని పెంతుకోస్తు చర్చిలో ఫాదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో నగర మేయర్ మాట్లాడుతూ మంచి చేయడం, ప్రేమ, దయ, క్షమాగుణం అనేవి బైబుల్ ద్వారా ఏసుక్రీస్తు చెప్పారని, ఈ క్రిస్మస్ పండుగ అందరిలోను వెలుగులు నింపాలని ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులే అధికంగా ఉన్నారని, పేదలకు సాయం చేయడంతో పాటు నగర అభివృద్ధికి కలిసిమెలసి స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. క్రిస్మస్ ఫెస్టివల్ అనేది అందరికీ సాయపడడమేనని అని ఆయన అభివర్ణించారు. ప్రపంచ దేశాల్లోనే శత్రువుల్ని కూడా ప్రేమించండి అని యేసు ప్రభువు చెప్పిన వాఖ్యల్ని గుర్తు చేశారు. ఈ వేడుకలకు చర్చిలోని ఫాదర్ కేక్ కట్ చేయించి మేయర్‌తో పాటు అందరికీ పంచి పెట్టారు. ఏసుక్రీస్తు వారి స్తోత్రములు, సూక్తులను చదివి వినిపించారు. పెంతుకోస్తు చర్చ్ ఫాదర్ ప్రసాద్ ఏసుక్రీస్తు బోధనలు, సువార్తలను అందరికీ బోధించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంతుకోస్ట్ చర్చ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అంతంతోనే సుపరిపాలన సాధ్యం



గాజువాక, డిసెంబర్ 25,ప్రభాతవార్త

అవినీతిని పూర్తిగా అంతం చేసినప్పుడే దేశంలో సుపరిపాలన సాధ్యమవుతుందని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విశాఖ జిల్లా నోడల్ అధికారి ఈ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ్మ అన్నారు. గ్రేటర్ విశాఖ 60, 61వ వార్డుల పరిధిలో సెయింట్ ఆన్స్ జూనియర్, డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాల సందర్భంగా గురువారం సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సుపరిపాలన దేశ ప్రగతికి అత్యంత అవసరమని పేర్కొన్న ఆమె, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవకులుగా బాధ్యతాయుతంగా, నీతి,నిజాయితీలతో, జవాబుదారీతనంతో పనిచేసినప్పుడే సమాజంలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే జవహర్‌నగర్, ఇందిరా కాలనీల్లో ప్రజల దైనందిన సమస్యలపై ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమాలను సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సమన్వయం చేశారు.

## దీనంకొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో భారతరత్న భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజపేయి జయంతి వేడుకలు



గాజువాక,డిసెంబర్ 25,ప్రభాతవార్త

భారతరత్న భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జీవీఎంసీ 70వ వార్డులో గల విష్ణుప్రియ ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డ్ బీజేపీ శ్రేణులు అటల్ బిహారి వాజపేయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన దేశప్రధానిగా చేసినసేవలనుకొనియాడారు. సీనియర్ నాయకులు బాట శ్రీనివాసరావు, నున్న శ్రీరామమూర్తి, కరణం వెంకట్రావు, జిల్లా మీడియా ప్యానలిస్ట్ గూటూరు శంకర్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు, పాత గాజువాక మండల్ ప్రెసిడెంట్ పావని, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లుగీత ఉపకులాల వన సమారాధనకు తరలిరండి..



ఆనందపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

నగరంలోని ముడసర్లలోవ పార్కులో జనవరి 4న జరగనున్న కల్లుగీత ఉపకులాల వన సమారాధన, ఆత్మీయ కలయి కార్యక్రమానికి తరలిరావాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని ఆనందపురం టిసిఎస్ గ్రామం పరిధిలోని 24 కాలనీలో గురువారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కల్లుగీత ఉపకులాల వన సమారాధన కార్యక్రమానికి ఆనందపురం నుంచి అధిక సంఖ్యలో హాజరువుతామని కాలనీ వాసులు ఈ సందర్భంగా సంఘీభావం తెలియజేశారు. గీత కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు అంగటి రాము, కుప్ప రామలక్ష్మి ్మ, కుప్ప గురువులు, కుప్ప అప్పలరాజు గండిబోయిన రమణ, చెంచునాయుడు, ముడసల శ్రీను, ముత్యాల నాయుడు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి సుపరిపాలన సభలో కేఎన్ఆర్



గాజువాక,డిసెంబర్ 25,ప్రభాతవార్త

సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలో గురువారం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ బహిరంగ సభలో రాష్ట్ర మీడియా పెనలిస్ట్, గాజువాక బీజేపీ కన్వీనర్కర్ణంరెడ్డినరసింగరావు ( కేఎన్ఆర్ )పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌ను కేఎన్ఆర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## అదృశ్యమైన బాలికను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన మల్కాపురం పోలీసులు



గాజువాక,డిసెంబర్ 25,ప్రభాతవార్త

మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పన్ను నం. 234/2025 కేసులో అదృశ్యమైన బాలికను పోలీసులు సురక్షితంగా గుర్తించి రక్షించారు. తల్లిదండ్రులతో విభేదించి ఈ నెల 18తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయిన 16 ఏళ్ల బాలికను మల్కాపురం పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి ఒడిశా రాష్ట్రం రాయిరాంపూర్ ప్రాంతంలో గుర్తించారు. కేసు నమోదు అనంతరం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి ఒడిశా రాష్ట్రానికి వెళ్లి బాలికను సురక్షితంగా రక్షించారు. అనంతరం విచారణ పూర్తి చేసి బాలికను ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. మల్కాపురం పోలీసుల తక్షణ స్పందన, సమన్వయంతో కూడిన దర్యాప్తు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వల్ల కొద్ది రోజుల్లోనే ఈ కేసు విజయవంతంగా పరిష్కారమైందని పోలీసులు తెలిపారు. మహిళలు, పిల్లల భద్రతకు విశాఖపట్నం సిటీ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు తెలిపారు.

## సెప్టిక్ ట్యాంక్‌లో పడి చిన్నారి మృతి



ఆనందపురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని ముచ్చర్ల గ్రామంలో మూడేళ్ల చిన్నారి సెప్టిక్ ట్యాంకులో పడి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. సీఐ వాసు నాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముచ్చర్ల గ్రామానికి చెందిన లంక గణేష్ తన కుటుంభంతో స్థానికంగా గల కాలనీలో నివసిస్తున్నాడు. అతనకు దిల్లేశ్వరి, చాణిక్య తనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. గురువారం ఉదయం ఆడుకోవడానికి వెళ్లిన దిల్లేశ్వరి(3) మధ్యాహ్నం వరకు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో తండ్రి గణేష్ కాలనీలో వెతకగా రెండో వీధిలోని సెప్టిక్ ట్యాంక్‌లో దిల్లేశ్వరి పడి ఉండడాన్ని గమనించాడు. వెంటనే ఆ చిన్నారిని చికిత్స కోసం తగరపువలసలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు మృతురాలు తండ్రి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ వాసు నాయుడు కేసు నమోదు చేయగా ఏఎస్ఐ బాలం నాయుడు కేసుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి వ్రతములు

విశాఖపట్నం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా విశాఖపట్నం వన్ టౌన్ ప్రాంతంలో గల ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల ఖివాసవీభవన్ఖి లో డిసెంబర్ 30వ తేదీ మంగళవారం నాడు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతములు నిర్వహించుచున్నట్లు సంఘం అధ్యక్షులు నేతి శ్రీనివాసరావు, కార్యదర్శి కట్టమూరి సూర్యనారాయణ తెలిపారు. ప్రతీ సంవత్సరం సంఘం నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ సత్యనారాయణస్వామి వ్రతాల్లో నగరంలో ఏ ప్రాంతంలో నివసిస్తున్న ఆర్యవైశ్యులైననూ ఈ సామూహిక వ్రతములలో పాల్గొనవచ్చునని కావలసిన యావత్ పూజా సామాగ్రి పువ్వులు, పండ్లు, కొబ్బరికాయలు, స్వామివారి ప్రసాదం వగైరా సంఘం వారే సమకూర్చెదరని వ్రతం అనంతరం భక్తులందరికీ షడ్రసోపేతమైన భోజన ప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వహణా కమిటి చైర్మన్లు కందుల మధుబాబు, నుదురుపాటి సురేష్ ముద్దుల రాజేష్‌లు తెలిపారు. ఈ సమూహిక వ్రతాల్లో పాల్గొనవలసిన ఆర్యవైశ్యులు ముందుగా సంఘం కార్యాలయంలో స్వయంగా గాని చరవాణి 8074131406 లేదా 08912561490 సంప్రదించి వారి గోత్రనామములు నమోదు చేసుకోవలసి ఉంటుందని తెలిపారు.

## మానసిక వికలాంగులకు చేయూత



అగనంపూడి ప్రభాతవార్త

మానసిక వికలాంగులకు చేయూతనివ్వండి డా. పి.ఉషా దేవి. అగనంపూడి కొండయ్య వలస గ్రామంలో శ్రేయ సేవా సద్నన స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలోని ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. నేటి సమాజంలో స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు సేవ చేయాలని కోరారు. వికాస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు బ్నోడ శ్వరరావు 10,000 రూపాయలు, ప్రేరణ సోషల్ సర్వీస్ అధ్యక్షులు శ్రీనివాస రావు పదివేల రూపాయలు, జననీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విందుల వెంకటరమణ 40 మంది పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మాజీ పోలీస్ సూపరెంట్ నగేష్, వార్డు టిడిపి అధ్యక్షులు దశాంద్ర వికాస్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి జోగినాయుడు, లైన్స్ క్లబ్ పెద్దలు హనుమంతరావు, ఇతరులు పాల్గొన్నారు.

## అగనంపూడి కలవారి ప్రార్థన మందిరంలో ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు



అగనంపూడి ప్రభాతవార్త

జీవీఎంసీ 85 వార్డ్ పినమడకలో ఉన్న కలవారి ప్రార్థన మందిరంలో పాస్టర్ మోహన్ రాజు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 85 వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు 85 వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశంద్ర మాట్లాడుతూ ప్రేమ క్షమగుణం కలిగిన ఏసుప్రభు హితబోధనలే నేటి సమాజానికి స్ఫూర్తిని అన్నారు కూటమి ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి చర్చలు నిర్మాణానికి పాస్టర్స్‌కి గౌరవ వేతనం ఏర్పాటు చేయుచున్నదని అన్నారు. 85 వార్డు టిడిపి క్రైస్తవ మైనార్టీ అధ్యక్షురాలుగా నియమతలైన గొడ్డి సంధ్య నీ ఘనంగా సన్మానించారు. అంతరం కేక్ కటింగ్ చేసి పంపిణీ చేశారు. ఏడీసీ చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ టిడిపి నాయకులు గంతకోరు అప్పారావు విందుల రాజు గొడ్డి గురుమూర్తి డొక్కా రమేష్ బండారు చందు రమేష్ పలక అచ్యుత్ గజ్జల నూకరాజు బిజెపి నాయకులు కోసూరు తాతారావు అంగుళూరి ఈశ్వరరావు తెలుగు మహిళా నాయకురాలు గంతకోరు సత్యవతి చర్చ్ సభ్యులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో టిడిపి కార్యకర్త మృతి



**మాకవరపాలెం డిసెంబర్ 25 ప్రభాతవార్త :**
మాకవరపాలెం మండలం బూరుగుపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వనపల్లి లావరాజు(23) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ మేరకు గురువారం మాకవరపాలెం నుంచి బూరుగుపాలం వెళ్తున్న సమయంలో పైడిపాల స్మశాన వాటిక వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు. మాకవరపాలెం మండలం పయనీర్ (ఆన్‌రాక్) కంపెనీలో ప్రైవేట్ కాంట్రాక్టర్ దగ్గర పని చేస్తున్న లోవరాజు పని ముగించుకొని తిరిగి స్వగ్రామమైన బూరుగుపాలెం వస్తుండగా ప్రమాదం సంభవించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. పైడిపాల స్మశాన వాటిక వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో కిందపడి తలకు తీవ్ర గాయం అయినట్లు తెలిపారు. అపస్మాస్థితిలో ఉన్న లోవరాజును విశాఖ కే జి హెచ్ ఆసుపత్రికి తరలించగా అక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. కుటుంబానికి ఆధారమైన ఎదిగొచ్చిన కుమారుడు మృతి చందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. గ్రామంలో అందరితో చురుకుగా కలియతిరిగే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బూరుగుపాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## మాకవరపాలెంలో క్రిస్టమస్ వేడుకలు

**మాకవరపాలెం డిసెంబర్ 25 ప్రభాతవార్త**
మాకవరపాలెం మండలంలో క్రిస్టియన్ సోదరులు ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం మాకవరపాలెం మండలంలోని పలు క్రీస్తు ప్రార్థనా మందిరాల్లో డిసెంబర్ 24వ తేదీ అర్థరాత్రి నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. మాకవరపాలెం బీసీ కాలనీలో ఉన్న సిసిఎం చర్చిలో పాస్టర్ కె. మనిషే, పాస్టర్ విజయకుమార్, దైవజనుడు పి.జాను ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన యేసు క్రీస్తు జన్మదినం జరుపుకోవడం మానవాళి అదృష్టంగా భావించాలని పాస్టర్స్ హితవు పలికారు. మండలంలోని ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నెతాన్యా చర్చిలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాకవరపాలెం,బూరుగుపాలెం కొండలఅగ్రహారం, గిడుతూరు, జి. వెంకటాపురం, తదితర గ్రామాలలో చర్చలలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మానవాళి పాపాలను పారద్రోలి, శాంతి సౌభ్రాతత్వాన్ని అందించే క్రీస్తు సందేశాన్ని క్రీస్తు ప్రార్థన మందిరాల్లో దైవజనులు ఉపదేశించారు.



## సీఎం ఇలాకాలో ఆర్క్ సంస్థకు పి4కి అంగీకారం

**చోడవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
సిఎం చంద్రబాబు నియోజక వర్గం కుప్పంలో గల గుడుపల్లె మండలంలో బంగారు కుటుంబాలు(పి 4) దత్తత పథకంలో టీవీఎస్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో పనిచేసేందుకు చోడవరంకి చెందిన ఆర్క్ స్వచ్ఛంద సంస్థకు అంగీకారం తెలియ జేసుకుంటూ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసుకున్నట్లు ఆర్క్ ఈడీ డిఎస్ ప్రసాద్ తెలిపారు. కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడ) పిడి విశ్వాస సెసిలిటేట్ చేయగా, టీవీఎస్ కంపెనీ ఉపాధ్యక్షుడు సీతారామ్ తో కార్యక్రమం ప్రారంభించినట్లు చెప్పారు. దీంతో వెంటనే గుడుపల్లె మండల కేంద్రానికి వెళ్లి మండలాధికారిని కలిసి..లాంఛనంగా ప్రారంభించామన్నారు. మండలం లో వున్న అన్ని సచివాలయాలు,ఆర్క్ పరంగా 30 మంది సిబ్బందిని భాగస్వామ్యం చేసి నియోజక వర్గంలో పేదరికం లేని ప్రగతిశీల కుటుంబాల్ని గుర్తించి పేదరికం నుండి బయటికి తీసుకు వచ్చే కార్యక్రమాలు అమలు చేయడం ముఖ్య ఉద్దేశ్య మన్నారు. ఈ నేపథ్యంలో గుడిపల్లి మండలంలో పిఫోర్ కార్యక్రమం అమలు చేయనున్నట్లు తెలిపారు. సీఎం సొంత ప్రాంతంలో ఈ కార్యక్రమం చేపట్టడం ప్రతిష్టాత్మకమని అన్నారు.



## క్రైస్తవుల అభివృద్ధికి అండగా ప్రభుత్వం

**రాంబిల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల అభివృద్ధికి మరియు చర్చిల నిర్మాణానికి అండగా ఉంటుందని ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ అన్నారు, మండలంలో కొత్తపేట చర్చిలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, క్రిస్మస్ ఒక పండుగ మాత్రమే కాదని ప్రేమ, త్యాగం, సేవ అనే విలువలను మన జీవితాల్లో నాటే మహా పర్వదినం అని ఎమ్మెల్యే అన్నారు, మండలంలో పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గొలుగొండ డిసెంబర్ 25, ప్రభాతవార్త**
మండలంలో అన్ని ప్రధాన చర్చల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ క్రిస్మస్ వేడుకలను. చర్చ్ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలతో క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు. ఏ ఎల్ పురం, గొలుగొండ, చీడిగుమ్మల, పాకలపాడు తోపాటు పలు గ్రామాల్లో ప్రార్థనలతోపాటు పేదలకు దుప్పట్లు వస్త్రాలు పంపిణీ కూడా చేపట్టారు. ఏసుక్రీస్తు పుట్టినరోజు ప్రభు అందర్నీ సమాన భాగంగా చూస్తారని ప్రతి ఒక్కరిని ఆశీర్వదించారు. గొలుగొండ కాలనీలో ఉన్న చర్చిలో ఫాదర్ నాతనేలు ఆహ్వానం మేరకు గ్రామాల ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు సీనియర్ నాయకులు కుత్సం లక్ష్మినారాయణ తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భూపతి లోవరాజు అంబేద్కర్ ఇండియన్ మిషన్ సభ్యులు (ఎయిమ్) సరమండ వీరబాబు బొర్రా రాజుబాబు గండేపల్లి రాము పాల్గొన్నారు




## వీధి దీపాలకు రూ. 18వేలు వితరణ

**రాంబిల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త**
రాంబిల్లి మండలం నేవీ పునరావాస కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదని కొందరు మహిళలు చెప్పడంతో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్ రూ 18,000 ఆర్థిక సాయం అందించారు, నేవీ కాలనీ చర్చిలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏపీ సి ఎస్ చైర్మన్ ఎరిపల్లి చిట్టిబాబు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# హిందువుగా జీవిద్దాం.. హిందువుగా మరణిద్దాం.. ధర్మ రక్షణే ప్రతి హిందువు ధ్యేయం

*- హిందూ ఐక్యతతోనే ప్రపంచానికి శాంతి..*
*శ్రీనివాసానంద స్వామీజీ,*
*ఎంపీపీ రాజాన శేషు...*

**ఎలమంచిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
హిందువుగా జన్మించడమే మన అదృష్టమని ఎన్నో జన్మల పుణ్య కర్మల ఫలితంగా మానవజన్మ లభించిందని అలాంటి మానవుడు కూడా భారతదేశంలో పుట్టడమే అదృష్టమని ఆనందాశ్రమ పీఠాధిపతి పరమహంస పరివ్రాజకులు శ్రీనివాసానంద స్వామీజీ అన్నారు. (ఆంధ్రప్రదేశ్ సాదు పరిషత్ అధ్యక్షులు). గురువారం మండలంలోని పులపర్తి జరిగిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మరక్షణే ధ్యేయంగా బ్రతకాలని, సమాజంలో ప్రతి ఒక్కరి బాగుకోరడమే మన ధర్మం నేర్పుతుందని, ఇలాంటి ఉత్తమ ధర్మం ప్రపంచంలో మరొకటి లేదని ఉద్ఘాటించారు. ముఖ్య వక్తగా ప్రసంగించిన రాష్ట్రీయ సేవికాసమితి ప్రాంత సహకార్యవాహిక, లింగం ఉజ్వల మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న దారుణాలను, గుళ్ళపై, మానవతలపై అధర్మీయులు అదే పనిగా చేస్తున్న ఉదంతాలను వివరించారు. దేశం పట్ల, ధర్మం పట్ల శ్రద్ధ లేని వారు మన చుట్టూ ఉన్నారని, ప్రతిక్షణం జాగరోకతతో ఉంటూ చట్టపరమైన చర్యలకు కూడా సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. వెయ్యేళ్ళ బానిసత్వాన్ని ఎదుర్కొన్న మన పూర్వీకులు ధన్యులని, అలాంటి వారి వారసులుగా ఉన్న మనం మరింత వైభవోపేతంగా ధర్మాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. మన పూర్వీకులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, కళ్ళ ముందు చావు ఉన్న, పదవులు ఎరచూపినా మతం మారకుండా ఈ ధర్మాన్ని నిలబెట్టారని వారికి కృతజ్ఞతగా ఉండాలని వివరించారు. హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు సురకాసుల మణికుమార్, మహిళా అధ్యక్షులు వైబోయిన లక్ష్మి ధర్మ ప్రాధాన్యతను వివరించారు. హిందూ సమ్మేళన సమితి సభ్యులు చంద్రగిరి నాని, దాసరి నూకరాజు, జక్కా గణేష్, వరబాబు, దుర్గా సాయి, అగ్రహారపు కుమారస్వామి మరియు హిందూ సంఘాల నేతలు, స్వయంసేవకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు. హిందూ ధర్మాన్ని నమ్ముకుని, ప్రలోభాలకు లొంగకుండా, కటిక పేదరికంలో కూడా ధర్మాన్ని నమ్ముకొని ఉన్న గ్రామస్తులను సాంస్కృతిక కళాకారులను, భజన కోలాట గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పులపర్తి చుట్టుపక్కల ఉన్న ఎలమంచిలి గ్రామీణ ప్రాంతాల నుంచి సుమారు 2400 పైగా మహిళలు, పిల్లలు, పెద్దలు పాల్గొని హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## వీర ప్రజానాయక్ ఘనంగా జన్మదిన వేడుకలు

**ఎలమంచిలి ,డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
పట్టణంలోని వి బి బ్యాట్మెంటన్ అకాడమీ అధినేత పోలిశెట్టి వీర ప్రజానాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల మధ్య జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ క్రీడాకారులు పాల్గొన్నారు.



## తులసి పూజ దినోత్సవం సందర్భంగా తులసి మొక్కలు పంపిణీ..

**ఎలమంచిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
పట్టణములోని తులసి నగర్ లో ఉన్న చిన్న రామస్వామి ఆలయం, పెద్ద రామస్వామి ఆలయం వద్ద బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్ ప్రోత్సాహంతో తులసి మొక్కలను పంపిణీ చేశారు. గురువారం తులసి పూజా దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.



## రాఘవులకు జిల్లా పార్టీలో చోటు హోంమంత్రి అనితకు ధన్యవాదాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని జి. జగన్నాధపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ,టిడిపి సీనియర్ నాయకులు నానేపల్లి రాఘవులకు జిల్లా కార్యవర్గంలో చోటు దక్కింది .రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో రాఘవులకు అధికార ప్రతినిధిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాఘవులు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకు ధన్యవాదాలు తెలిపారు. ఏ నమ్మకంతో అయితే పార్టీ బాధ్యతలు అప్పచెప్పారు అప్పచెప్పిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేర్చేందుకు కృషి చేస్తానని, ఈ సందర్భంగా రాఘవులు స్థానిక విలేకరులకు గురువారం తెలిపారు. తనకు అధికార ప్రతినిధిగా ఎంపిక చేయడం పట్ల జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు ,జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.



## బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చిక్కుల పంపిణీ

**కసింకోట, డిసెంబర్ 25, ప్రభాతవార్త;**
రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫోస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు రెండు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను . మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు చేతుల మీదుగా గురువారం బాధితులకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండగా నిలుస్తుందని అనారోగ్యంతో ఉన్నవారికి అనారోగ్యంతో ఉన్నవారికి వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుంధని కసింకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు తెలియజేశారు ఏనుగుతుని గ్రామానికి చెందిన ఉప్పులూరి సూర్యనారాయణ కు 37,100 వేల రూపాయిలు, సోమవరం గ్రామానికి చెందిన గొంతిని శాంతికుమారి కు 24,000 వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గొంతిని చిరంజీవి నీటి సంఘం చైర్మన్ ఉప్పులూరి అప్పలనాయుడు మండల ఐ టిడిపి అధ్యక్షులు జెర్రిపోతుల నూకునా యుడు, జనసేన నాయకులు కలిగట్ల వీరబాబు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మజ్జి ప్రసాద్ తెరపల్లి శ్రీను కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ మదపరెడ్డి గిరిబాబు నిమ్మదల నూకరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## జమాదులపాలెంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**కసింకోట, డిసెంబర్ 25, ప్రభాతవార్త;**
కశింకోట: మండలంలోని జమాదుల పాలెం గ్రామంలోని అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరక సోమినాయుడు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, మాజీ మంత్రి, గుడివాడ అమర్నాథ్, మాజీ ఆర్ఇసిఎస్ మాజీచైర్మన్ మలసాల రమణారావు, గండి రవి,ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, జడ్పిటిసి దంతలూరు శ్రీధర్ రాజు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మలసాల కిషోర్, మళ్ళ బుల్లిబాబు,విచ్చేశారు. వారికి ఏసుక్రీస్తు ప్రార్ధనలు చేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైయస్సార్సీపి నియోజకవర్గ నాయకులు, సర్పంచలు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కసింకోట లో గల ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి.



## ట్రాక్టర్ పై గడ్డి దగ్ధం

**రాంబిల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త**
మండలంలో కొత్తూరు వద్ద గడ్డిలోడుతో నిలిపి ఉంచిన ట్రాక్టర్కు గురువారం మంటలు అంటుకున్నాయి, గడ్డి మొత్తం అంటుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి, దీంతో ట్రక్కు నుంచి ట్రాక్టర్ వేరు చేశారు, సమాచారం ఇవ్వడంతో ఎలమంచిలి అగ్నిమాపక సిబ్బంది సకటంతో వచ్చి మంటలను అదుపు చేశారు, సకాలంలో మంటలను అదుపు చేయడంతో ట్రక్కు కు స్వల్పంగా కాలింది, కొత్తూరుకు చెందిన ట్రాక్టర్ యజమాని గడ్డిలోడు వేసి ఖాళీ స్థలంలో పెట్టి పక్కకు వెళ్ళగా మంటలు అంటుకున్నాయని కొందరు గ్రామస్తులు చెప్పారు ,ప్రమాదం ఎలా జరిగింది తెలియదని అన్నారు, ఈ ప్రమాదంలో గడ్డి మొత్తం కాలిపోవడంతో 30 వేల రూపాయలు వరకు నష్టం జరిగి ఉండవచ్చు అని అగ్నిమాపక సిబ్బంది అన్నారు.



## ఘనంగా వాజ్ పేయి జయంతి ఉత్సవాలు..

**ఎలమంచిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వాజ్ పేయి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోని గొంతిన భక్తి సాయిరాం,, అగ్గాల హనుమంతరావు, బివిఎస్ వర్మ, షేక్ ఇబ్రహీం భాష, రాము, అగ్రహారపు కుమారస్వామి, షేక్ బిబి, పప్పు ఈశ్వరరావు, పిట్టా దాసుబాబు, ఎల్లపు శేషుబాబు, సుందరపు బాబ్జి, అత్తిలి నూకరాజు, నాలుగు మండలాల నుండి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

**ఎలమంచిలి డిసెంబర్ 25 ప్రభాతవార్త**
పట్టణంలోని గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థనా మందిరాలను సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఇంటి వద్ద క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసి భక్తి ప్రవర్తలతో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని కాకివాని వీధిలో గల ఏ బి సి చర్చి యందు క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. కరుణ ప్రేమ ధాతత్వం త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు మానవాళి సత్య పదం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ మోజెస్, పివి రమణ, టి ఆనంద్ రాజు, టి కరుణ వేణి, రాజేష్ ఫైలెట్, ఎస్ ప్రవీణ్ కుమార్ , కే శామ్యూల్, కే వందనం, వి ఆల్బర్ట్, ఎస్ చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు





## పట్టణంలో యదేచ్ఛగా మైనర్ల ద్విచక్ర వాహనాలు వాడకం

**ఎలమంచిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
పట్టణంలోని ద్విచక్ర వాహనాలతో మైనర్లు వేగంగా దూసుకుపోతున్న పోలీస్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు పెరుగుతూ ఉన్న మైనర్లు, త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడిపే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. ముఖ్యంగా పోలీస్ అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్ మీరే దృష్టి పెడుతున్నారు తప్ప మైనర్లు ద్విచక్ర వాహనాలను నడుపుతున్న త్రిబుల్ రైడింగ్ వెళుతున్న పట్టించుకోకపోవడం వల్లే ప్రమాదాలు ఇంకా ఎక్కువగా జరుగుతున్నాయని పలువురు విశ్లేషిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మారుమూల గ్రామాలలో కాకుండా పట్టణములోనే ఆదివారం మైనర్ ద్విచక్ర వాహనంపై పాత జాతీయ రహదారిపై వెళ్తున్న దృశ్యం కెమెరాకు చిక్కింది. ఒక ప్రక్కన మైనర్లు త్రిబుల్ రైడింగ్ పై కేసులు నమోదు చేస్తున్నామని పోలీస్ అధికారులు చెబుతున్న మరి ఇక్కడ మైనర్లు ఎందుకు వాహనాలు నడుపుతున్నారు. పాత జాతీయ రహదారి రూరల్ పోలీస్ స్టేషన్ నుండి పోలిమేరమ్మ గుడి మధ్యలో ట్రాఫిక్ పోలీసులు, పట్టణ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు ప్రమాదాల భారీ పడకుండా ఉండాలి అంటే నిఘా ఎంతైనా పెంచవలసిన అవసరం ఉందంటున్నారు.





## ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు,, భారీగా జరిమాణాలు..

- ప్రమాదాలు జరుగుతున్నప్పుడే గుర్తుకు వస్తున్న నిబంధనలు

**ఎలమంచిలి, డిసెంబర్ 25 ,ప్రభాతవార్త:**
పట్టణంలో పాత జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఉదయం విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వారిని గుర్తించారు. వీరిలో ఇద్దరికీ 5.035 రూపాయలు, ఐదుగురికి 1035 రూపాయలు చొప్పున జరిమానా విధించారు. రాష్ట్ర డ్రైవింగ్ చేస్తున్న పలువురు యువకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ వాహనాలు నడిపేవారు తప్పకుండా నిబంధనలను పాటించాలని సూచించారు. పట్టణములో ఈ మధ్యకాలంలో ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. వాహనాలు ప్రమాదాలు జరిగినప్పుడే పోలీసు అధికారులకు ఆగమేఘాల మీద ఉదయాన్నే తనిఖీల్లో నిర్వహిస్తున్నారు. త్రిబుల్ రైడింగ్, మైనర్ వాహనాలు నడుపు చున్నారు. వీరి మీదే ప్రధానంగా దృష్టి పెట్టాలి అని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా పట్టణ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని పలువురు కోరుతున్నారు.



ong-8_ong-8.qxd 12/26/2025 12:56 AM Page 1



## సిపిఐ నేత మంగరాజు గారి సేవలు మరువలేనివి

**ఏటపాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



సీపీఐ నేత కామ్రేడ్ కందుకూరి మంగరాజు సేవలు మరువలేనివని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో సిపిఐ నాయకులు, మాజీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,స్వర్గీయ అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు వర్ధంతి సందర్భముగా అయన స్థూపానికి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. ముందుగా ఆయన స్థూపం వద్ద సీపీఐ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు, కుటుంబ సభ్యులు ఆయన కుమారుడు కందుకూరి సుధీర్ చంద్ర, సీపీఐ బృందం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్య ల పై పోరాడినా నేతని, పోలవరం నిర్వాశితుల సమస్య లపై తను చివరి వరకు పోరాడినా వ్యక్తి మంగరాజు అని, అయన మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. నిత్యం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టీ వారికి న్యాయం జరిగే వరకు ప్రజల కోసం నిలబడి వారి పక్షాన పోరాడేవారని, అంతే కాకుండా నిర్వాసిత సమస్యలు, పై ధర్నాలు చేపట్టి వారికి న్యాయం జరిగేలా పోరాడేవారన్నారు. అటువంటి నాయకులు మన మధ్యలేకపోవడం దురదృకరమని మండలా సీపీఐ నాయకులు అన్నారు. సిపిఐ పార్టీ కి అయన తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, ఎంపీటీసీ కంటే రాజు, మండల కార్యదర్శి ఎలీషాల, నాగరాజు, వల్లభ నేని సత్యనారాయణ, వరదా బ్రహ్మం, కందుకూరి సూర్య నారాయణ, ముసునూరి వెంకన్న బాబు, ఏడిద సుబ్బారావు, పూస రాఘవులు, గడ్డం వెంకటేశ్వర్లు, వెంకట రత్నం, సవలం శ్రీకాంత్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బోంద్రు గూడా గ్రామంలో ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం

**ముంచంగిపుట్టు డిసెంబర్ 25 (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పనస పుట్టు పంచాయతీ బొంద్రూగూడ గ్రామంలో గురువారం హిందూ సమ్మేళన కార్యక్రమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య వక్తగా చుక్క. సోమేశ్వరరావు (ఆర్ఎస్ఎస్ విశాఖ విబాగు సేవా ప్రముక్) హాజరై దేశ రక్షణకు ఆర్ఎస్ఎస్ యొక్క పాత్ర, పంచ పరివర్తన నియమాలు విస్తృతంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎస్ఎస్ మరియు వివిధ క్షేత్రాల కార్యకర్తలు మండలంలోని అన్ని పంచాయతీల నుండి హిందూ బంధువులు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, తమర్భ, జయరాం, శ్రీమతి. స్వాబి.పద్మ , శ్రీ.జాల. దామోదరం,జుర్లోయి.అర్జున్, గ్రామ పెద్దలు దొర.గురు,జల.మంగు. వీకేపి కార్యకర్తలు జన్నీ. జగన్నాథం,బలోక్ దొర, ఎస్ఎస్ఎఫ్ మండల కన్వీనర్.కిముదు.రఘునాథ్. కిల్లో. బుధుమండల ధర్మ ప్రచారకులు పాల్గొని సమష్టి కృషితో సమ్మేళనం విజయవంతం చేశారు.



## ఐ పోలవరం వద్ద ఘోర రోడ్ ప్రమాదం..

### - ప్రమాదంలో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు మృతి

**రంపచోడవరం డిసెంబర్ 25 ప్రభాతవార్త**





క్రిస్మస్ సందర్భంగా ఇంటికి వెళుతున్న ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. మృతులిద్దరూ కోనసీమ పరిధిలోని పి. గన్నవరం, కాట్రేనికొండ మండలాలకు చెందినవారు.రంపచోడవరం మండలం ఐ పోలవరం వద్ద బుధవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు మృతి చెందినట్లు రంపచోడవరం ఎస్సై వెంకట్రావు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా చింతూరు మండలం నుండి రంపచోడవరం మీదగా అమలాపురం వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు తెలిపారు. మృతులు కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం చాకల పాలెం గ్రామానికి చెందిన గెడ్డం సందీప్ (30), కాట్రేనికోన మండలం మల్లంకూరు గ్రామానికి చెందిన పెయ్యిల విద్యాసాగర్ (28). వీరు చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి, పెద్ద సీతనపల్లి పంచాయతీలో కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గోకవరం నుంచి రంపచోడవరం వైపు వస్తున్న కార్ ను ఎదురుగా బలంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రంపచోడవరం పోలీసులు తెలిపారు.

## శతాబ్ద చరిత్ర గల చర్చిలో క్రిస్మస్ వేడుకలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త**




రాజవొమ్మంగి మండలంలో గురువారం అన్ని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. 100 సం. చరిత్ర గల జడ్డంగి సెయింట్ పీటర్ లూదరన్ చర్చి క్రిస్మస్ వేడుకలు రాత్రి జరిగాయి. ప్యారిస్ పాస్టర్ రెవ రెండ ఎన్. ప్రవీణ్ క్రీస్తు జననం సందర్భంగా కేక్ ను కట్ చేసి పంచారు. సండే స్కూల్, యూత్ వారు వాక్యాలను వేడుకల్లో చదివి క్రీస్తు సందేశాన్ని వివరించారు. చిన్నారులు వివిధ కార్యాక్రమాలను నిర్వహించారు.

## పాడేరులో ఘనంగా వాజ్ పేయ్ శత జయంతి కార్యక్రమం

**పాడేరు,డిసెంబర్25, ప్రభాతవార్త:**



భారత రాజకీయాల్లో అజాతశత్రువుగా, గొప్ప వక్తగా, సున్నిత మనస్కుడైన కవిగా అటల్ బిహారీ వాజ్‌పేయి ముద్ర చెరిపివేయలేనిదనీ బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్ అన్నారు, గురువారం పాడేరు బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి నందోలి ఉమ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అటల్ బిహార్ వాజి పేయ్ శత జయంతి కార్యక్రమం లో అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల వెంకటరమణ, సీనియర్ నాయకులు సల్ల రామకృష్ణ, లకే భాస్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, జిల్లా మహిళ నేత కేజియా రాణి తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రిత పిల్లలకు రగ్గులు పంపిణీ చేసిన సురేష్ కుమార్

**పాడేరు,డిసెంబర్25, ప్రభాతవార్త:**



పాడేరు మండలం గుడివాడ వీధిలో ఉన్నటువంటి అనాథసరణలయంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహన కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ రగ్గులు,పెన్నులు,పెన్సిల్లు, బిస్కెట్లు, బిల్లలు గురువారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లు తామర మూర్తిబాబు,కొంతెలి వెంకట ప్రసాద్,వి రమేష్, చంటిబాబు,బైరగి మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగ

**గూడెం కొత్తవీధి,డిసెంబర్ 25 (ప్రభాతవార్త)**



మండలంలోని వంచల పంచాయతీ అడగారపల్లి గ్రామంలో క్రిస్మస్ పండగను వేడుకల ఘనంగా పాస్టర్ అరడ చిన్నబ్బాయి ఆధ్వర్యంలో ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సువార్తికులు కూడా మధుకుమార్ ప్రజలను ఉద్దేశించి క్రిస్మస్ యొక్క విశిష్టతను ప్రజలకు తెలియపరిచారు.క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించుట అని అర్థము లోకరక్షకుడైన క్రీస్తు పాపములచేత నశించిన మానవులను తన సిలువ బలియాగము ద్వారా రక్షించడానికై ఈ లోకములో జన్మించిన తరువాత జ్ఞానులు వచ్చి ఆయనను పూజించిన సంఘటణలోనుంచి ఈ క్రిస్మస్ పుట్టింది.క్రీస్తే లోకరక్షకుడని విశ్వసించి ఆయనను పూజించడం,ఆయనిచ్చే రక్షణ గురించి ఇతరులకు ప్రకటించడం క్రిస్మస్ పుట్టుక వెనుక ముఖ్య ఉద్దేశ మైయుందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు లోత గంగరాజు,సింహాచలం, సంఘాస్తులు గ్రామపెద్దలు అతిధులతో ఆనందంగా పాల్గొన్నారు.

## వైభవంగా హిందూ ఆధ్యాత్మిక సమ్మేళన ర్యాలీ

### - పాల్గొన్న మహోజ్వల ఆశ్రమం వ్యవస్థాపకులు భగవాన్ శ్రీ బాబా మహాదేవ్

**పాయకరావుపేట,డిసెంబర్ 25, ప్రభాతవార్త:**



మండలంలోని మంగవరం గ్రామంలో హిందూ సమరసతా సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం హిందూ సమ్మేళనం ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మహోజ్వల ఆశ్రమం వ్యవస్థాపకులు భగవాన్ శ్రీ బాబా మహాదేవ్ ముందుగా ఆ గ్రామంలో కొలువైన శ్రీ నూకంబికా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. గ్రామంలో సుమారు వెయ్యి మంది భక్త జనాలతో వైభవోపేతంగా నిర్వహించిన హిందూ సమ్మేళన ర్యాలీ ఆద్యంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నది. హిందూ సమ్మేళన ర్యాలీ సందర్భంగా నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాల్లో భాగంగా భజన భక్తులు,కోలాట బృందాలు చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్త జనాలను అలరించాయి. ఇందులో పరిసర గ్రామాల నుంచి ప్రజా ప్రతినిధులు సహా అశేష భక్త జనాలు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సభా కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో సమరసతా సేవా సంస్థ ప్రతినిధులు జగతా శ్రీనివాస్,దేవరపు ఆనంద్,సర్పంచ్ వంగలపూడి రామారావు,కట్టా వీరబాబు,వేముల రమణ,కొనే శివ పాల్గొన్నారు.

### ప్రాణం తీసిన సెల్ఫోన్ సంభాషణ... అతి సెల్ఫోన్ సంభాషణ.. అనుమానమే పెనుభూతమై..

## మూడున్నర నెలల పాప శిశు సంరక్షణకు తరలింపు:. సిఐ ధనుంజయరావు

**ఎలమంచిలి, డిసెంబర్ 25 ,ప్రభాతవార్త**



పట్టణంలోని టౌన్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధనుంజయరావు తెలిపిన వివరాలు ప్రకారం 24వ తారీఖున ఎలమంచిలి పట్టణం ధర్మవరం సిపి పేట వీధిలో భర్త భార్యను హత్య చేసిన సంఘటన గురించి ప్రాథమికంగా దర్యాప్తు చేసిన తర్వాత భర్త రాకేష్ సింగ్ అదుపులోకి తీసుకుని విచారించగా రాకేష్ సింగ్ కొన్ని సంవత్సరాలుగా నర్సీపట్నం తాళ్లపాలెం స్క్రాప్ షాప్‌లో పనిచేసే ఎలమంచిలి ధర్మవరంలోని ఒక స్క్రాప్ షాపు యజమాని వద్ద పనిచేస్తూ రెండు నెలల క్రిందట ఆ షాపుని తనే చూసుకుంటానని చెప్పి షాపుని నిర్వహిస్తున్నాడని ఈ క్రమంలో అతని భార్యతో రాకేశ్ సింగ్ సెల్ఫోన్లో మాట్లాడవద్దని పలుమార్లు హెచ్చరించినప్పటికీ భార్య వినలేదని,ఈ క్రమంలో బుధవారం మూడున్నర నెలల పాపకు డైపర్స్ కొనుగోలు కోసం పట్టణంలోకి రాగా తిరిగి దుకాణం వద్దకు వచ్చేసరికి భార్య సెల్ఫోన్లో మాట్లాడుతుండడం గమనించి ఇద్దరి మధ్య ఘర్షణ చెల్లరేగి రాకేష్ ఇక వదిలించుకోవాలని ఉద్దేశంతో స్క్రూ డైవర్ తో పలుమార్లు దాడి చేసినట్లు , వెంటనే దుకాణ యజమానికి విషయం తెలియజేసి వారి సహాయంతో భార్యను ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స చేస్తున్న సమయంలో భార్య మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు.నిందితుడు ప్రాథమికంగా నేరాన్ని అంగీకరించడంతో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఎన్టీఆర్ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు తెలిపారు. బంధువులు వచ్చిన తర్వాత వారి సమక్షంలోనే శవపంచినామా జరుగుతుందని తెలిపారు. పసిపాపను శిశు సంక్షేమ శాఖ వారికి తాత్కాలికంగా అప్పచెప్పినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సావిత్రి, ఏఎస్ఐ పాల్గొన్నారు.

## టిడిపి పార్లమెంట్ సెక్రటరీగా పప్పు శ్రీను

**చోడవరం, నవంబర్ 25, ప్రభాతవార్త:**



అనకాపల్లి జిల్లా టిడిపి పార్లమెంట్ సెక్రటరీగా పప్పు శ్రీను ను నియమిస్తూ మంగళగిరి పార్టీ ఆఫీస్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి ఈ సందర్భంగా చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజును మర్యాదపూర్వకంగా పార్టీ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా పప్పు శ్రీను మాట్లాడుతూ పార్టీ నన్ను నన్ను నమ్మి పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే రాజుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కష్టపడి పని చేసి పార్టీకి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేస్తానని కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, మాజీ ఏపీపీ కృష్ణవేణి, తెలుగుదేశం పార్టీ యువ సేన సకురు కోటేశ్వరరావు,నౌడు సుధాకర్, పార్థు, బాలికోనత పాఠశాల చైర్మన్ సత్య సత్తిబాబు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేత పై పెట్టిన పీడీ యాక్ట్ కేసును రద్దు చేయాలి

**రాంబిల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త**



సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు పై పోలీసులు పెట్టిన తప్పుడు పిడి యాక్ట్ ను రద్దు చేయాలని సిపిఎం ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు, గురువారం సిపిఎం మండల కార్యదర్శి జి. దేవుడు నాయుడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు, అప్పలరాజు పేద ప్రజలు, కార్మికులు, రైతుల అభ్యున్నతి కోసం అనునిత్యం పనిచేస్తున్న ఆయనపై ఇటువంటి తప్పుడు కేసులు పెట్టడం భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు, అప్పలరాజును విడుదల చేయాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో మనుస్మృతి దహన్ దివస్ కార్యక్రమం

**నర్సీపట్నం,డిసెంబర్ 25,ప్రభాతవార్త**

నర్సీపట్నం పట్టణంలోని అబీద్ సెంటర్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద గురువారం బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో మనుస్మృతి దహన్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డా.బి.ఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ, భారతదేశంలో సామాజిక అసమానతలు పెరగడానికి మనుధర్మ శాస్త్రం ప్రధాన కారణమని విమర్శించారు. మను అనే బ్రాహ్మణుడు రచించిన ఈ గ్రంథం ద్వారా మనుషుల మధ్య కులాలను సృష్టించి, సమాజంలో విభేదాలు రెచ్చగొట్టారని తెలిపారు. నర్సీపట్నం పట్టణంలో గత ఐదు సంవత్సరాలుగా బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిరంతరంగా జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. అంబెడ్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం అనే సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక నాయకులు బొట్టా నాగరాజు, కొల్లు గంగాధర్, నాగేశ్వరావు, ఈశ్వరరావు, అప్పలనాయుడు, సూరిబాబు, బుల్లిబాబు, రాజకుమార్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనదారులకు కౌన్సెలింగ్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆదేశాల మేరకు అనకాపల్లి పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలలో మార్పు తీసుకు రావడమే లక్ష్యంగా గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట నారాయణ ఆధ్వర్యంలో, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏఎన్ పి ఆర్ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తేది.24.12.2015 న 36 మంది వాహనదారులను గుర్తించి, చలానాలు జారీ చేయడం జరిగింది వారికి గురువారం ప్రత్యేక కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పించారు . పట్టణంలో ఏర్పాటు చేసిన ఆధునిక ఏ ఎన్ పి ఆర్ కెమెరాల ద్వారా హెల్మెట్ లేకపోవడం, సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిని సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ మాట్లాడుతూప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలి. మీ ప్రయాణం సురక్షితంగా ఉండాలన్నదే జిల్లా పోలీసు యంత్రాంగం యొక్క ఆకాంక్ష ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించి, అతి వేగాన్ని నియంత్రించుకోవాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనం పై కల్కి అవతారుడు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తం గా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా 10వ రోజు గురువారం ఉదయం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో నిత్య పూజా కార్యక్రమములు నిర్వహించిన తర్వాత శ్రీదేవి భూదేవి సమేత కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను అశ్వ వాహనము పైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ సర్వాంగ శోభితంగా అలంకరించి మేళతాళములతోనూ భాజా భజంత్రీలతోనూ స్వామివారి మాడవీధులలో తిరువీధి సేవ నిర్వహించారు. తరువాత గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద విశేష ప్రసాద నివేదనలు పూర్తిచేసి తిరుప్పావై లోని నోత్తుచ్చు వర్గం పుగుగ్గిన అమ్మనాయ్ 10వ రోజు పాశురముతో ప్రత్యేక హారతులు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకు ప్రసాద వినియోగము నిర్వహించారు.

## పేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పాయకరావుపేట డిసెంబర్ 25, ప్రభాతవార్త :**




యేసు పుట్టినరోజు సందర్భంగా పట్టణం సహా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోని రోమన్ క్యాథలిక్, పెంతెకోస్తు, ఆంధ్ర బాప్టిస్ట్,లూథరన్ తదితర క్రీస్తు చర్చలు, ప్రార్థన మందిరాల్లో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చర్చిలు ప్రార్థన మందిరాల్లో పాస్టర్లు, క్రీస్తు మత పెద్దలు ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని క్రైస్ట్ ఫర్ ది ఇంటీరియర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ డానియల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన టిడిపి నేతలు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్ల విలియం కేరి, మండల టిడిపి అధ్యక్షులు చించలపు పద్దు,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు సహా ప్రజా ప్రతిథులకు ఇంటీరియర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, చర్చి పాస్టర్ బిషప్ డానియల్ సహా సంఘ పెద్దలు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చర్చిలో పాల్గొన్న విశ్వాస భక్తులు,సంఘ పెద్దలు పలువురు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేములపూడి అప్పారావు నియోజకవర్గ క్రిస్టియన్ అధ్యక్షులు నెలపర్తి నాగేశ్వరరావు,దళిత సంఘాల నాయకులు, నెలపర్తి అర్జున్, టిడిపి నాయకులు మోస సతీష్,పట్ట ఐఏపీ ఈపీడీసీఎల్ ఉద్యోగి సాంబార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా సుపరిపాలన దినోత్సవం

**నర్సీపట్నం,డిసెంబర్ 25,ప్రభాతవార్త**



భారతరత్న అవార్డు గ్రహీత, దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి జన్మదిన సందర్భంగా నర్సీపట్నం బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం భారతీయ జనతా పార్టీ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటిగా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు శీరంరెడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి భారతీయ జనతా పార్టీ స్థాపకుల్లో ఒకరిని, ఆర్ఎస్ఎస్లో చేరి భారత స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గని జైలు పాలయ్యారని, ఈయన మొదటిగా 1996లో తొలిసారిగా భారత ప్రధాని మంత్రి బాధ్యత తీసుకొని దేశాన్ని ప్రగతి పదం పథంలో నడిపించారని చెప్పారు. అనకాపల్లి జిల్లా ఓబిసి అధ్యక్షులు కిల్లాడ సత్యనారాయణ మాట్లాడుతూ అటల్ బిహారి వాజపేయి భారతదేశానికి దొరికిన అద్భుతమైన రత్నమని ఆనాడు ఆయన వేసిన పునాది ఈరోజు దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఒక వెలుగు వెలుగుతుందన్నారు. ఈయన జన్మదినం సందర్భంగా అటల్ బిహారీ వాజపేయి జీవితంపై యువతి యువకులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో విజేతలైన ముగ్గురికి బహుమతులు అందజేయడం జరిగింది.మొదటి బహుమతి ఎల్. ఉషారాణి, రెండవ బహుమతి డి.చిన్నతల్లి, మూడవ బహుమతి ఎం.మాధవిలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు బోలెం అప్పన్న దొర, నిద్ర శ్రీను, మర్రి నాయుడు, సబ్బి కుమారస్వామి, సీనియర్ నాయకులు బోలెం శివ, బీజేవైఎం నాయకులు గవిరెడ్డి త్రినాథ్, డిడియుజికేవై ఇన్చార్జ్ ఎస్.సాయి మోహన్, ఎర్రినాయుడు, అడిగిర్ల రాంబాబు, యువతీ యువకులు నాయకులు పాల్గున్నారు.

## బాక్సింగ్ కోచ్‌గా ఉద్యోగం పొందిన నేషనల్ బాక్సర్ కృష్ణవేణి

**నర్సీపట్నం,డిసెంబర్ 25,ప్రభాతవార్త**



నేషనల్ బాక్సర్ కే.కృష్ణవేణి బాక్సింగ్ కోచ్గా ఉద్యోగం సాధించారు. స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్లో ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్గా నియామకమై శాప్ ఆఫీసులో నియామక పత్రంను అందుకున్నారు. ఒంగోలులోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీలో ఖాళీ ఏర్పడటం వలన ఆమె గత నెలలో ఇంటర్వ్యూలో పాల్గనగా ఈ ఉద్యోగం లభించింది. 14కి పైగా నేషనల్స్, 1 వరల్డ్ చెస్ బాక్సింగ్ గోల్డ్ మెడల్ సాధించింది. అలాగే 15కి పైగా స్టేట్లో 10కు పైగా గోల్డ్ మెడల్స్ సాధించింది. ప్రభుత్వ బాలికల హైస్కూల్లో చదువుకుని బాక్సింగ్ నేర్చుకోవడం ప్రారంభించింది. తండ్రి శ్రీను వ్యవసాయం, టైల్స్ వంటి చిన్న చిన్న పనులు చేసుకుంటూ కూతురు కృష్ణవేణిని బాగా ప్రోత్సహించేవారు. ఆయన కూడా కరాటే వంటి వాటిలో నేర్చుకుని మానేశారు అలా ఆయన కుమార్తెకు బాక్సింగ్లో మంచి స్థానం సంపాదించాలనే నింజాస్ అకాడమీ అబ్బు వద్ద జాయిన్ చేసి ఎంతో కష్టపడి శిక్షణకు పంపేవారు. కృష్ణవేణి ఢిల్లీ, మణిపూర్, కేరళ, పంజాబ్, కోలకత్తా, హర్యానా, మహారాష్ట్ర, పూణే, జమ్మూ, చెన్నై, చండిగడ్, వంటి ఇంకా అనేక రాష్ట్రాలకు టోర్నమెంట్లకు వెళ్లి అనేక విజయాలు సాధిస్తూ వచ్చింది.స్టూడెంట్ గా నేర్చుకుని ఒక ఖేలో ఇండియా కోచ్గా ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, అకాడమీ మెంబర్లు, కోచ్ లు కృష్ణవేణిని ప్రత్యేకంగా అభినందించారు

## ప్రజల సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం: సూర్యచంద్ర

**నర్సీపట్నం,డిసెంబర్ 25,ప్రభాతవార్త**



నర్సీపట్నం నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకెళ్లేందుకు జనసేన పార్టీ మరింత ప్రజాస్వామ్యబద్ధమైన విధానాన్ని అమలు చేస్తోందని, ఇందులో భాగంగా ఇకపై ప్రతిరోజూ జనావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర వెల్లడించారు.నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి లోని రామారావు పేటలో ఉన్న నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జనావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు వంటి అంశాలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. జనసేన పార్టీ ప్రజల నుంచి పుట్టిన పార్టీ, ప్రజలే మా బలమని, వారి సమస్యలు వినడమే కాకుండా, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం చేయడమే మా ధ్యేయమని పేర్కొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## స్వర్గీయ బైరెడ్డి సేవలు చిరస్మరణీయం



నెల్లిమర్ల, డిసెంబర్ 25, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ స్వర్గీయ బైరెడ్డి సూర్యనారాయణ సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు అన్నారు. స్వర్గీయ బైరెడ్డి సూర్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బైరెడ్డి కళ్యాణమండపం ఆవరణలో ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి పార్టీ నాయకులు, కుటుంబీకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగేశ్వరరావు, లీలావతి దంపతుల ఆధ్వర్యంలో కడగల ఆనంద్ కుమార్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు బైరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన మాట్లాడారు. స్వర్గీయ బైరెడ్డి సూర్యనారాయణ నైతిక విలువలు, రాజనీతితో రాజకీయం చేసి విలక్షణమైన వ్యక్తిగా గుర్తింపు సాధించారని అన్నారు. నెల్లిమర్ల గ్రామ పంచాయతీ అభివృద్ధికి, తెలుగుదేశం పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు చిరస్మ రణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఆనంద్‌కుమార్, రాజారావు, అప్పలనాయుడులతోపాటు బైరెడ్డి కుమారుడు నాగేశ్వరరావు, లీలావతి, పార్టీ నాయకులు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), వానపల్లి వీరభద్ర రావు, మజ్జి ఆదినారాయణ, ముడిమంచి లక్ష్మణరావు, గురాన అసిరి నాయుడు, గురాన చక్రధర్, నడిపేన నారాయణరావు, బైరెడ్డి సతీష్, బొద్దూరు రామచంద్రరావు, బోలే కృష్ణమూర్తి, చందక చిరంజీవి, బైరెడ్డి రమణ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి వితరణ..



చీపురుపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలోని జి.అగ్రహారంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పూర్ణ పుష్కలాంబా సమేత అయ్యప్ప స్వామి వారి సన్నిదాన నిర్మాణ కార్యక్రమానికి చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్ దంపతులు 10000 విరాళం గురువారం నిర్వాహకులకు అందజేశారు. నిర్వాహకులు బురాడ గురునాయుడు, వార్డ్ మెంబర్ బురాడ మహేష్ వార్డ్ మెంబర్ తలచిట్ల రాము, గురుస్వామీ జి. సంతు, సీర రవి బొత్స మధు, ఎం. కాశీ, పెద్దిరాజు పాల్గొన్నారు.

## ఏసు నామంలో రక్షణ పొందాలి... మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్..



చీపురుపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఏసుప్రభు నామస్మరణతో ప్రతి ఒక్క భక్తులు రక్షణ పొందాలని మాజీ పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. గురువారం క్రిస్టమస్ వేడుకల సందర్భంగా పట్టణంలోని ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్‌లో క్రిస్మస్ సంబరాల్లో మాజీ ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్‌తో పాటు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. చీపురుపల్లి పట్టణంలోగల ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో చర్చ్ కమిటీ పెద్దల ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీని వాస నాయుడు, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, సంఘ పెద్దలు, పాస్టర్ ధర్మారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన నాయకులు కోట్ల కృష్ణ, గవిడి సురేష్, సంఘం పెద్దలు సత్య నారాయణ రెడ్డి, కిషోర్, బుజ్జి మాస్టర్, స్వయంకృషి దాలమ్మహంతి ఉమా, తిరుమల, పాల్గొన్నారు.

## 30న రామతీర్థంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమం



నెల్లిమర్ల, డిసెంబర్ 25 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి సందర్భంగా 30న రామతీర్థంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకులు జ్యోతిప్రసాద్ తెలిపారు. సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో ప్రతీ ఏటా జరిగే గిరి ప్రదక్షి ణ కార్యక్రమంలో ఈసారీ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. రామతీర్థం ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5గంటల నుండి 7.30గంటల వరకు ఉత్తర ద్వార దర్శనాలు వుంటాయని, శ్రీరామస్వామి వారి దర్శనం చేసుకోవచ్చునని చెప్పారు. తర్వాత కొండ మెట్ల వద్ద మెట్లోత్సవం నిర్వహించి, గిరిప్రదక్షి ణ ప్రారంభమవుతుందని తెలిపారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఆలయ అర్చకులు కరపత్రాలు ఆవి ష్కరించారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి తిరుమరెడ్డి శ్రీనివాసరావు, అర్చకులు గొడవర్తి నరసింహాచార్యులు, ఖండవిల్లి కిరణ్, రామ్ గోపాల్, కార్యాలయ, సూపరెంటెండెంట్ రామారావు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బొబ్బిలి డిసెంబర్ 25 ప్రభాతవార్త



క్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా మహారాణి పేటలో ఉన్న సైన్స్ ఆండ్రూస్ లూథరన్ చర్చ లో చర్చ డెలిగేట్స్ జేసి రాజు మాస్టర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రార్థనలు నిర్వహించారు. గురువారం క్యారెట్ సర్వీస్, సంధ్య క్రిస్టమస్ వేడుకలు పాస్టర్ రెవరెండ్ జాన్ విక్టర్ నిర్వహించారు. క్రీస్తు విశ్వాసకులు సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విశ్వాస ప్రార్ధనలు గావించారు. సిపిఎం చర్చిలో రెవరెండ్ వి.విజయ్‌కుమార్ ఏ.మోహన్‌రావు రెవరెండ్ ఆర్ అశోక్ పాస్టర్ వై.మోసెస్ కృపా రావు ఎస్.డానియల్ డి.కృష్ణ ఆధ్వర్యంలో క్రీస్తు పుట్టినరోజు వేడుకలు నిర్వహించి సంఘ సభ్యులు క్రీస్తు బోధనలు చేశారు. ఆరాధనతో పాటు క్రీస్తు సందేశాలను బోధించి సంఘ సభ్యులు భావితరాల పిల్లలు కూడా క్రీస్తు జన్మదినం నిర్వహించాలని విజయ్‌కుమార్ తెలియజేశారు. ప్రార్ధనలలో తెలుగు దేశం పార్టీ బొబ్బిలి పట్టణ చైర్మన్ గెంబలి శ్రీనివాసరావు, సిసింద్రీ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## గరివిడిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గరివిడి డిసెంబర్, 25 ప్రభాతవార్త



గరివిడి పట్టణంలో గల బాప్టిస్ట్ చర్చ్‌లో క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తం గా క్రైస్తవులు ఆనందంగా జరుపుకునే క్రిస్మస్ పండుగను గరివిడిలో కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చర్చ్‌లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. స్థానిక పాస్టర్ ఆర్.దాసుబాబు యేసుక్రీస్తు జననం, ఆయన బోధించిన సన్మార్గం, ప్రేమ, శాంతి, ఒకరి పట్ల ఒకరు ప్రేమతో జీవించాలనే సందేశాన్ని భక్తులకు వివరించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. చర్చ్ అధ్యక్షులు ఏ.రామారావు, కార్యనిర్వాహక సభ్యులు వై.ప్రసాద్ రావు, కె.కిరణ్ కుమార్, జి.పి గాంధీ, సుమతి బాయ్, కిరణ్, నతానీల్ తదితరులు పాల్గొన్నారు.


## టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా తాడ్డి సత్యనారాయణ..



నెల్లిమర్ల, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నెల్లిమమ్మండలం రామతీర్థం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు తాడ్డి సత్యనారాయణను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో పనిచేస్తున్న సత్యనారాయణకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. తనకు ఈ అవకాశం కల్పించినందుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు, టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జునకు, నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి బంగార్రాజుకు, అలాగే సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, గేదెల రాజారావు లకు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం వల్ల తనపై మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ పటిష్టానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సత్యనారాయణ అన్నారు. సీనియర్ నాయకుల సలహాలను తీసుకుంటూ ముందుకు వెళతానని అన్నారు. కార్యకర్తలు తనకు సహకరించాలని అన్నారు.

## జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులుగా వెంపడాపు



గరివిడి డిసెంబర్, 25 ప్రభాతవార్త

విజయనగరం పార్లమెంటు నియోజకవర్గ టిడిపి ఉపాధ్య క్షుడుగా గరివిడి మండలం కోనూరుకి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు, మాజీ సర్పంచ్ వెంపడాపు రమణ మూర్తి నియామకం అయ్యారు. రమణ మూర్తికి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నియమించడం పట్ల మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. కాగా తనకు విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షుడుగా నియామకం చేయడం పట్ల చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు తదితర అగ్రనాయకత్వంకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా లోక రక్షకుడు యేసుప్రభు క్రిస్మస్ వేడుకలు



రామభద్రపురం, డిసెంబర్, 25 ప్రభాతవార్త

ఈదినము పరిశుద్ధమైన దినము క్రైస్తువులకు వేడుక దీనమని పాస్టర్ రెవరెండ్ ఎస్ఐ.సురేష్ అన్నారు. బాప్టిస్ట్ చర్చ్ క్రైస్తువులు అందరు ప్రార్ధనలు చేసిరి యువకులు భక్తి గీతాలు ఆలపించిరి లోక రక్షకుడు యేసు ప్రభు జన్మద్నిన ప్రముఖ్యతను కొనియాడిరి అందరు కలిసి సర్వ లోక రక్షకుని స్తుతించి ధ్యానించిరి నిన్నటి దినమున అరికాతోట గ్రామంలో క్రైస్తవ స్త్రీలు, పురుషులు, యువకులు ఘనంగా ర్యాలీ నిర్వహించిరి అందరు పరిశుద్ధ దేవుని పాటలు పాడుచు ప్రభువు గురుంచి చాటి చెప్పిరి క్రిస్మస్ రోజు చర్చ్‌లో ప్రార్ధన నిర్వహించారు అనంతరం ప్రేమతో ఒకరి ని ఒకరు ప్రేమ పూర్వకముగా శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## విజ్ఞాన సమాచారకేంద్రం ప్రారంభం

### వావిలాల బాపూజీ స్మారక వ్యవసాయ విజ్ఞాన సమాచార కేంద్రం ప్రారంభం -హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రానాథ్



కురుపాం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీ ృపురం మండలం గొరడ జస్టిస్ గ్రామంలో గురువారం మానవేంద్రనాథ్ వావిలాల బాపూజీ స్మారక వ్యవసాయ విజ్ఞాన సమాచార కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి లాంఛనంగా ప్రారంభించారు. జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడు తూ వ్యవసాయ రంగంలో విజ్ఞానం, సాంకేతికత రైతులకు అందుబాటులోకి రావడం ఎంతో అవసర మని, ఇలాంటి విజ్ఞాన కేంద్రాలు రైతుల అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కళావతి, గ్రంథాలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న హైకోర్టు జడ్జ్ చీకటి మనవేంద్రనాథ్ రాయ్



గరుగుబిల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త

తోటపల్లి గ్రామం, గరుగుబిల్లి మండలం, పార్వతీపురం మన్యంలలో శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ కోదండ రామస్వామి వారిని హైకోర్టు జడ్జ్ చీకటి మనవేంద్రనాథ్ రాయ్ దర్శనం చేసుకున్నారు. ముందుగా వారిని ఆలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారి, ఆలయ ధర్మ కర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు, టి.టి. డి.ఎస్.టి సభ్యులు వారికి స్వాగతం పలికి స్వామి వారి దర్శనం నకు తీసుకువెళ్ళడం జరిగినది. స్వామి వారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు వారి వెంట ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్, విజయనగరం ఎం.బబిత, 2 అడిషనల్ జిల్లా జడ్జ్ పార్వతీపురం ఎస్.దామోదరం ఉన్నారు. ఈ కార్యక్రమం నందు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మార్కొండ పకీరు నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, టి.టి. డి.ఎస్.టి.సభ్యులు డి.పారి నాయుడు, సభ్యులు పాల్గొన్నారు.

## కురుపాంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



కురుపాం, డిసెంబర్25 ప్రభాతవార్త

కురుపాం రావాడ రోడ్డు కూడలిలో ఉన్న గుడ్ సమారిటన్ లూథరన్ చర్చి, దొనక వీధిలో ఉన్న ఇమ్మానియేలు లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ డి.రాజు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రైస్తవ సహోదరి, సహోదురులను ఉద్దేశించి క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను పాస్టర్ డి.రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, డి.జాన్, డి.రాజారత్నం, కోట సుందర సుదర్శన్, డి.ప్రదీప్, డి.జయ కుమార్, అధిక సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌కు జాతీయ స్థాయిలో పాచిపెంట క్రీడాకారులు ఎంపిక



పాచిపెంట, డిసెంబర్25 ప్రభాతవార్త

కాకినాడ జిల్లా పెద్దాపురంలో బుధవారం నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ క్రాస్ కౌంటరీ అతలాటిక్స్ శాంపియన్షిప్క అండర్ 18 బాయ్స్ ఎన్ నిరంజన్ 6 కే యంలో మొదటి స్థానం, అండర్ 18 గర్ల్స్ యు.మహాలక్ష్మి 4 కెయంలో ప్రథమ స్థానం, అండర్ ట్వంటీ మెన్స్ ఎం.హరీష్ మొదటి స్థానం సాధించారు. ముగ్గురు క్రీడాకారులు జాతీయ స్థాయి నిర్వహిస్తున్న అత్తలాటిక్స్ ఛాంపియన్షిప్ ఎంపి కావడం కోచ్ శేఖర్ అభినందించారు. ముగ్గురు క్రీడాకారులు మన్యం జిల్లా పాచిపెంట మండలం పాచిపెంట గ్రామానికి చెందిన వారు. క్రీడాకారులు జనవరి 24న రాంచి జార్ఖండ్లో నిర్వహించిన జాతీయ క్రాస్ కౌంటరీ ఛాంపియన్షిప్‌కు హాజరవుతారని కోచ్ ఎన్ శేఖర్ తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన అట్లాంటిక్ ఛాంపియన్ షిప్‌కు ఎంపీక అయిన క్రీడాకారులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన వెంకన్న ఆలయం



వేపాడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

వేపాడలోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం తిరుప్పావడ సేవ నిర్వహించడంతో భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ధర్మకర్త చిరంజీవి ప్రసాద్ మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారికి అష్టోత్తర గద్యం పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలతో విశేష అలంకరణ చేయగా, నక్షత్ర హారతి ఆకర్షణీయంగా నిర్వహించారు. ఈ సేవలో పాల్గొన్న భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తీర్థప్రసాదాలు స్వీకరించారు. తిరుప్పావడ సేవను తిలకించేందుకు ఎస్.కోట, ఆనందపురం, బాణాది తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి గోవిందా.. గోవిందా" నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమ్రోగించారు.

## వాగ్దేవి విద్యా సంస్థల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కొత్తవలస డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని కొత్తవలస వాగ్దేవి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రాంగణంలో పటు పలు చర్చులో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కొత్తవలస సీఐ శణ్ముఖరావు ముఖ్య అతిథిగా హాజరై సందేశం అందించారు. వాగ్దేవి విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు, కాలేజ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యఅతిథి సీఐ శణ్ముఖరావు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు మంచి విలువలు, సమాజంపై బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు. కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు మాట్లాడుతూ, వాగ్దేవి విద్యా సంస్థలు విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాయని, ఇటువంటి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, మానవీయ విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్స్ తీష్, రాజ్‌కుమార్ సురేష్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మాజీ సమితి అధ్యక్షుడు గంట మృతి



రామభద్రపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక మండల పరిధిలోని భూశాయవలస గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, సాలూరు సమితి మాజీ అధ్యక్షుడు గంట తిరుపతి రావు గత కొన్ని రోజులుగా విశాఖపట్నం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మరణించారు. వెనువెంటనే కుటుంబ సభ్యులు ఆయన మృత దేహాన్ని స్వగ్రామం భూశాయవలసకు తరలించారు. విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చినశ్రీను, పార్లమెంటు సభ్యుడు కలిసెట్టి అప్పలనాయుడు, స్థానిక శాసనసభ్యుడు ఆర్వియస్‌యస్ కే రంగారావు బేబీనాయన, యమ్పీపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామక్రిష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్లు నాయకులు మృత దేహాన్ని దర్శించి ఘన నివాళి అర్పించారు. భూశాయవలస గ్రామ మునసబు దివంగత గంట తమ్మినాయుడు, సత్తెమ్మ దంపతులకు జన్మించిన ఆయన ప్రాథమిక, ఉన్నత విద్య భూశాయవలస రామచంద్రపురంలోనూ పూర్తి చేసి పియుసి విశాఖపట్నం క్రిష్ణా కళాశాలలో చదువుకున్నారు. రాజకీయాల మీద ఆసక్తితో చిన్న వయసులోనే 23సంవత్సరాలకే గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనారు. మృతికి విజయనగరం జిల్లా వెలమ సంఘం, సాలూరు బొబ్బిలి నియోజకవర్గాల ఇరు పార్టీల నాయకులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

## ఉపాధ్యాయుల హక్కుల సాధనే యూ.టీ.ఎఫ్.లక్ష్యం

గరివిడి డిసెంబర్, 25 ప్రభాతవార్త



ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ ధ్యేయమని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎ.సత్య శ్రీనివాసు, జి.పద్మావతి, జిల్లా ఎన్నికల పరిశీలకులు ఎం.రఘునాధ రాజు, మీసాల అప్పలనాయుడు అన్నారు. యూటీఎఫ్ సర్వసభ్య సమావేశం గరివిడిలో గురువారం జరిగింది. సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. యూటీఎఫ్‌గౌరవ సలహాదారునిగా పి.వి. రామయ్య, గౌరవ అధ్యక్షునిగా అల్లం కనకేశ్వరరావు, అధ్యక్ష ఉపాధ్యక్షులుగా కోట్ల రమణ, జి.పద్మజ, పెంకి బాబ్జీ, ప్రధాన కార్యదర్శిగా ఐక్య సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా జి.లక్ష్మణ, కోశాధికారిగా ఎం.వరప్రసాద్ సాంకేతిక సలహాదారునిగా బి.సతీష్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా డి.రాము, ఎ.సత్యశ్రీనివాసు, సూరి శ్రీనివాసరావు, బి.బంగార్రాజు, బి.రాజశేఖర్, ఎం.రవికుమార్, ఆర్.నాగేశ్వర రావు, టి.సంధ్య, కె.వై.శాస్త్రి ఎం.తిరుపతిరావులు ఎన్నికయ్యారు. మండల కార్యదర్శులు ఎం.వి. రమణమూర్తి, వద్దాది శ్రీనివాసరావు, వై.వాసుదేవరావు, జి.ఆర్.ఎల్.లావణ్య, బి.మోహనరావు, ఎన్.హరిబాబు, మహమ్మద్ సఫీనా హుస్సేన్, కె.రవికుమార్, జె.సత్యనారాయణ ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పి.ప్రకాష్, సభ్యులుగా పలువురుని ఎన్నుకున్నారు. ఆరేళ్ళు మండల అధ్యక్షులుగా, గౌరవాధ్యక్షులుగా విధులు నిర్వహించిన ఎం.రవికుమార్, ఎం.సూర్యనారాయణలకు యూటీఎఫ్ నాయకులు దుస్సాలువాతో సత్కరించి సేవలను కొనియాడారు. డిఎస్సి 2025 టీచర్లను జ్ఞాపికలతో ఆహ్వానం పలికి అభినందనలు తెలిపారు. సూరి శ్రీను, సతీష్ కార్యక్రమానికి వందన సమర్పణ చేశారు.

## టిడిపి జిల్లా పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా "మక్కువ శ్రీధర్" ..అభినందనలు వెల్లువ



గజపతినగరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

సీనియర్ టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్‌కు జిల్లా పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పించారు. జిల్లా పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులుగా మక్కువ శ్రీధర్‌ను నియమించారు. దీంతో శ్రీధర్ అనుచర్లలో ఆనందం వెల్లువిరిసింది. గజపతినగరం మండలంలోని నాయకులు, కార్యకర్తలు శ్రీధర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ, అభినందనలతో ముంచెత్తారు. తనకు ఈ పదవి వరించడంలో కీలక పాత్ర పోషించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, కార్యదర్శి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## టౌన్ షాపుల తూనికల్లో మోసాలపై కేసులు : పి.వి.రంగారెడ్డి



సాలూరు డిశంబర్ 25 ప్రభాతవార్త

కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన వ్యాపార కేంద్రాల్లో లీగల్ మెట్రాలజీ తూనికలు, కొలతల శాఖ ఆఫీసర్స్ మెరుపుదాడులు నిర్వహించారు. గురువారం ఉదయం అందులో భాగంగ టౌన్‌లో ఉన్న ఆర్.టి.సి బస్ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఫిష్ మార్కెట్, పెద్దబజార్‌లోని చికెన్, మటన్, చేపల దుకాణాలు అలాగే కిరాణా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫారమ్ కాటాల మోసాలు గుర్తించి 8 కేసులు ఇంకా నిర్ణీత కాలపరిమితిలో కాటాలకు ప్రభుత్వ ముద్రలు వేయించనందుకు 6 కేసులు అలాగే ప్యాకెట్లపై తయారీదారు పేరు చిరునామా లేనందున 5 కేసులు మొత్తం 19 కేసులు బుక్ చేసారు. అలాగే వినియోగదారులను తూనిక, కొలతల్లో మోసం చేస్తే సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. వ్యాపారస్తులు తూనికలు, కొలతలలో తేడాలు లేకుండా సరుకులు విక్రయించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ పి.వి.రంగారెడ్డి హెచ్చరించారు. లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ కె.రత్నరాజు, బి.ఉమాసుందరి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ సర్వీసులను సద్వినియోగం చేసుకోండి..

మక్కువ, డిసెంబర్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలో సాలూరు రోడ్డు రవాణా సంస్థ డిపో మేనేజర్ పి.ఆచారి ఏపీఎస్‌ఆర్టీసీ పార్సిల్, కొరియర్ సర్వీస్‌ను సందర్శించారు. 84 కేంద్రాలలో డోర్ డెలివరీ సదుపాయం ఉన్నాయని అందరూ ఆర్టీసీ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా కళాశీలతో, వినియోగదారులతో మాట్లాడారు. వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వినియోగదారులు డిపో మేనేజర్‌తో మాట్లాడుతూ పార్సిల్ సర్వీసులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మక్కువ నుండి విశాఖపట్నం వెళ్లే ఆర్టీసీ సర్వీసు నిలిపివేశారని ఆ సర్వీసును పునరుద్ధరించమని పలుమార్లు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని ప్రశ్నించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ సాలూరు డిపోకు బదిలీపై వచ్చి కొద్దిరోజులే అయిందని స్థానిక స్థితిగతులు తెలుసుకొని సర్వీసులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం చెముడు రహదారిలో ఉన్న ఆర్టీసీ డిపోను సందర్శించారు.

## కరుణామయుడు 'ఏసుక్రీస్తు' : క్రిస్మస్ వేడుకల్లో 'బొత్స'



గజపతినగరం డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఏసుక్రీస్తు కరుణామయుడుని, ప్రపంచానికి ప్రేమ, శాంతి సందేశం అందించిన దైవదూత ఏసుక్రీస్తు అని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. గంట్యాడ మండలంలోని రామవరం గ్రామంలోనీ ఎంపీపీ పీరుబండి హైమావతి, జైహింద్ కుమార్ గృహంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా అప్పల నరసయ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమ, క్షమ, సేవ మార్గాన్ని చూపిన మహానుభావుడు ఏసుక్రీస్తు అన్నారు. మానవాళి పాప విమోచనార్థం జన్మించి, సత్యం, న్యాయం, కరుణలతో జీవించాల్సిన మార్గాన్ని ఏసుక్రీస్తు ప్రపంచానికి బోధించారన్నారు. మాజీ విజయనగరం సభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్, నారాయణ మూర్తిరాజు, జడ్పిటిసి వర్రీ నరసింహమూర్తి, మండల సురేష్, నాయకులు పాల్గొన్నారు.

## చిన్నయ్య పేటలో ఘనంగా అయ్యప్ప పూజలు

తెర్లాం, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మండలం పరిధిలోని చిన్నయ్యపేట గ్రామంలో గురువారం అయ్యప్ప దీక్షలు చేపట్టిన స్వాములు గురు స్వామి వెన్నెల పకీర్ అధ్యర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ తాము 41 రోజులు దీక్షలు చేపట్టి మకర సంక్రాంతి రోజున జ్యోతి దర్శనం కోసం శబరిమల వెళ్ళానున్నట్లు తెలిపారు. తామంతా ఈ 41 రోజులు భక్తి శ్రద్దలతో సన్నిధానంలో పూజలు నిర్వహించు కుంటామని ఈ సందర్బంగా గురు స్వామి పకీరు తెలియజేసారు.

## ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు అండగా ఉంటాం

### మేమెప్పుడూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలమే ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, డిసెంబర్ 25, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని టిడిపి పార్టీని నమ్ముకున్న ప్రతి కార్య కర్తకు అండగా ఉంటామని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు అన్నారు. గురువారం లక్కవరపుకోటలో గల తన క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు శృంగవరపు కోట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో "నా కార్యకర్త" అనే సమావేశం నిర్వహించిన ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ కార్యకర్తలే టీడీపీ పార్టీకి వెన్నుముక అని ప్రతి కార్యకర్తకి ఎప్పుడు అందుబాటులో ఉంటాము అన్నారు. టాము పదవులు వున్నా లేకున్నా నిత్యం టీడీపీ కార్యకర్తలు గానే పని చేస్తాము అన్నారు. అలాగే సమావేశంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తతో స్వయంగా మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకొని అండగా ఉంటానని భరోసానివ్వడం జరిగింది. మీకు ఏ ఇబ్బందులు ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకు రావాలని.. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల కారణంగా అందుబాటులో లేకపోయిన అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ ద్వారా నన్ను సంప్రదించవచ్చని కార్యకర్త లకు సూచించారు. కార్యకర్తలు తన దృష్టికి తీసుకువచ్చిన కొన్ని సమస్యలను సంబంధిత వివిధ శాఖాధికారులతో అక్కడికక్కడే మాట్లాడడం జరిగింది. పార్లమెంట్ కమిటీలో నూతనంగా నియమితులైన గొరపల్లి రాము (ఉపాధ్యక్షులు), నక్కరాజు చినరాము (ఆర్గనైజింగ్ సెక్రటరీ) అభినందనలు తెలు పుతూ, నాయకులు కార్యకర్తలను మండలంలో కలుపుకొని సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. మంత్రి లోకేష్ పార్టీ కోసం నిరంతరం కస్టపడుతున్నారని ఆయన అడుగుజాడల్లో అందరు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను సత్కరించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గానికి రెండోసారి తెలుగుదేశం పార్టీ అధ్యక్ష స్థానానికి ఎంపికైన కిమిడి నాగార్జున, మొదటిసారి ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన ప్రసాదుల ప్రసాద్‌ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సత్కరించారు. వీరిద్దరి పదవీకాలంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి పథంలో పయనించాలని, తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న సామాన్య ప్రజానీకానికి మేలు జరిగేలా చర్యలుండాలని ఆకాంక్షి ంచారు. కిమిడి నాగార్జున, ప్రసాదుల ప్రసాద్ గురువారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సత్కరించారు. పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, జిల్లాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందే పథకాలన్నింటిలో పార్టీ క్యాడర్‌కు ప్రథమ ప్రాధాన్యత దక్కేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నిర్దేశించారు.

ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ | కర్లాం శాఖ
కర్లాం గ్రామం, చీపురుపల్లి మండలం, విజయనగరం జిల్లా

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా శ్రీ మీసాల శ్రీనివాసరావు వారు సర్వే నెం. 26-1, పెదలింగాలవలస గ్రామం, లావేరు మండలం, రణస్థలం సబ్-డివిజన్, శ్రీకాకుళం జిల్లా వద్ద ఉన్న తమ ఆస్తి యొక్క టైటిల్ డీడ్ (ఎస్ఆర్ఓ - రణస్థలం యొక్క తేది.14.12.2015 నాటి టైటిల్ నెం.2607/2015 యొక్క డాక్యుమెంట్)ను హోమ్‌లోన్ పొందడానికి ఇండియన్ బ్యాంక్, కర్లాం బ్రాంచ్‌లో దాఖలు చేసినారు. సదరు టైటిల్ డీడ్ ఇండియన్ బ్యాంక్, కర్లాం బ్రాంచ్‌లో గల్లంతయినది. సదరుడాక్యుమెంట్ కనుగొనబడలేదు, ఆ ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికితే, దయచేసి దిగువ తెలిపిన చిరునామా నందు గల బ్రాంచ్ మేనేజర్ గారికి అందజేయగలరు.
సం/- బ్రాంచ్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్, కర్లాం బ్రాంచ్, కర్లాం గ్రామం, చీపురుపల్లి మండలం, విజయనగరం జిల్లా.

## కొత్తూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...



కొత్తూరు,డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎన్.ఎన్.కాలనీలో క్రిస్మస్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. స్థానిక పాస్టర్ రమణ ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో లోతుగడ్డ తులసీ వరప్రసాద రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోతుగడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ లోకరక్షకుడైన ఏసుక్రీస్తు చూపిన శాంతి, ప్రేమ, కరుణ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ప్రభువు దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షి స్తూ, క్రైస్తవ సోదరసోదరీమణులకు క్రిస్మస్ శుభా కాంక్షలు తెలియజేశారు. పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదని, తోటివారికి సాయం చేయడమే అసలైన పరమార్థమని చాటుతూ, పాస్టర్ రమణ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు, వస్త్రాల పంపిణీ చేపట్టారు. అతిథుల చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని, క్రీస్తు దీవెనలతో అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవులు, స్థానిక నాయకులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## దోనుబాయిలో ఘనంగా హైందవ శంఖారావం

సీతంపేట, డిసెంబర్25, ప్రభాతవార్త



దోనుబాయిలో ఘనంగా హైందవ శంఖారావం కార్యక్రమం గురువారం నిర్వహించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామీజీ జడ్డు జగ్గారావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. వంద సంవత్సరాల ప్రయాణంలో విజయ గాథలను గుర్తు చేసుకుంటూ హిందూ సమాజం పట్ల ఏకాత్మత భావన స్వధ్నర్మ పట్ల అంకిత భావం వికసించేందుకు హిందూ సమ్మేళనం నిర్వహించడం జరిగిందన్నారు. సర్పంచ్ వెంకు నాయుడు రామానుజున జనార్ధన్ దాస్. యోగేశ్వరరావు. నివేదిత. సన్యాసిరావు. హారిక బాబు రావు. హిమరక రామస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కంచిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

కంచిలి మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. కంచిలి బలియా పుట్టుక కాలనీ శ్రీకాంత్ చర్చిలో, పద్మతుల గ్రామంలో అలాగే జాడపూడి కాలనీలో గల చర్చిలో ఈ పండగలను అంగరంగ వైభవముగా జరుపుకున్నారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకుడు మాజీ ఎంపీపీ కృష్ణారావుచే కేక్ కట్ చేయించి, అనంతరం క్రైస్త సోదరులు దుస్సాల్వా పూలమాలతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోదరులందరికీ పండగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్లు క్రైస్తు సోదరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా అగతముడి అరుణ్‌కుమార్

కొత్తూరు, డిసంబరు 25, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా టీడీపీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొత్తూరు మండలం కుంటి భద్ర గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అగతముడి అరుణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని బుధవారం పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రకటించారు. అరుణ్ కుమార్ తండ్రి, సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ ప్రతినిధి అగత ముడి బైరాగి నాయుడు రాజకీయ రంగంలో చేసిన కృషి కొత్తూరు మండలానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. ఆయన వారసుడిగా రాజకీయాల్లో అడుగుపెట్టిన అరుణ్ కుమార్ కూడా పార్టీ బలోపేతం కోసం కృషి చేసినందుకు, పార్టీ నాయకత్వం ఆయన నిబద్ధతను గుర్తించింది. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ!! పార్టీ అధినేతలకు, ముఖ్యంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు, కింజరాపు కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ శక్తివంతం కావడానికి తనవంతు కృషిని కొనసాగిస్తానని తెలిపారు. కొత్తూరు మండలం నుంచి జిల్లా స్థాయిలో పదవి దక్కడం పట్ల స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

## మాజీ ప్రధాని వాజ్పేయికి ఘనంగా నివాళులు

సంతబొమ్మాళి, డిసెంబర్ 25,ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు దేవల్లి కామయ్య దేపల్లి వానిపేటలో గురువారం వాజ్పేయి చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ మేరుశిఖరం, కార్యకర్తలు స్ఫూర్తి ప్రదాత అని ఈ సందర్భంగా ఆయనను కొనియాడారు. పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓంద్రుజోలలో ఘనంగా ప్రారంభమైన మెగా క్రికెట్ టోర్నమెంట్



కొత్తూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని ఒండ్రుజోల గ్రామంలో మెగా క్రికెట్ టోర్న మెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఎంపిహెచ్ డెవలపర్స్ అధినేత, ప్రముఖ సామాజిక వేత్త, టీడీపీ యువ నాయ కుడు భామిడి రాజు ఆధ్వర్యంలో, ఆయన మాతృమూర్తి స్వర్గీయ భామిడి సుశీల జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ టోర్నీలో ప్రథమ బహుమతిగా రూ.30,000, ద్వితీయ బహుమతిగా రూ.20,000, తృతీయ బహుమతిగా రూ.10,000 అందజేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయ పరిపాలన అధికారి బవన రాంబాబు సంయుక్తంగా ప్రారంభించారు. సీఐ చింతాడ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసి, ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి గెడ్డవలస కమలాకర్, కొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి ఆరబోలు దశరథ, భామిడి సుందర నారాయణ, వావిలపల్లి వెంకటరావు, నిమ్మగడ్డ కుటుంబ సభ్యులు, శ్రీ హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

కొత్తూరు,డిసెంబర్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎన్.ఎన్. కాలనీలో క్రిస్మస్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. స్థానిక పాస్టర్ రమణ ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో లోతుగడ్డ తులసీ వరప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోతుగడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ.. లోకరక్షకుడైన ఏసుక్రీస్తు చూపిన శాంతి, ప్రేమ, కరుణ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ప్రభువు దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, క్రైస్తవ సోదరసోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదని, తోటివారికి సాయం చేయడమే అసలైన పరమార్థమని చాటుతూ, పాస్టర్ రమణ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు మరియు వస్త్రాల పంపిణీ చేపట్టారు. అతిథుల చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.సమాజంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని, క్రీస్తు దీవెనలతో అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవులు, స్థానిక నాయకులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## గణిత ప్రతిభా పరీక్ష పోటీలలో మొదటి స్థానం పి.లిఖిత్



కంచిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

జ్ఞానోదయ కేంద్రం, దూగాన పుట్టుగ వారు నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్ష పోటీలలో మొదటి స్థానం పి.లిఖిత్ (ఆర్కే స్కూల్, కవిటి మండలం) రెండవ స్థానం పాలక వెనిష, ఎంపిపి స్కూల్ పురుషోత్తపురం కంచిలి మండలం. మూడవ స్థానం చక్రమహంతి భవన్ భరద్వాజ్, ఎంపిపి స్కూల్ పురుషోత్తపురం కంచిలి మండలం, ప్రోత్సాహక బహుమతులు కరగాన యోగిత ఎంపిపి స్కూల్ పురుషోత్తపురం, కంచిలి నందు ఎంపిపి స్కూల్ బార్వ పుట్టుగ, కవిటి మండలం. ఎల్ యోగానంద్ ఎంపిపి స్కూల్ పురుషోత్తపురం కంచిలి మండలం, దినేష్ ఎంపిపి స్కూల్ సిర్తిలి, కంచిలి మండలం వి.హర్షవర్ధన్ ఎంపిపి స్కూల్ ముత్యాల పేట కవిటి మండలం. పొందారు. జ్ఞానోదయ కేంద్రం దూగానపుట్టుగలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నిర్వాహకులు గ్రామ పెద్దలు, గ్రామ యువత విజేతలందరికీ మెరిట్ సర్టిఫికెట్లు మెమెంటోలు మరియు నగదు బహుమతులను మొదటి బహుమతి 2222 రూపాయలు, రెండవ బహుమతి 1111 రూపాయలు, మూడవ బహుమతి 555 రూపాయలు ఇచ్చి అభినందించారు. అనంతరం సోంపేట బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు జాక్. జానకమ్మను, కంచిలి మండలం పురుషోత్తపురం లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న నల్లల రవిని ప్రత్యేకముగా నిర్వాహకులు సత్కరించారు.

## ఇనాం భూములను పరిశీలించిన తహశీల్దార్

వంగర, డిసెంబర్ 25, ప్రభాతవార్త



మండల పరిధిలో యున్న సీతారాంపురం గ్రామంలో ఇనాం భూములు విషయమై రైతులతో చర్చించినారు. ఇనాం భూములను స్వయంగా పరిశీలించినారు. ఇనాం భూముల సమస్యను పరిష్కరిస్తామని రైతులకు తెలియజేసారు.

## ఈనెల 30న వైకుంఠ ఏకాదశి

సీతంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

సీతంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ఈనెల 30న వైకుంఠ ఏకాదశి నిర్వహించనున్నారు. ఉదయం మూడు గంటల నుంచి స్వామి వారి అభిషేకం నిర్వహించి భక్తులకు దర్శనాలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తారలి రావాలని ఆలయనిర్వాకులు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని వాజపేయి జయంతి వేడుకలు



### నివాళులర్పించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలను గురువారం స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వాజపేయి చిత్రపటానికి పూలమాలలువేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాజపేయి చేసిన దేశ సేవ, ప్రజాసేవ విలువలతో కూడిన రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. దేశ ప్రధానిగా ఆయన అందించిన సేవలు, చేసిన సంస్కరణలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని వాజపేయి సేవలను స్మరించుకున్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గురువారం ప్రజల నుండి సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా దర్బార్ నిర్వహించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనలో సమస్యలు గాలికి విడిచిపెట్టడంతో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్నాయని, ఈ తరుణంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కృషి పట్ల పలువురు అభినందించారు. ప్రజా ధర్బార్ కు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలతో పాటు రహదారుల సమస్యలు, విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలు ప్రధానంగా ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. దీనితోపాటు రేషన్ కార్డులు, పింఛనులు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు చేపట్టాలని మరియు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వ్యక్తిగత ఫిర్యాదులు కూడా వచ్చాయి. ఈ ఫిర్యాదులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ విధంగా ప్రజాదర్బార్‌లో వినతులు అందుకొని ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ మొట్టమొదటిసారిగా జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు పాలన జ్ఞాపకము వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ కమిటీలో టీడీపీ పార్టీ అధిష్టానం



పాతపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) సిఫార్సు తో అనపాన. రాజశేఖర్ రెడ్డికు పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ (కార్య నిర్వాహణ కార్యదర్శి)గా అవకాశం కల్పించిన శాసన సభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్)కి, నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ బాబుకి, కేంద్ర మంత్రి కింజరాపుమ్మోహన్ నాయుడుకి, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చంనాయుడుకి జిల్లా తెలుగు దేశం పార్టీ నాయకులకు పార్టీ అధిష్టానానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శాసనసభ్యులు మామిడి గోవింద రావు (ఎంజీఆర్) నాపై నమ్మకంతో అప్పజెప్పిన ఈ కీలక బాధ్యతను ఓమ్ము చేయకుండా మండలంలో పార్టీ అభివృద్ధికి పార్టీ సీనియర్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు కార్యకర్తలకు అందరని కలుపుకొని చిత్తశుద్ధితో, అంకితభావంతో, అహర్నిశలు నా సాయ శక్తుల కష్టపడి పని చేస్తాను. జిల్లా, నియోజక వర్గ, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు వివిధ హోదాల్లో ఉన్నటువంటి పెద్దలకు ప్రజాప్రతినిధులకు మనస్ఫూర్తిగా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను.

## జిసిసిలో స్వల్పంగా పెరిగిన అటవీ ఉత్పత్తి మద్దతు ధరలు



సీతంపేట, డిసెంబర్25 ప్రభాతవార్త

గిరిజనులు సేకరిస్తున్న అటవి ఉత్పత్తులు కొనుగోలు మద్దతు ధరను జిసిసి స్వల్పంగా పెంచింది. గతంలో పిక్కతో కిలో చింతపండు రూ.32.40 పైసలు కొనుగోలు చేయగా ప్రస్తుతం కిలో 36 రూపాయలకు కొనుగోలు చేయనున్నారు. నల్ల జీడిపిక్కలు కిలో 18 రూపాయలకు గతంలో కొనుగోలు చేయగా ప్రస్తుతం కిలో 35 రూపాయలకు మద్దతు ధర ప్రకటించారు. కుంకుడు కాయలు గతంలో 30 రూపాయలు ఉండగా ప్రస్తుతం 35 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. ఎండు ఉసిరి పప్పు 80 రూపాయలకు గతంలో కొనుగోలు చేయగా కొత్త ధరలు ప్రకారం 90 రూపాయలకు కిలో కొనుగోలు చేస్తున్నారు. ముసిడికి పిక్కలు 90 రూపాయలు కొనుగోలు గతంలో చేపట్టగా ప్రస్తుతం కిలో వంద రూపాయలు మద్దతు ధర ప్రకటించి పెంచిన ధరలు ప్రాప్తికి గిరిజనుల నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని జిసిసి మేనేజర్ దాసరి కృష్ణ తెలిపారు. కొండ చీపుర్లు. చింత పిక్కలు. ఇన్డుగా పిక్కలు. కరక్కాయలు పాత ధరలకే కొనుగోలు చేయడం జరుగుతుందని వాటి ధరల్లో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పాతపట్నం, డిసెంబర్25 ప్రభాతవార్త

స్థానిక జె.సి.పి ఇ.ఎమ్ చర్చిలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ జి.ప్రసాద్ ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆలపించిన గీతాలు, నృత్యాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జీవితం నేటి తరానికి ఆదర్శం

### రాష్ట్ర బిజేపి కిసాన్ మోర్చా కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు

పాతపట్నం, డిసెంబర్25 ప్రభాతవార్త



మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జీవితం నేటి తరానికి ఆదర్శమని రాష్ట్ర బిజేపి కిసాన్ మోర్చా కార్యదర్శి, పెద్ద లక్ష్మీ మ్మపురం సర్పంచ్ ప్రతినిధి అన్నెపు ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం వాజపేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి కవిగా, రాజకీయవేత్తగా, దౌత్యకారుడిగా పేరుగాంచారని, విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న గొప్ప వ్యక్తి వాజపేయి అని కొనియాడారు. ఆయన ప్రధానమంత్రి ఉన్న కాలంలో పోఖ్రాన్ అణు పరీక్షలు (1998), కార్గిల్ యుద్ధం, ఢిల్లీలాహోర్ బస్సు సేవలు, గోల్డెన్ క్వాడ్రిలాటరల్, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, సర్వ శిక్షా అభియాన్‌లు వంటి చాలా సంస్కరణలు చేపట్టారని తెలిపారు. టెలికాం విప్లవం, ఆర్థిక సంస్కరణలు, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించారని, భారత్ అమెరికా సంబంధాలు బలోపేతానికి ఎనలేని కృషి చేశారని ఉమామహేశ్వరరావు గుర్తు చేశారు.

## క్రీస్తు మార్గం అనుసరణీయం



జలుమూరు,డిసెంబర్25 ప్రభాతవార్త

మండలంలోని పాగోడు చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనముగా జరిపారు. మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, స్థానిక సర్పంచ్ దామ మన్మధరావు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయము అని గురువారం పేర్కొన్నారు. ఎక్స్ ఎంపీపీ బగ్గు రామకృష్ణ మాట్లాడుతూ దేవుడు మనల్ని ప్రేమించాడు ఇది దేవుని వార్తని పేర్కొన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలను బగ్గు రామకృష్ణ, స్థానిక సర్పంచ్ దామ మన్మధరావు తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినము గురించి పరిశుద్ధ ఆత్మ ద్వారా అతను జన్మించాడని అన్నారు. యేసులాగా మన జీవితం కొనసాగాలని సర్పంచ్ అన్నారు. అనంతరం కేకును బగ్గు రామకృష్ణ కట్ చేశారు. సర్పంచ్ బగ్గు గౌతమ్, పాస్టరు ఎల్ కృప వర్మ, స్థానిక ఎంపీటీసీ చందన బాబు, త్రినాధరావు, పిన్నింటి రామకృష్ణ, పాల్గొన్నారు.

## రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించే గొప్ప ముఖ్యమంత్రి దొరకడం ఏపీ ప్రజల అదృష్టం : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆముదాలవలస నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల, అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సంక్షేమ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కూన రవి కుమార్ ముఖ్యమంత్రిని కోరారు. వైద్య నిమిత్తం పలు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని సీఎంకు ఎమ్మెల్యే రవికుమార్ విన్నవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమస్యలను సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట యారగ్నా టిడిపి కన్వీనర్ తిరుమల పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మన్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



సీతంపేట డిసెంబర్25 ప్రభాతవార్త

సీతంపేట మన్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం నుంచే అన్ని చర్చిలో భక్తి శ్రద్ధలతో ఈ వేడుకలు కుటుంబ సమేతంగా జరుపుకున్నారు. సోమగండి ఆర్.సి.యం చర్చిలో ఫాదర్ విద్యాసాగర్ దివ్యబలి పూజ నిర్వహించారు. కోతాం పంచాయతీ బెన్నదుగూడలో రోమన్ కేదలిక్ మిషనరి చర్చ్‌లో ప్రసాద్ మాస్టర్ సమక్షంలో టీడీపీ ఇంచార్జి పడాల. భూదేవి క్రిస్మస్ వేడుకలలో పాల్గొని ప్రసంగించారు. దేవుని వాఖ్యంలో అందరికి వందనాలు చెల్లించుకుంటున్నాను శాంతి, ప్రేమతో అందరూ యేసయ్య చూపిన మార్గంలో నడవాలని, యేసు ప్రభువు ఈ ఏడాది అందరిని కాచి కాపాడి చల్లగా చూడాలని కోరారు.

## సంతబొమ్మాళిలో మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సంతబొమ్మాళి, డిసెంబర్ 25,ప్రభాతవార్త



స్తంతబొమ్మాళి మండలంలో ఉన్న ఏసుక్రీస్తు చర్చిలలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఆయా చర్చిలకు సంబందించిన పాస్టర్లు నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రార్ధనకు వచ్చేవారికి పంచిపెట్టారు. పాస్టర్లు ఉదయం నుంచే ప్రార్ధనలు, బోధలు చేసారు. సంతబొమ్మాళి, బోరుభద్ర, దండు గోపాలాపురం, పిట్టవానిపెట, నౌపడ, మరువాడ, సున్నాపల్లి, భావనపాడు, శ్రీకృష్ణాపురం గ్రామాల్లో ఉన్న చార్చీలలో వేడుకలు నిర్వహించారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బీహారి వాజపేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో గురువారం నిర్వహించిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కలిశారు. కేంద్రమంత్రి చౌహాన్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌ను పరిచయం చేశారు.

## క్రిస్మస్ వేడుకల్లో ఎంపీ కలిశెట్టి

రణస్థలం, డిసెంబర్ 25 ప్రభాతవార్త



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గురువారం మండల కేంద్రం జేఆర్ పురం డబ్ల్యూఏమ్ఇ చర్చ్‌లో నిర్వహించిన వేడుకలకు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ ఆధ్యాత్మిక గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీనాయుడు, జేఆర్ పురం సర్పంచ్ బవిరి రమణ, పాస్టర్ సిహెచ్ సుధాకర్ పాస్టర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన



రణస్థలం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని రణస్థలం పంచాయితీ పరిధిలో గల బండిపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ఠకు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటును త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకారం అందిచేందుకు ముందుకు వచ్చిన భానోజీనాయుడుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ, అప్పలనాయుడు, గొర్లె హరి, జనార్దన్, రమణ, చందక రమణ, అంబేద్కర్ యూనియన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వాజపేయి జయంతి వేడుకలు

ఇచ్చాపురం, డిసెంబరు 25,ప్రభాతవార్త



మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారి వాజపేయి 101వ జయంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలి వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కోశాధికారి వల్లంపాటి క్రిష్ణ ప్రసాద్ అతను పరిపాలనను విజయాలను అందరికి వివరించారు. అలాగే వాసుదేవ రెడ్డి కూడా ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంగి లక్ష్మి మ్మ, భాస్కర్ రెడ్డి, రామూర్తి, కృష్ణ, చెన్నూరు ధర్మ, సాడిధర్మ, శశి, ఎర్రయ్య, శంకర్, కిరణ్ దాస్, దినేష్, మార్కండేయ, సాయి, స్థానికులు, స్కూల్ విద్యార్థినులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## రాజాం మున్సిపాలిటీలో పందులు స్వైర విహారం..

### పందుల నిర్మూలనకు చొరవ చూపని మున్సిపాలిటీ అధికారులు



రాజాం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధి అమ్మవారి కాలనీ పలు విధుల్లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వీటి నివారణకు మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ఈ పందుల వలన అనారోగ్యానికి గురై చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని వాపోతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి, మున్సిపాలిటీలో పందుల నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నవతి ప్రత్యేక డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

కోటబొమ్మాళి, డిసెంబర్ 25, ప్రభాతవార్త



ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) స్థాపించి 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90 సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా నూతనంగా ప్రవేశపెట్టిన 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఈ పథకాన్ని గురువారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 900 రోజుల కాలపరిమితితో అమలు చేయనున్న ఈ పథకంలో సీని యర్ సిటిజన్లకు 9శాతం, ఇతరులకు 8.5శాతం వడ్డీ చెల్లించనున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ, డీసీసీబీ 89 సంవత్సరాలుగా ఖాతాదారులకు విశ్వసనీయ సేవలు అందించడం అభినందనీయమన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని,రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధనలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. 89 సంవత్సరాల సుదీర్ఘ సేవల అనుభవంతో డీసీసీబీ ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం' ద్వారా ప్రజలకు అధిక వడ్డీ రేటుతో మేలు చేస్తోందని. సీనియర్ సిటిజన్లకు 9శాతం వడ్డీ అందించడం అభినందనీయ మైన విషయ మన్నారు, రైతులు, ప్రజలు ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకింగ్ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని. రైతులకు రుణాల మంజూరులో ఎలాంటి ఆలస్యం లేకుండా బ్యాంకులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు. డీసీసీబీ చైర్మన్ ఎస్,సూర్యనారాయణ, బ్యాంక్ ఉద్యోగులు సత్యన్నారాయణ, వరప్రసాద్, జగదీష్, పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ (డీసీసీబీ) కొత్త క్యాలెండర్‌ను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు బ్యాంకు అధికారులతో ఆవిష్కరించారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం..

ఆమదలవలస, డిసెంబర్, 25, ప్రభాతవార్త

సరుబుజ్జిలి ఉపకేంద్రం నందు33/11కెవి ఆర్డీఎస్ఎస్ వర్క్స్‌లో కొత్త బ్రేకర్ అమర్చుటకు మరియు లైన్‌కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగ్నిచుటకు, ఇతర మరమత్తులు చేయుటకు మండల పరిధిలో గల అన్ని 11కెవి లైన్స్, గ్రామాలు సరుబుజ్జిలిలో షలంత్రి కొత్తకోట, రొట్టవలస, రావివలస, వేంకటాపురం, పాలవలస, పురుషోత్తపురం, అలమజీపేట, కె.జి.పేట, కాగితపల్లి, యారగం, తెలికిపెంట, సుబ్బపేట, పెద్దసవాలాపురం, కొండ్రగూడ వెన్నెలవలస, చిగురువలస సూర్యనారాయణ పురం, గోనెపాడు, బొప్పడం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఇందు నిమిత్తము ప్రజలు సహకరించ వలసిందిగా ఈఈ కోరారు.

26-12 pg 9.qxd:26-12 pg 9.qxd 1/1/02 8:03 AM Page 1



# అవతార్ వెనుక 'పావనీ'



సినిమా చరిత్రలోనే 'అవతార్ ఓ అద్భుతం. అందులోని పాత్రలు పండరా గ్రహంలో సంచరించినా, నీటిలోపల విహారించినా, తాజాగా అగ్నిపర్వత ప్రాంతాల్లో నివసిస్తున్నా.. ప్రేక్షకులకు మరో లోకాన్ని పరిచయం చేస్తాయి. అందుకు కారణం అత్యద్భుతమైన విజువల్ ఎఫెక్. వీటిని అందించి ప్రేక్షకుల మనసులతోపాటు అవార్డుల్నీ అందుకుంది 'వెటా ఎఫ్ఎక్స్'. ఆ సృజనాత్మక బృందంలో సీక్వెన్స్ సూపర్‌వైజర్‌గా చేసింది. మనమ్మాయే పేరు పావనీ రావు బొడ్డపాటి. ఫైర్ అండ్ యాష్ సహా మూడు అద్భుత 'అవతార్' చిత్రాలని ప్రేక్షులకి అందించారు. హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూపన్. ఈ వండర్ విజువల్స్ వెనకున్న ఓ సృజన పేరే.. పావనీ రావు. అవతార్ (ఫైర్ అండ్ యాష్)తో సహా గతంలో వచ్చిన మరో రెండు అవతార్ సినిమాలకీ వెటా ఎఫ్ఎక్స్ విజువల్స్‌ను దగ్గరుండి పరిశీలించారీమె. ఢిల్లీ పుట్టి పెరిగారు పావనీ రావు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నుండి బీఆర్‌ఖ్క పట్టా పొందారు.

తరవాత శాన్‌ఫ్రాన్సిస్కోలోని అకాడమీ ఆఫ్ ఆర్ట్ యూనివర్సిటీ ఎంఎఫ్ఎ, యానిమేషన్ కామెరూన్‌తో కలిసి చిరకాలంగా పనిచేస్తున్నారు. తొలి అవతార్‌తో 2009లో ఈ ప్రయాణం మొదలైంది. ఈ క్రమంలో అవతార్ మూడు సినిమాలకీ విజువల్ వండర్స్‌ని అందించారు. 'నానమ్మ ఉన్నితో బొమ్మలు తయారుచేసేది. చిన్నప్పుడు అవి చూసే ఆర్కిటెక్ట్ అవ్వాలనుకున్నా. ఆ తరవాత విజువల్ ఎఫెక్ట్స్ నన్ను ఆకర్షించాయి దీనికి సంబంధించి డిజిటల్ కోర్సులు పూర్తిచేసినప్పటికీ వాటిపై పూర్తి అవగాహన వచ్చింది. మాత్రం అవతార్ సినిమాకి పనిచేసినప్పుడే ముఖ్యంగా 'ది వే ఆఫ్ వాటర్‌లో దాదాపు 3000 విజువల్ ఎఫెక్ట్స్ షాట్లు తీశాం. ఎక్కువ భాగం నీటి అడుగున తీసినవే. ఇవన్నీ సహాళ్లతో

ఆ మూవీ లో కొన్ని సన్ని వేశాలకి విజువల్ ఎఫెక్స్‌లా చేస్తే బాగుంటుందో కామె రూరన్‌కి



కూడుకున్న సన్నివేశాలే. ప్రతి షాట్ ఒక వండర్ అనే చెబుతా. మన లోకాన్ని దాటి ప్రేక్షకులకి కొత్త ప్రపంచం చూపిస్తున్నప్పుడు ముందుగా దాన్ని మనం ఆస్వాదించాలి. అంతే .జాగ్రత్తగా సినిమాని చిత్రీకరించాలి.

ఇందుకు మా టీమ్ చాలా కష్టపడింది అంటారు పావని. ముందు అవతార్-1కి లైటింగ్ టీడీగా పనిచేయడానికి వెళ్లారీమె.

వివరించారట. అలా అవతార్ మూడు భాగాల్లో పనిచేసే అవకాశం వచ్చిందట. ఆయనతో కలిసి పనిచేయడం గొప్ప అనుభూతి నిచ్చిందంటారు పావని. 'అవతార్'తో పాటు 'ద క్రానికల్స్ ఆఫ్ నార్నియా, ద లయన్ 'ద విచ్ అండ్ ద వార్డ్‌రోబ్, 'నైట్ ఎట్ ద మ్యూజియం', ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, రైజ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్'తోపాటు మరికొన్ని సినిమాలకూ పనిచేశారీమె. గత కొన్నేళ్ల లో వెటా ఎఫ్ఎక్స్ కళాకారులం అనేక అవార్డు లు అందుకు న్నాం. ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్‌కగానూ ఏడు అకాడమీ, ఉత్తమ స్పెషల్ విజువల్ ఎఫెక్స్‌కి ఏడాది బాఫ్టా అవార్డులనీ అందుకున్నాం. వీటితోపాటు ఎమీ, సైన్స్ అండ్ టెక్నాలజ.ఈ పురస్కారాలూ పొందడం గర్వంగా ఉంది అంటారు పావని. □

# రోజుకో పూట చపాతీ..

బరువు తగ్గాలనుకునే వారు ప్రతి విషయంలోనూ ప్రత్యామ్నాయాల్ని వెతుక్కుంటుంటారు. రాత్రుళ్లు అన్నం మానేసి చపాతీ తీసుకోవడం కూడా ఇలాంటిదే! అయితే రాత్రి భోజనంలో చపాతీని భాగం చేసుకోవడం వల్ల బరువు తగ్గడంతోపాటు మరెన్నో ఆరోగ్య ప్రయోజనాల్ని సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు మరి, చపాతీలో దాగున్న ఆ ఆరోగ్య రహస్యా లేంటో తెలుకుందాం..



**పోషకాల సమ్మేళనం : ......**

- చపాతీని పోషకాల సమ్మేళనంగా పేర్కొంటున్నారు నిపుణులు. ఇందులో 'బి', 'ఇ' విటమిన్లతో పాటు కాపర్, జింక్, అయొడిన్, మాంగనీస్, సిలికాన్, పొటాషియం, క్యాల్షియం, వంటి ఖనిజాలు లభిస్తాయి. అంటే ఇవన్నీ రోజువారీ శరీరానికి కావాల్సిన పోషకాలను కొద్ది మొత్తాల్లో భరీ చేస్తాయన్నమాట.
- చపాతీలో ఉండే సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు శరీరానికి శక్తిని అందాస్తాయి. తద్వారా రోజంతా ఉత్సాహంగా ఉండచ్చు.
- చపాతీల్లో ఉండే ఐరన్ స్థాయులు శరీరంలో హెమోగ్లోబిన్ స్థాయుల్ని క్రమబద్ధీకరిస్తాయి.
- చపాతీల్లో ఉండే జింక్, ఇతర ఖనిజాలు చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహకరిస్తాయంట న్నారు నిపుణులు.
- ఇందులో ఉండే పీచు జీర్ణవ్యవస్థకూ మంచిదే! అజీర్తి, గ్యాస్, మలబద్ధకం.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలన్న వారు నిపుణుల సలహా మేరకు రోజూ చపాతీని ఆహారంలో భాగం చేసుకోవడం ఉత్తమం. నూనె /నెయ్యి లేకుండ పుల్కా చేసుకొని తింటే మరీ మంచిదట! □

# తిరుప్పావై

## 11వ పాశురము



శెత్తార్ తిఱలలళియ చ్చెన్లు
శెరుచ్చెయ్యుమ్,
కుత్త మొన్ఱిల్లాద కోవలర్ దమ్
పొఱ్కొడియే!
పుత్తరవల్‌గుల్ పునమయిలే!
పోదరాయ్,
శుత్తత్తు తోళిమా రెల్లారుమ్ వన్దు,
నిన్
ముత్తమ్ పుకున్దు ముకిల్ వణ్ణన్
పేర్‌పాడ,
శిత్తాదే పేశాదే శెల్వ ప్పెణ్డాట్టి, నీ!
ఎత్తుక్కుఱంగుమ్ పొరుళేలో
రెమ్బావాయ్

గోపాలవంశము, లేగదూడలతో, అనేకమైన ఆవులతో తరువులను యుద్ధములో గెలవగల శక్తి గలవారు పాలు పితుక గలది. ఆ వంశములో జన్మిచి గోపిక. బంగారు తీగలాగున్నది. పుట్టలోనున్న పామును పోలిన నితంబములు గలది. అడవిలోని నెమలివలె అందమైన కురులు "కదలకుండ పలుకకుండ నీవు ఏ ఉద్దేశ్యంతో నిదురించు చున్నావు. దీని అర్థమేమి? ఓ సంపన్నురాలా! బంధువులందరును, చెలికత్తెలందరును నీయింటి ముందు నిలిచియున్నారు. వారు మేఘవర్ణుడైన శ్రీకృష్ణుని నామము లను పాడుతున్నారు." అని వెలుపలి గోపికలు లోపలి మరొక గోపికను ఆహ్వానిస్తున్నారు.

ఫలం: "ఆత్మసౌందర్యం లభిస్తుంది"

# ఆరోగ్యానికి ఓ కౌగిలింత

కౌగిలించుకున్న అనుభవం ఎప్పటికీ మధుర జ్ఞాపకమే, ఆ సంతోషం, ప్రేమ మాటల్లో వర్ణించలేం.కానీ, పెద్దయ్యే కొద్దీ వారిని దగ్గరకు తీసుకోవడం తగ్గిపోతుంది. పిల్లలకు కడుపునిండా ఆహారాన్ని పెడితే సరిపోదు... శారీరక స్పర్శ కూడా అందించాలి అంటున్నాయి. పలు తాజా అధ్యయనాలు. ముఖ్యంగా చిన్నారుల్లో బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సెన్సరీ స్టిమ్యులేషన్ అవసరం. తగిన స్పర్శ అందక పోతే... మెదడు పనితీరు మంద గిస్తుంది. ఓ పరిశోధనలో కనీసం ఇరవై నిమిషాలైనా పసిపిల్లల్ని హత్తుకొని ఉండాలంటోంది. ఇలా చేస్తే ఆరోగ్యంగా ఉంటారట. ప్రేమగా ఆలింగనం చేసుకుంటే.. చిన్నారుల్లో ఆక్సిటోసిన్ విడుదలకు సాయపడుతుంది. ఇది శారరక, మానసిక అభి వృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. భావోద్వేగాల నియంత్రణ సాధ్యమవుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరిగి తరచూ అనారోగ్యాలపాలవకుండా ఉంటాడు, ఒత్తిడీ ఉపమనిపోతుంది. మానసికంగా దృఢంగా మారతారు. నిజానికి ఎదిగే పిల్లలు ఓ పట్టాన మాట వినరు. వాళ్లు మీ మాట వినేలా చేయాలంటే... మీ బిడ్డలపై మీకున్న నమ్మకాన్నీ, ప్రేమనూ కౌగిలి రూపంలో తెలియజేయండి. దిగులుగా ఉన్నా, ఇతరులతో కలవకుండా ఒంటరిగా ఉంటోన్న చిన్నారులకు హగ్ థెరపీ భలేగా ఉపయోగపడు తుంది.



# ఎయిర్ ఫ్రయర్ మంచిదే!

బయట కాలుష్య తీవ్రత గురించీ, దానితో వచ్చే అనారోగ్య సమస్యల గురించి తెలుసు. మరి ఇంట్లోని కాలుష్యం మాటేంటి... అంటే ఇంటి కాలుష్యం పెరగడానికి ప్రధాన కారకాలు, మన వంటింట్లోంచి వెలువడే హానికారక వాయువులేనట. అందులోనూ మనం వండే పద్ధతులు కూడా ఇంటి కాలుష్యాన్ని పెంచు తున్నాయని అంటోంది యూకేకి చెందిన బర్మింగ్‌హామ్ జ్యూనివర్సిటీ అధ్యయనం. నూనెలో ఎర్రగా వేయించిన వేపుళ్లు తింటే,



అవి మన ఆరోగ్యానికి హానిచేస్తాయని తెలుసు. కేవలం ఆ వంటకాలు మాత్రమే కాదు, వాటి నుంచి వెలువడే ఓసీ(వొలటైల్ కాంపౌండ్స్) కూడా మన ఆరోగ్యానికి హానిచేస్తాయట. ఈ వీఓసీ కణాల క్యాన్సర్, ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలు రావడానికి కారణం. అలాగని వంట వండు కోకుండా ఉండలేం కదా అంటారా... అదీ నిజమే! అన్నిటికీ డీప్ ఫైలు చేయకపోవడమే మంచిదట. ఒక వేళ చేయక తప్పదంటే, గ్యాస్ స్టవ్ అవెన్ల కన్నా ఎయిర్ ప్రయర్ లో మేలని ఈ అధ్యయనం చెబుతోంది. గ్యాస్, అవెన్‌లతో తాజా ఎయిర్ ప్రయర్లలో వంటలు చేసినప్పుడు తక్కువ మోతాదులో వీఓసీలు వెలువడు తున్నాయి. *

# చలికాలం.. ఇలా చేద్దాం!

చలికాలంలో వాతావరణంలో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటాయి. ఉష్ణోగ్రతలు పడిపోవడం, చలిగాలులు, పొగమంచు.. అన్నీ కలిపి ఆరోగ్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలు ఇబ్బంది పెడతాయి.



చలికాలంలో వాతావరణంలో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటాయి. ఉష్ణోగ్రతలు పడిపోవ డం, చలిగాలులు, పొగమంచు.. అన్నీ కలిపి ఆరోగ్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలు ఇబ్బంది పెడతాయి. వీటిబారిన పడకుండా ఉండాలంటే.. జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలి. తినే ఆహారం విషయంలోనూ ఆచితూచి వ్యవహరించాలి. కొన్ని ఇంటి చిట్కాలు పాటించినా.. చిన్నచిన్న సమస్యలు దూరం అవుతాయి. □

## రంగవల్లి



15 చుక్కలు,
8వరుసలు, ఇటు అటు
వదిలి 8 వరకు సంధు

- సుధ మంజరి






## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

# ఫంకీ 'ధీరే ధీరే' పాట విడుదల

వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న చిత్రం 'ఫంకీ' ఫంకీ. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుత మైన స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా ' ఫంకీ' ధీరే ధీరే' విడుదలైంది.'ఫంకీ' చిత్రానికి



సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తొలి పాట వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న చిత్రం 'ఫంకీ' ఫంకీ' ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుత మైన స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా ' ఫంకీ' ధీరే ధీరే' విడుదలైంది.' ఫంకీ' చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తొలి పాట 'ధీరే ధీరే'కి అద్భుతమైన సంగీతం అందించి, విడుదలైన తక్షణమే శ్రోతల మనసులో చోటు సంపాదించుకునేలా చేశారు. ఈ మధురమైన పాటను సంజిత్ హెగ్డే, రోహిణి సోరట్ ఆలపించగా, దర్శకుడు కె.వి. అనుదీప్ సాహిత్యం అందించడం విశేషం.

# 'నారి నారి నడుమ మురారి' పూర్తి



స్టార్ శర్వా, 'నారి నారి నడుమ మురారి' షూటింగ్ పూర్తి చార్మింగ్ స్టార్ శర్వా హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ నారి నారి నడుమ మురారి. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవ్వులు, భావోద్వేగాలు, ఆకట్టుకునే ఫ్యామిలీ డ్రామా కలయికలో పర్ఫెక్ట్ ఫెస్టివల్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య మహిళా కథానాయికలుగా నటించారు. ఇటీవలే రిలీజ్ చేసిన టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. టీజర్, యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను సమా నంగా ఆకట్టుకునే ఒక పర్ఫెక్ట్ సంక్రాంతి ఎంటర్‌టైనర్‌ని ప్రామిస్ చేసింది. తాజగా ఈ సినిమా షూటింగ్‌ని పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా జనవరి 14వ తేదీన సాయంత్రం 5:49 గంటలకు ఫస్ట్ షోతో థియేటర్లలో విడుదల కానుంది.

## తెర

# 'శంబాల' మంచి రెస్పాన్స్



- అర్చన ఐయ్యర్

వెర్సటైల్ యాక్టర్ ఆది హీరోగా షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభిమోజు నిర్మించిన చిత్రం 'శంబాల' ప్రీమియర్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది.. హీరోయిన్ అర్చన ఐయ్యర్..శంబాల : ఎ మిస్టిక్ వరల్డ్. ఈ మూవీకి యుగంధర్ ముని దర్శకత్వం వహించారు.

**మీ నేపథ్యం గురించి చెప్పండి?..**

నేను తెలుగమ్మాయినే. మాది చిత్తూరు జిల్లానే. కానీ విద్యాభ్యాసం అంతా బెంగళూరులోనే జరిగింది. నా మాతృభాష తెలుగే.

**'శంబాల' ప్రీమియర్లకు వస్తున్న రెస్పాన్స్ గురించి చెప్పండి?..**

శంబాలకు మంచి స్పందన వస్తోంది. వేసిన ప్రతీ ప్రీమియర్ హౌస్ ఫుల్ అవుతోంది. చాలా చోట్ల ఆడియెన్స్ భయపడిపోతున్నారు.

**.దేవి పాత్ర గురించి చెప్పండి?..** శంబాలలో నా పాత్రను ఆడియెన్స్ బాగా ఆదరిస్తున్నారు. నేను కనిపించిన ప్రతీ సారి ఆడియెన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఆదితో నా కాంబినేషన్ సీన్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటికే చాలా మంది దర్శకులు ఫోన్ చేసి అభినందిస్తున్నారు.

**'శంబాల' కథను డైరెక్టర్ చెప్పినప్పుడు మీకు ఎలాంటి ఫీలింగ్ కలిగింది?** శంబాల నెరేషన్ పూర్తిగా వినకుండానే ఒకే చేశాను. ఇందులో స్క్రీన్ ప్లే అద్భుతంగా ఉంటుంది.

**'శంబాల' విషయంలో నిర్మాతల సపోర్ట్ గురించి చెప్పండి?..**

మా నిర్మాతలు మాకెంతో సపోర్ట్ చేశారు. మధ్యలో బడ్జెట్ పెరిగినా కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా శంబాలని గ్రాండ్‌గా నిర్మించారు.

# 'రేజర్' గ్లింప్స్ రిలీజ్

యూనిక్ స్టోరీ టెల్లింగ్, వైవిధ్యమైన కథలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రవిబాబు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. 'రేజర్ అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా, ఆయన గత చిత్రం ఎనుగుతొండం ఘటికాచలం వంటి లైట్‌హార్టెడ్ కామెడీకి పూర్తి భిన్నంగా, డార్క్ అండ్ గ్రిట్టీ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటోంది.



ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ బాబు నిర్మిస్తున్నారు. రవిబాబు-సురేష్ బాబు కాంబినేషన్‌లో మరోసారి వస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. దర్శకత్వంతో పాటు ఈ చిత్రంలో రవిబాబు హీరోగా కూడా నటిస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పాత్ర ఇంటన్సిటీ తగ్గట్టుగా పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో అలరించబోతున్నారు. తాజాగా విడుదలైన 'రేజర్' టైటిల్ గ్లింప్స్ ప్రేక్షకుల్లో చాలా ఆసక్తిని రేకెత్తించింది. విజువల్స్ పూర్తిగా రా అండ్ బ్రూటల్ టోన్‌లో ఉండగా, రవిబాబు రౌడీలను ఎదుర్కొనే విధానం, రేజర్‌తో చేసే హింసాత్మక దాడులు వణుకు పుట్టించేలా ఉన్నాయి. ఈ గ్లింప్స్ ప్రతీకారంతో నిండిన క్రైమ్ కథ సూచిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశకు చేరుకున్న రేజర్, రవిబాబు కెరీర్‌లో మరో డిఫరెంట్ అండ్ ఫస్ట్‌ఆఫ్‌ఇట్స్‌కైండ్ ప్రయత్నంగా నిలవనుంది. మిగతా నటీనటులు, టెక్నికల్ టీమ్ వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.సమ్మర్ 2026లో థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న రేజర్ రవిబాబు కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ సినిమాల్లో ఒకటిగా నిలవబోతోంది.

# 'హైలెస్సో'లో వడ్డీ కాంతమ్మగా అక్షర గౌడ

"హైలెస్సో" నుంచి వడ్డీ కాంతమ్మగా అక్షర గౌడ సుడిగాలి సుధీర్‌గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ ఈ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ రోజు అక్షరగౌడకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ వడ్డీ కాంతమ్మగా ఆమె ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వడ్డీ కాంతమ్మ గెటప్ లో అక్షరగౌడ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు



పోషిస్తున్నారు. యంగ్ అండ్ టాలెంటెడ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. అనుదీప్ దేవ్ సంగీతం అందించగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా చోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి, చింతా శ్రీనివాస్ రైటర్. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.

# ఛాంపియన్' గుర్తుండిపోయే సినిమా

డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం స్వప్న సినిమాస్ అప్ కమింగ్ మూవీ 'ఛాంపియన్' అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే మంచిబజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్,

**ఛాంపియన్ కథ గురించి ?**

బైరాన్‌పల్లి సంఘటనని కొంచెం ఆధారంగా చేసుకొని ఫిక్షన్ గా చేసిన కథ ఇది. బైరాన్‌పల్లి, మైఖేల్ రెండు వేర్వేరు కథలు. బైరాన్‌పల్లి గురించి తీస్తే అది డాక్యుమెంటరీ తరహాలో వచ్చే అవకాశం వుంది. ఇప్పుడు జనరేషన్ ఆడియన్స్ కి కనెక్ట్ చేసేలా సినిమా తీయాలనుకున్నప్పుడు మైఖేల్ క్యారెక్టర్ ని ఆ ఊర్లో పెడితే ఎలా వుంటుందో అనుకుని, దాన్ని ఫిక్షన్ చేసి చేయడం జరిగింది. మైఖేల్ విలయమ్స్ సికింద్రాబాద్ లో పుట్టిపెరిగిన ఫుట్ బబాల్ ప్లేయర్. అతని డ్రీం ఇంగ్లాండ్ వెళ్ళడం. అతని పాయింట్ అఫ్ వ్యూ న ుంచి కథ నడుస్తుంది.

**ఈ కథ అనుకున్నప్పుడే రోషన్ ని ఊహించుకున్నారా?**

2019లో స్వప్న గారికి కదా చెప్పాను. విన్న వెంటనే స్వప్న గారికి చాలా నచ్చింది. అప్పటికి ఇంకా హీరో ఎవరనేది నేను అనుకోలేదు. అప్పుడే కరోనా వచ్చింది. పనులన్నీ ఆగిపోయాయి. ఇందులో హీరో క్యారెక్టర్ ఆంగ్లో ఇండియన్. అలాంటి ఫీచర్స్ ఉండే హీరో ఎవరా అని చూస్తున్నప్పుడు పెళ్లి సందడి రిలీజ్ అయింది. రోషన్ అయితే బాగుంటుందని స్వప్న గారు కూడా అన్నారు. రోషన్‌కి కథ చెప్పాను. తనకి కూడా నచ్చింది. స్వప్న గారికి కథ నచ్చితే హీరోతో సంబంధం లేకుండా సినిమా చేసేస్తారు. ఒక కొత్త హీరోతో కేవలం స్వప్న గారు కాబట్టే ఈ సినిమా చేయగలిగారు. మరో ప్రొడ్యూసర్ ఇంత ధైర్యంగా చేస్తారని అనుకోను.



vsp - 12_vsp - 12.qxd 12/26/2025 12:56 AM Page 1






## నేడు చికిలింతలో హిందూ సమ్మేళనం



**రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త**

చికిలింత దుర్గాదేవి ఆలయం వద్ద 26 తేదీ శుక్రవారం హిందూ సమ్మేళన కార్యక్రమం జరుగుతుందని చలుమర్తి విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఏర్పడి 100 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఆర్. ఎస్. ఎస్ విభాగ్ కార్యాకారి, ముఖ్య వక్త నందూరి కృష్ణ పాల్గొంటారని అన్నారు. కార్యక్రమాన్ని కాకర శంకురమయ్య అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి హిందూ బంధువులు అందరూ పాల్గొనాలని విశ్వనాథ్ రెడ్డి కోరుతున్నారు.

## జనవరి 25 నఅమ్మవారి సంక్రాంతి తీర్థ మహోత్సవం

### - ఘనంగా ఏర్పాట్లకు చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు:

**పాడేరు,డిసెంబర్25, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏడాది పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతున్న నేపధ్యంలో ఈ వచ్చే ఏడాది(2026) జనవరి 25వ తేదీన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి సంక్రాంతి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు,ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు పేర్కొన్నారు. సంక్రాంతి తీర్థం మహోత్సవం సందర్భంగా జనవరి 24వ తేదీన అమ్మవారి కళ్యాణ మండ్నప వద్ద ముగ్గుల పోటీలు,ప్రదర్శన ఆదివారం అమ్మవారి ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు అదేరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించ నున్నామని జరుగునని అదే రోజు సాయంత్రం నాలుగు గంటల నుండి అమ్మవారి యు ఉత్సవ విగ్రహం పల్లకీ పాడేరు పట్టణ పురవీధులలో నేల వేషాలతో పల్లకీ ఊరి గింపు జరగనుందని వారు తెలిపారు.ఆరోజు రాత్రి 9 గంటల నుండి ట్రాఫిక్ దృశ్యా ఆలోచన చేసి అమ్మవారి ఆడేటోరియంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహించబడుతుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ కిల్లు చంద్రమోహన్ కుమార్ బోనంగి వెంకటరమణ గూడెపు సూర్య ప్రకాష్ ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు వాహన తనిఖీలు



**రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త**

జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా చెక్‌పోస్ట్ వద్ద గురువారం సాయంత్రం ఎస్. ఐ. చినబాబు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించని వాహనదారులను గుర్తించి, మోటార్ వాహన చట్టం ప్రకారం చలాన్లు విధించారు.. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, లైసెన్స్, వాహన పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, ఒకే బైక్ పై ముగ్గురు తో ప్రయాణం వంటి ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని అవగాహనను కల్పించారు.. రోడ్డు భద్రతపై జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని వాహనదారులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చినబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నవదంపతులు మృతి..

### - అడ్డతీగలలో విషాదం



**అడ్డతీగల, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

అడ్డతీగల మండలం కొట్టంపాలెం గ్రామ సమీపంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మోటార్‌సైకిల్‌పై స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో ఉండగా, ఎదురుగా వచ్చిన అవంతి సీడ్స్ కంపెనీకి చెందిన ఏపీ05 టీఎల్ 0601 నంబర్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వై.రామవరం మండలం ఎర్రమరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కర్రం నవీన్‌కుమార్ అక్కడికక్కడే మృతి





చెందగా, తీవ్రంగా గాయపడిన ఆయన భార్య బేబీ కళ్యాణిని (బేబీరాణి) హుటాహుటిన అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ గంట వ్యవధిలో ఆమె కూడా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతి చెందిన నవీన్‌కుమార్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామ సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. వీరిద్దరి వివాహం జరిగి ఏడాది కూడా పూర్తికాలేదని తెలిసి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ దుర్ఘటనతో రెండు కుటుంబాల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయిమృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారి డాక్టర్ పండా సతీష్ పర్యవేక్షణలో, రెవెన్యూ మరియు పోలీసు అధికారుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి అనంతరం మృతదేహాలను కుటుంబీకులకు అప్పగించారు. ఘటనపై ఎస్సై వినోద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై వెంకట్రావు

**రంపచోడవరం డిసెంబర్ 25 ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రంపచోడవరం ఎస్ఐ వెంకటరావు తెలిపారు. గురువారం సాయంత్రం ఐపోలవరం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ఉపయోగాలు తెలియజేశారు. అలాగే దూర ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. వాహనాలు తనిఖీ చేసి ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరూ వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై భూషణం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అట్టహాసంగా ప్రారంభమైన మెగా క్రికెట్ టోర్నమెంట్

**పాడేరు,డిసెంబర్25, ప్రభాతవార్త**





క్రిస్మస్,న్యూఇయర్,సంక్రాంతి సందర్భంగా మోదమాంబ క్రికెట్ క్లబ్ (ఎంసిసి) చైర్మన్ కొట్టగుల్లి సుబ్బారావు ఆద్వర్యంలో పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి సహకారంతో రాష్ట్ర స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభో త్సవానికి ముఖ్య అతిథిగా పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.టోర్నీ నీ ముందుగా మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ, సర్పంచ్ ఉషారాణి,ఏంసిసి చైర్మన్ కొట్టగుల్లి సుబ్బారావు,సీనియర్ క్రికెటర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం సుబ్బుస్ బాడీ కేర్ జిమ్ యువకులు, గౌతం డ్యాన్స్ స్టూడియో యువకులు బాడీ ప్రదర్శన,డ్యాన్స్ ప్రదర్శన చేసారు.ఈ ప్రదర్శన అనంతరం సీనియర్ క్రికెటర్లకు, బాడీ ప్రదర్శన,ఫ్యాన్స్ ప్రదర్శన యువకులకు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,సర్పంచ్ ఉషారాణి,ఏం సి సి చైర్మన్ సుబ్బారావు జ్ఞాపికలను అందజేసి,శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మెగా క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి బ్యాటింగ్ చేసి సర్పంచ్ బౌలింగ్ చేసి టోర్నీని ప్రారంభించారు.ఈసందర్భంగా చైర్మన్ కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ గిరిజన యువకుల్లో దాగున్న నైపుణ్యాన్ని వెలికి తీసి రాష్ట్ర,దేశ స్థాయిలో రాణించేలా ఉపయోగపడేందుకు టోర్నీ నిర్వహిస్తున్నామన్నారు.ఎంతో ప్రతిభ గల క్రీడాకారులు మన్యంలో ఉన్నారని సుబ్బారావు అన్నారు. అన్నిరంగాల్లో గిరిజన యువత ముందుండాలన్నారు. ఈ మెగా టోర్నమెంట్ కు 48 క్రికెట్ జట్లు పోటీ పడుతున్నాయన్నారు. టోర్నీ విన్నర్ కు మొదటి బహుమతిగా నగదు లక్ష రూపాయలు,ద్వితీయ బహుమతిగా 50 వేల రూపాయలు అందజేయనున్నట్లు చైర్మన్ సుబ్బారావు పేర్కొన్నారు. టోర్నీలో ప్రతిభవంతులైన క్రికెటర్లకు ప్రోత్సహించి ఆంధ్ర క్రికెట్ అకాడమీకి పంపించడం జరుగుతుందని సుబ్బారావు అన్నారు. గిరిజన ప్రతిభ వంతులైన క్రికెటర్లకు తమ అకాడమీ ప్రోత్సహిస్తుందని అన్నారు. మాజీ భాగ్యలక్ష్మీ క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు క్రీడా స్పూర్తి తో ఆడాలన్నారు.మన్యంలో ప్రతిభ గల క్రీడా కారులు ఉన్నారని భాగ్యలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు,క్రికెట్ జట్లు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి పక్క రహదారి నిర్మించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు డిసెంబర్ 25 (ప్రభాతవార్త)**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారేల పంచాయతీ మురళీపుట్ రంగెలిసింగి తారు రోడ్డు నిర్మాణ పనులకు టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గిరిజన గ్రామానికి పక్కా రహదారి సౌకర్యం కల్పించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,గత 2019 టిడిపి ఆయంలో సెంక్షన్ అయిన ఆయన రోడ్డు గత వైసిపి ప్రభుత్వం లో ఆగిపోయిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆగిపోయిన రోడ్లాన్నిటోకి మహర్దశ పట్టిందని మట్టి రోడ్లు మెటల్ రోడ్డు అన్ని కూడా తారు రోడ్లు వేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన అన్నారు. పంచాయతీ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో తారు రోడ్లు వేసే బాధ్యత నాదే అని కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి చూపిస్తాం అని ఇప్పటి 80 రోడ్ లు పూర్తి చేశాం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.గత వైసిపి



ప్రభుత్వం లో అభివృద్ధి సంక్షేమం శూన్యం అయిందని కూటమి ప్రభుత్వం వచ్చిన నుంచి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి నీ పరుగులు పెట్టిస్తున్నామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసగించే వైసిపి నీ ప్రజలు నమ్మవద్దని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యం అని ప్రజల ఆశీస్సులు కూటమి ప్రభుత్వం పై ఎప్పుడు ఉండాలని టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దారేల ఎంపిటిసి పాంగి మల్లికార్జున్, వైస్ సర్పంచ్ మధు, వార్డు సభ్యులు గణపతి, కేశవ, టిడిపి పంచాయతీ అధ్యక్షులు చవిటియ గోపాల్, టిడిపి నాయకులు అచ్చి బాబు, సహదేవ్, మాణిక్యం, సిద్ధూ, రాము, జనసేన నాయకులు నాగేష్, పాండన్న, దామోదరం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కీ.శే.కొట్టగుల్లి చిట్టినాయుడు ఘన నివాళి

### - పలు సేవా కార్యక్రమాలు

**పాడేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**



పాడేరు మాజీ ఎమ్మెల్యే కీ.శే.కొట్టగుల్లి చిట్టినాయుడు 14 వ వర్ధంతి పురస్కరించుకుని ప్రత్యేక సేవాకార్యక్రమాలు పాడేరు మాజీ ఎమ్మెల్యే,తనయు రాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ, డా.తమర్భ నరసింగ రావు,కుటుంబ సభ్యులు కొట్టగుల్లి సుబ్బారావు, కొట్టగుల్లి సింహాచలం నాయుడు కుటుంబ సభ్యులు ఆద్వర్యంలో నిర్వహించారు.పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో ఉన్న మణికంఠ లాడ్జి ఎదురుగా ఉన్న స్వర్గీయ కొత్తగల్లి చిట్టినాయుడు కాంస్య విగ్రహానికి పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డా.తమర్భ నరసింగరావు, కొట్టగుల్లిసుబ్బారావు,కొట్టగుల్లి సింహాచలం నాయుడు తదితరులు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆనంతరం పేదలకు రగ్గులను మాజీ ఎమ్మెల్యే,కుటుంబ సభ్యులు చేతులు మీదుగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే స్వర్గీ య కొట్టగుల్లి చిట్టినాయుడు నియోజకవర్గం ఏజెన్సీ అభివృద్ధికి అందించిన సేవలను వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,స్వర్గీయ చిట్టినాయుడు అభిమానులు పుసర్ల గోపి,కొట్టగుల్లి నాగేంద్ర,కొట్టగుల్లి కొండాజీ,బాలురు వెంకట రమణరాజు, రోబ్బీ రాము,లకే అబ్బాయిదొర,శివరాత్రి శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కింద్ర ఉపసర్పంచ్ మృతి



**రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలం కింద్ర పంచాయితీ ఉపసర్పంచ్ కొక్కుల సూర్యారావు (60) సం. 24 తేదీ అర్ధ రాత్రి ఆకస్మికంగా అశ్వస్థతకు గురై మరణించారు. ఉపసర్పంచ్ స్వగ్రామం అనంతగిరి గ్రామంలో విషాదఛాయాలు అల్లుకొన్నాయి. 25 తేదీ గురువారం అంత్యక్రియలు అనంతగిరిలో జరిగాయి. ఉపసర్పంచ్ అకాల మృతి పట్ల ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, కింద్ర సర్పంచ్ బూసరి సత్యనారాయణ, పలువురు సంతాపం తెలిపారు.

## జడ్డంగిలో డ్వాక్రా ఎన్ మాట్ షాపు ప్రారంభం

**రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త**





జడ్డంగి గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కనే బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్క వీధిలో బుధవారం ఎన్ మాట్ షాపు ను డ్వాక్రా మహిళలు ప్రారంభించారు. అంజలి గ్రూపుకు చెందిన నీలాద్రి సంధ్య. అనే మహిళ ఈ షాపును రూ. 30 వేలు పెట్టుబడితో ముందుకు రాగా, రూ. 60 వేలు విలువైన గృహ శుభ్రతా సామాన్లు ఇవ్వడం జరిగిందని సేల్స్ మిత్ర భారంగి ప్రకాశరత్నమణి తెలిపారు. బట్టల వాషింగ్ మిషన్ లిక్విడ్ లు, హేండ్ వాష్ క్లీనింగ్ లిక్విడ్స్, రూమ్ స్ప్రే, ఇలా చాలా రకాలు లిక్విడ్స్ తక్కువ ధరలకు. ఇస్తామని సంధ్య అన్నారు. రాజవొమ్మంగి, నెల్లిమెట్ల, వట్టిగడ్డ, జడ్డంగి గ్రామాల్లో ఈ షాపులు ప్రారంభిస్తున్నట్లు ప్రకాశరత్న మణి అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ అరుణ్ కుమార్, వెలుగు ఏ. పి. యం రామాంజనేయులు, పెద్దలు సింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, పద్మసుందరి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఏసు క్రీస్తు ప్రజాలందరివాడు : ఎంపిపి కారం లక్ష్మీ

**వి.ఆర్.పురం,డిసెంబర్ 25,ప్రభాతవార్త**



ఏసు క్రీస్తు ఎ ఒక్క మతానికి మాత్రమే చెందినవాడు కాదని, ప్రజాలందరివాడని, ఎంపిపి కారం.లక్ష్మీ అన్నారు. గురువారం ఏసు క్రీస్తు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, క్రైస్తవ సోదరులు క్రిస్ మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రిస్ మస్ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల చర్చీల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపిపి లక్ష్మీ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు తదితర నాయకుల బృందం సభ్యులు పెద్దమట్టపల్లి చర్చిని సందర్శించారు. పాస్టర్ బోయాజ్ కు వారు క్రిస్ మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్ సిపిఎం నాయకులకు బైబిల్ అందించారు. ఏసు క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని ఆయన నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, నాయకులు సోయం.చిన్నబాబు, పంకు.సత్తిబాబు, గండిపుడి.లక్ష్మణ్ రావు, కమ్మచిచ్చు.సత్తిబాబు, సిహెచ్.సుబ్బారావు, మొట్టం.గంగరాజు, చీరపు.తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంచి మార్గంలో నడిచేవారందరు క్రీస్తు బిడ్డలు

### - క్రిస్మస్ వేడుకల్లో టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు డిసెంబర్ 25 (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలం దారేల పంచాయతీ చివుకుచింత గ్రామంలో అంబిడి నీలకంఠం పాస్టర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం పాండురంగ స్వామి మాట్లాడుతూ హ్యాపీ క్రిస్మస్, మేరీ క్రిస్మస్ అంటూ క్రీస్తు నేడు పుట్టిన పార్వ దినని పురస్కరించు కొని క్రిస్మస్ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని మంచి మార్గంలో నడిచే ప్రతి ఒక్కరూ క్రీస్తు బిడ్డలు అని చెడు వేసనలకు దూరంగా ఉండటమే కాకుండా ఇతరుల్ని ప్రేమించడం శాంతి సమాధానంతో జీవించటం అది ఒక్క దేవుని బిడ్డలకే సాధ్యం అని పాప విముక్తి కోసం భూమి మీదకి క్రీస్తు వచ్చి తన రక్తని ధారపోసి ప్రజా శాంతి కోసం సిల్వా మోసారని యూదా అనే దేశంలో గొప్ప రాజుగా పుట్టి ప్రజల కోసం సిలువ వేయబడి మూడవ రోజు తిరిగి లేచిన ప్రజల నాయకులు క్రీస్తు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగ పెద్దలు బాబూరావు, వైస్ సర్పంచ్ మధు, టిడిపి పంచాయతీ అధ్యక్షులు చవిటియ గోపాల్, టిడిపి నాయకులు కర్జా అచ్చుబాబు, పీసా కమిటీ సభ్యులు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## డుంబ్రిగూడలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**డుంబ్రిగుడ: డిసెంబర్: 25:( ప్రభాతవార్త):**



మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగింది. మండల వ్యాప్తంగా ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలతోపాటు గీతాపాలనలతో క్రైస్తవ సోదరి, సోదరులు పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం డుంబ్రిగుడలో సీయోను, యూసీఐఎం, షారోను ప్రార్థన మందిరాల్లో కుటుంబ సమతేంగా పండుగను జరుపుకున్నారు.

## చాపరాయిలో పర్యాటకుల సందడి

**డుంబ్రిగుడ: డిసెంబర్: 25:(ప్రభాతవార్త)**



పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో క్రిస్మస్ సందడి నెలకొంది. ఉదయం మంచు అందాల ఆహ్లాదాల నడుమ గడిపిన పర్యాటకులు మధ్యాహ్నం జలవిహారిలో సరదా స్నానాలతో ఆనందంగా గడిపారు గిరిజన సాంప్రదాయ వేషధారణతోపాటు గిరిజన సంప్రదాయ నృత్యం ధింసాలో భాగస్వాములవుతూ పర్యాటకులు కేరింతలు కొడుతూ గడిపారు.

## పాడేరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పాడేరు,డిసెంబర్25, ప్రభాతవార్త:**



క్రిస్మస్ పండుగను క్రైస్తవులు గంగా నిర్వహించుకున్నారు సందర్భంగా చర్చల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ కేకును కేట్ చేసి ఒకరి కొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా పాడేరు పట్టణంలో ఉన్న లోచలిపుట్టు సర్వోన్నథుడైన దేవుని మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొట్టగుల్లి .సింహాచలం నాయుడు కేక్ కటింగ్ చేశారు.చర్చి నిర్వాహకులు బి.ఎలీషారావు, జి. ఎస్. రాజు, మోద స్టీవెన్ శ్రీనివాస్, మనోహర్, రత్నకుమార్, రమేష్, వైద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.